ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం


Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
ఆదివారం, 13 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 104
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## ఆపిల్, శాంసంగ్ వంటి సంస్థలకు ఊరట

టారిఫ్‌ల నుంచి ఫోన్లు, కంప్యూటర్లు, చిప్‌లకు మినహాయింపు
మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,ఏప్రిల్12(సాక్ష్యం): గత కొన్ని రోజులుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ ల పేరిట ప్రపంచ దేశాల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. ముఖ్యంగా చైనాను టార్గెట్ చేసుకుని సుంకాల మోత మోగిస్తున్నారు. చైనా తప్పించి... వివిధ దేశాలపై టారిఫ్ ల అమలుకు 90 రోజుల సమయం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ట్రంప్ మరో

మిగతా 2 లో..



## రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తుల స్వాధీనం!!

నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తుకు సిద్ధం
నోటీసులు ఇచ్చిన ఈడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్12(సాక్ష్యం): నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు క్రమంలో జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు

మిగతా 2 లో..

ధరణి పోర్టల్ లో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా భూభారతి చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్ పోర్టల్ ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ నూ ప్రభుత్వం అమల్లోకి తీసుకురానుంది. ఈనెల 14న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేతులు మీదుగా నూతన రెవెన్యూ చట్టం, పోర్టల్ ను ఆవిష్కరించేందుకు రెవెన్యూ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. కొత్త చట్టం అమలు, నియమ, నిబంధనలపై అదేరోజు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది.

# ఈనెల 14నుంచి భూభారతి

## పైలట్ ప్రాజెక్టుగా మూడు మండలల్లో అమలు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- భూభారతిపై అధికారులతో సమీక్ష
- శిల్పారామం వేదికగా ఆవిష్కరణ




హైదరాబాద్,ఏప్రిల్12(సాక్ష్యం): ఈ నెల 14వ తేదీ నుంచి భూభారతిని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సచివాలయంలో భూభారతిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మొదట పైలట్ ప్రాజెక్టుగా భూభారతిని అమలు చేయనున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే మూడు మండలాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ప్రజల సలహాలు, సూచనలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతిని రూపొందించినట్లు చెప్పారు. ఈ పోర్టల్‌పై ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, ఈ బాధ్యతలను కలెక్టర్లకు అప్పగించనున్నట్లు తెలిపారు. ధరణి పోర్టల్ స్థానంలో భూభారతిని తీసుకొచ్చిన ప్రభుత్వం ఈనెల 14న ప్రజలకు అంకితం చేయనుంది. అంబేద్కర్ జయంతి రోజున సాయంత్రం 5 గంటలకు శిల్పారామం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి భూభారతిని ఆవిష్కరించనున్నారు. తద్వారా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపినట్లు అవుతుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణలో గత ప్రభుత్వం

మిగతా 2 లో..

రాష్ట్రపతి పరిశీలన కోసం గవర్నర్లు పంపే బిల్లులను ఉద్దేశించి సుప్రీంకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి 3నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. బిల్లుల గడువును నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు ఈ తరహా తీర్పునివ్వడం ఇదే తొలిసారి.తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించకుండా నెలల తరబడి తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఏప్రిల్ 8న స్పష్టంచేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పులో కీలకమైన అంశాలను పొందుపరిచింది. 415 పేజీలున్న తీర్పు ప్రతిని శుక్రవారం రాత్రి సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఆ తీర్పులో జస్టిస్ జేపీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం కీలక సూచనలు చేసింది. పరిశీలన కోసం గవర్నర్లు పంపిన బిల్లులపై 3 నెలల్లోపే రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఒక వేళ మూడు నెలల వ్యవధి దాటి ఏదైనా ఆలస్యం జరిగితే అందుకు గల కారణాలను సంబంధిత రాష్ట్రాలకు తెలపాలని ధర్మాసనం తేల్చిచెప్పింది. రాష్ట్రాలు సైతం గవర్నర్లు, రాష్ట్రపతికి సహకరించాలని, బిల్లులపై వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సూచించింది.

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్

- 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే
- మంత్రిమండలి నిర్ణయాలను గవర్నర్ గౌరవించాలి
- స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం
- గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్
- సుప్రీం తీర్పుతో బిల్లులపై తమిళనాడు గెజిట్ విడుదల



న్యూఢిల్లీ,ఏప్రిల్12(సాక్ష్యం): రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్

మిగతా 2 లో..

## ఎల్ఆర్ఎస్‌ను వీడని సాంకేతిక సమస్యలు

అసంపూర్తిగా నిలిచిపోతోన్న దరఖాస్తులు

హైదరాబాద్,ఏప్రిల్12(సాక్ష్యం): లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్)ను సాంకేతిక సమస్యలు వీడటం లేదు. ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నప్పటికీ కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. లేఅవుట్లకు సంబంధించి కొన్ని వందల దస్త్రాలు ఎల్-2, ఎల్-3 స్థాయిలో కనిపించకపోవడంతో ప్రక్రియ అసంపూర్తిగా నిలిచిపోతోంది. వివిధ దశల్లో జరగాల్సిన ఈ మొత్తం వ్యవహారం ఎక్కడికక్కడ ఆగిపోతుంది. దీంతో దరఖాస్తుదారులకు జవాబు చెప్పుకోలేక కింది స్థాయి సిబ్బంది నానాపాట్లు పడుతున్నారు. మొత్తంగా సాఫ్ట్‌వేర్ లోపాల కారణంగా ఉత్పన్నం అవుతున్న ఈ సమస్యలు ఓటీఎస్ పథకం లక్ష్యాన్ని దెబ్బతీస్తున్నాయి. స్థలాల క్రమబద్ధీకరణకు

మిగతా 2 లో..

## కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

- ప్రజలకు చేయూతను ఇచ్చేలా పథకాల అమలు
- ట్వీట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్12(సాక్ష్యం): తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం

మిగతా 2 లో..



# వక్ఫ్ చట్టంపై బంగాల్‌లో తీవ్ర నిరసనలు

- హింసాత్మకంగా మారిన ఆందోళనలు
- ఇంటర్నెట్ సేవలు సైతం నిలిపివేత
- బెంగాల్లో వక్ఫ్ చట్టంఅమలు కాదు
- నిరసనల నేపథ్యంలో సీఎం మమత వెల్లడి

కోల్‌కతా,ఏప్రిల్12(సాక్ష్యం): వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా బంగాల్ కొనసాగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. మాల్డా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టి రోడ్లను దిగ్బంధించారు. ఈ ఉద్రిక్తతల కారణంగా ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘర్షణల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వివరించారు. ఈ ఆందోళనలను అదుపు చేసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే, పరిస్థితిని అదుపు చేసేందుకు ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడి చేయడంతో హింసాత్మక వాతావరణం నెలకొంది. దీంతో ఇప్పటివరకు 110 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంటర్నెట్ సేవలు సైతం నిలిపివేశారు. ఈ ఉద్రిక్తత పరిస్థితుల దృష్ట్యా జంగీపుర్‌లో కేంద్ర బలగాలను రంగంలోకి దింపాలని ఆదేశాలు జారీ అయ్యాయి.వక్ఫ్ సవరణ చట్టం పశ్చిమ బెంగాల్‌లో అమలు కాదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం విస్పష్టంగా ప్రకటించారు. రాష్ట్రంలో హింసాత్మక నిరసనల నడుమ మమత ఈ ప్రకటన చేశారు. ఆ చట్టాన్ని కేంద్రం చేసిందని, సమాధానాలను కేంద్రం నుంచే కోరాలని మమత అన్నారు. 'అన్ని మతాల ప్రజలకు నా మనవి, దయచేసి ప్రశాంతంగా ఉండండి, సంయమనంతో వ్యవహరించండి. మతం పేరిట ఎటువంటి మత వ్యతిరేక చర్యలకూ దిగకండి. ప్రతి మానవ ప్రాణం విలువైనది; రాజకీయాల కోసం అల్లర్లను ప్రేరేపించకండి. అల్లర్లను ప్రేరేపించేవారు సమాజానికి హాని చేస్తున్నారని మమత 'ఎక్స్' పోస్ట్‌లో

మిగతా 2 లో..

## వనజీవి పద్మశ్రీ రామయ్య గుండెపోటుతో మృతి

కోటి మొక్కలు నాటి రికార్డు సృష్టించిన ప్రకృతి ప్రేమికుడు

ఖమ్మం,ఏప్రిల్12(సాక్ష్యం): మొక్కలే శ్వాసగా...మొక్కలే జీవితంగా..మొక్కలే ప్రాణంగా బతికిన ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు.

మిగతా 3 లో..



## వనజీవి మృతికి ప్రధాని దిగ్భ్రాంతి

- సంతాపం తెలుపుతూ ఎక్స్‌లో పోస్ట్
- ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యం చాటారు
- వృక్షోరక్షతి రక్షితః నినాదంతో జీవించారు

వనజీవి రామయ్య మృతికి కేసీఆర్, భట్టి, పొంగులేటి సంతాపం

హైదరాబాద్,ఏప్రిల్12(సాక్ష్యం): పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా రామయ్య గుర్తుండిపోతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలుగులో పోస్టు చేశారు. లక్షలాది మొక్కలు నాటడానికి, వాటిని రక్షించడానికి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల

మిగతా 3 లో..

## రికార్డు స్థాయిలో పసిడి ధర

- అమెరికా, చైనా సుంకాల యుద్ధ ప్రభావం
- బంగారం ధరలకు భారీగా రెక్కలు
- ఐదు శాతానికి పడిపోయిన బంగారం కొనుగోళ్లు



న్యూఢిల్లీ,ఏప్రిల్12(సాక్ష్యం): అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది.

మిగతా 3 లో..

# రైతులను ఆదుకోండి

- వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు
- సిద్దిపేట జిల్లాలోనే 10వేల ఎకరాల్లో నష్టం
- పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్‌రావు
- రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్



సిద్దిపేట,ఏప్రిల్12(సాక్ష్యం): రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతుకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత ఎండాకాలం జిల్లాలో 1350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంటనష్టం జరిగిందని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం

మిగతా 3 లో..



# శోభాయమానం..

- హైదరాబాద్‌లో శోభాయమానంగా యాత్ర
- హనమత్ జయంతి సందర్భంగా ర్యాలీ
- గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ వరకు యాత్ర
- ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సీపీ సీవీ ఆనంద్
- తాడ్‌బండ్ ఆంజనేయుడిని దర్శించుకున్న ప్రీతిజింటా

హైదరాబాద్,ఏప్రిల్12(సాక్ష్యం): గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర శనివారం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. హనుమత్ జయంతిని పురస్కరించుకుని గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. యాత్రలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

మిగతా 3 లో..

# సంపాదకీయం

## ధాన్యం సేకరణలో అస్పష్ట విధానం !

ధాన్యం కావచ్చు...పండించిన పంటలు ఏవైనా కావచ్చు...ఏటా రైతులకు తిప్పలు తప్పడం లేదు. పాలకులు మాటలే తప్ప క్షేత్రస్థాయిలో పథకాలు అమలు కావడం లేదు. కనీస మద్దతు ధరలు ప్రకటించినా వాటిని అమలు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. తాలు పేరుతో, దడవాయి పేరుతో దోచేస్తున్నారు. పంటలకు సకాలంలో రుణాలు అందడం లేదు. బ్యాంకులు కూడా పైకి చెప్పినంతగా ఉదారంగా ఉండడం లేదు. పంటరుణాలను ప్రైవేట్ వ్యక్తుల నుంచే తెచ్చుకోవాల్సి వస్తోంది. దళారులు కొన్న తరవాతే ప్రభుత్వం అధికారులు రంగప్రవేశం చేస్తారు. పంటల కోసం తెచ్చిన పెట్టుబడి అప్పులు తీర్చే తొందరలో ధాన్యాన్ని, పంటలను వచ్చిన రేటుకు, అంటే దళారుల రేటుకు అమ్ముకోక తప్పడం లేదు. ఇదంతా క్షేత్రస్తాయిలో అధికారులకు తెలుసు. మార్కెట్ కమిటీలు పెట్టినా,సహకారసంఘాలు ఉన్నా.. ధాన్యం చేతికొచ్చే సమయానికి తిప్పలు పడక తప్పడం లేదు. పంట ఏదైనా ఇదే దుస్థితి ఉంది. కొనుగోళ్ల విషయంలో ఆందోళనలు రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా ఉందే తప్ప రైతులను ఆదుకునే విధానంలా ఉండడం లేదు. ఇందులో అన్ని పార్టీలు ఎవరికివారు తమవంతు రాజకీయ లాభం కోరే పాత్ర పోషిస్తూ రక్తి కట్టిస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది. జానికి కేంద్రం తీరు కూడా ఏ మాత్రం సరిగా లేదు. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. ధాన్యం కొనుగేళ్లే కాదు..అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. రైతులు బతకడానికే కష్టపడుతున్నారు. మనలను బతికించడానికి వారు వ్యవసాయం చేస్తున్నారు. కేంద్రం పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెంచుతూ పోతున్నది. సామాన్యులు నానాయాతనలు పడుతున్నా పట్టించుకోవడం లేదు. అలాగే ధాన్యం ధరలను ఏటేటా పెంచడం లేదు. ఎవరికి వారు ధాన్యం ధరలు ని÷-ణయించుకునే పరిస్థితి లేదు. నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యవసాయ దిగుముతలను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా పంటలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటున్నారే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదు. రైతుల పట్ల ఎలాంటి వివక్ష చూపడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ధాన్యం కొనుగోళ్లు మాత్రం సజావుగా సాడం లేదు. ఇప్పుడు వడగళ్ల వానల కాలం. ధాన్యం కల్లాల్లోకి చేరకముందే తడిసి ముద్దవుతోంది. కల్లాల్లో కొన్నిసార్లు తడిసి కొట్టుకు పోతోంది. ఇదంతా దైవాధీనంగా రైతుల పరిస్థితి ఉంది. మార్కెట్లో పత్తి, మిర్చి, వరి తదితర పంటలు వచ్చినా..ట్రాక్టర్లు బారులు తీరినా సక్రమంగా అమ్ముకుని ఇంటికి చేరుతామన్న ధైర్యం రైతుల్లో ఏ రోజూ కనిపించడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపినా ..ఏటేటా మాత్రం ధాన్యం అమ్మకాల వ్యవహారం ప్రహసనంగా మారుతోంది. తెలంగాణలో డీసెంట్రలైజ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం (డీసీపీ)లో బియ్యం సేకరిస్తున్నామని.. పంజాబ్ నుంచి నాన్ డీసీపీ విధానంలో సెంట్రల్ పూల్ ద్వారా బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉందని కేంద్ర అధికారులు చెప్పారు. తెలంగాణ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తోందని గుర్తు చేశారు. తెలంగాణతోపాటు దక్షిణ భారతదేశం నుంచి ఎఫ్‌సీఐ సేకరించే బాయిల్డ్ రైస్‌ను సెంట్రల్ పూల్ కింద కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు పంపిస్తామని అధికారులు తెలిపారు. తెలంగాణ కూడా పశ్చిమ బెంగాల్, బిహార్‌లకు బాయిల్డ్ రైస్‌ను పంపుతుంది. తెలంగాణలో బాయిల్డ్ రైస్ వినియోగం లేనందున మొత్తం బియ్యాన్ని ఎఫ్‌సీఐకే పంపిస్తూ వస్తోంది. దేశంలో బాయిల్డ్ రైస్ బియ్యానికి డిమాండ్ లేకుండా పోయింది. అంతుకే రా రైస్ మాత్రమే సేకరిస్తున్నారు. నిజంగానే జాతీయ విధానం రావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. అందుకే వరి,మిర్చి తదితరు పంటల కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏటా విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. దీనిని కడవరకు ముందుకు తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. పడించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావాలి. అసలే వడగళ్ల సీజన్‌లో ధాన్యం తడిసినా, చేలో నష్టపోయినా తక్షణం పరిహారం అందాలి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారితోనే చర్చించాలి. వారే తమ సమస్యలను వివరించగలరు. పాలకులు ఇన్నేళ్లయినా రైతుల సమస్యలపై అవగాహన కలిగి ఉండడం లేదు. ఈ విధానం పోవాలి. కేంద్ర,రాష్ట్రాలు కలసి పంటల కొనుగోళ్లపై సమగ్రంగా చర్చించాలి. రైతులకు ఏది చేస్తే లాభమో దానిని అనుసరించాలి. దానినే ఖరారు చేయాలి. అప్పుడే మార్పులు రాగలవు.

# ఈనెల 14నుంచి భూభారతి



మొదటిపేజీ తరువాయి..

తీసుకొచ్చిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ స్థానంలో భూభారతిని తీసుకొచ్చింది. ఎన్నికల హామీ అమలులో భాగంగా ధరణి స్థానంలో భూభారతి పేరుతో రెవెన్యూ చట్టం-2025 చట్టాన్ని తీసుకొచ్చింది. మండల, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయి అంటూ నాలుగు అంచల్లో ధరణి పోర్టల్‌కు చెందిన సమస్యల పరిష్కారానికి అవకాశం ఇచ్చింది. ఫలితంగా సాధా బైనామాలు మినహా ధరణి సమస్యలు దాదాపు సమసిపోయాయని అధికారులు చెబుతున్నారు. అయితే గత డిసెంబర్ నెలలో భూభారతిని తీసుకొచ్చిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో సాఫ్ట్‌వేర్ మార్చేందుకు దాదాపు నాలుగు నెలలు పట్టినట్లు అధికారులు చెబుతున్నారు. చట్టం అమలుకు అవసరమైన నిబంధనలు కూడా రూపకల్పన కావడంతో చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ఈనెల 14 సాయంత్రం 5 గంటలకు హైటెక్ సిటీ శిల్పారామం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభారతిని ప్రజలకు అంకితం చేస్తారు. రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గడిచిన ఐదు సంవత్సరాలు గత ప్రభుత్వంలో ఎలా ఇబ్బంది పడ్డామో, ఆ ఇబ్బందులు అన్నింటినీ కూడా భూభారతి చట్టంలో ప్రతి అంశాన్ని క్రోడీకరించాం. ప్రతి అంశానికి పరిష్కార మార్గం చూపించాం. గజము ఉన్న ఆషాములకు కూడా భద్రత కల్పించి ఈ చట్టాన్ని తయారు చేయడం జరిగిందని అన్నారు. తమ ప్రభుత్వంపై ఎంత మంది, ఎన్ని కుట్రలు చేసినా ప్రజల దీవెనలు ఉన్నంతకాలం ఈ ప్రభుత్వాన్ని ఎవరూ ఏమీ చేయలేరని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ధరణి మూడేళ్ల పాటు అమల్లో ఉన్నా నిబంధనలు రూపొందించలేదని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అనతికాలంలోనే పూర్తిస్థాయిలో తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు.

## ఆపిల్, శాంసంగ్ వంటి సంస్థలకు ఊరట

మొదటిపేజీ తరువాయి..

కీలక నిర్ణయం తీసుకున్నారు. పరస్పర సుంకాల నుంచి మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, చిప్ లకు మినహాయిపునిచ్చారు. ట్రంప్ తాజా నిర్ణయంతో ఆపిల్, శాంసంగ్ వంటి దిగ్గజ ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు ప్రయోజనం కలుగుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ మేరకు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ మార్గదర్శకాలను విడుదల చేసింది.



గతంలో చైనా దిగుమతులపై భారీ సుంకాలు విధించాలనే ట్రంప్ నిర్ణయం టెక్నాలజీ దిగ్గజాలైన ఆపిల్ వంటి సంస్థలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఆపిల్ చాలా ఉత్పత్తులను చైనాలోనే తయారు చేస్తున్నందున ఈ నిర్ణయం ఆ సంస్థకు ప్రతికూలంగా మారుతుందని భావించారు. తాజా ప్రకటనతో ఆందోళనలు తొలగిపోయాయి. యూఎస్ కస్టమ్స్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఈ మినహాయింపు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, హార్డ్ డ్రైవ్‌లు, సెమీకండక్టర్లకు వర్తిస్తుంది. సాధారణంగా ఈ వస్తువులు అమెరికాలో తయారు చేయరు. దేశీయంగా వీటిని ఉత్పత్తి చేసేందుకు చాలా సంవత్సరాలు పట్టే అవకాశం ఉంది. సెమీకండక్టర్లను తయారు చేయడానికి ఉపయోగించే యంత్రాలకు కూడా ట్రంప్ కొత్త సుంకాల నుంచి మినహాయింపు లభించనుంది. అమెరికాలో భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించిన తైవాన్ సెమీకండక్టర్ కార్పొరేషన్ తో పాటు ఇతర చిప్ తయారీదారులకు కూడా ఈ నిర్ణయం వెసులుబాటు కలిగిస్తోంది. ట్రంప్ సెక్టోరల్ సుంకాలు ఇప్పటివరకు 25%గా ఉన్నాయి. సెమీకండక్టర్లు, సంబంధిత ఉత్పత్తులపై ఎంత శాతం సుంకం ఉంటుందో ఇంకా తెలియాల్సి ఉంది. దీనిపై వైట్ హౌస్ వెంటనే స్పందించలేదు

# వక్ఫ్ చట్టంపై బంగాల్‌లో తీవ్ర నిరసనలు

మొదటిపేజీ తరువాయి..


పేర్కొన్నారు. కొత్త చట్టంపై శుక్రవారం నిరసనలు వెల్లువెత్తినప్పుడు మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో దౌర్జన్య సంఘటనలు ప్రజ్వరిల్లగా పోలీసు వ్యాన్లతో సహా అనేక వాహనాలకు నిప్పు పెట్టారు, భద్రతా దళాలపై రాళ్లు రువ్వారు, రోడ్లపై అవరోధాలు ఏర్పాటు-చేశారు. అనేక మందిని ఆగ్రహానికి గురి చేసిన ఆ చట్టాన్ని మేము చేయలేదని గుర్తు ఉంచుకోండి. ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం చేసింది. కనుక మీకు కావలసిన సమాధానానికి కేంద్ర ప్రభుత్వాన్నే అడగండి' అని సిఎం అన్నారు. 'ఈ విషయమై మా వైఖరిని మేము స్పష్టం చేశారు. మేము ఆ చట్టాన్ని సమర్థించడం లేదు. మన రాష్ట్రంలో ఆ చట్టం అమలు జరగదు. మరి అల్లర్లు దేని గురించి' అని ఆమె అన్నారు. అల్లర్లను ప్రేరేపించేవారిపై చట్టపరమైన చర్య తీసుకోనున్నట్లు మమత స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం మతాన్ని దుర్వినియోగం చేయజూస్తున్నారు. వారి మాటలకు లొంగకండని ఆమె అన్నారు. వక్ఫ్ చట్టం బెంగాల్‌లో అమలు చేయబోమని పునరుద్ఘాటించారు. నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి.. రోడ్లను దిగ్బంధించారు. వారిని ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడులు చేయగా హింసాత్మక పరిస్థితి నెలకొంది. దీంతో 110 మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో మమత ఎక్స్ వేదికగా స్పందించారు. కాగా శుక్రవారం నుంచి కొనసాగుతోన్న నిరసనలపై భాజపా విమర్శలు గుప్పించింది. ఆందోళనలను అదుపులోకి తీసుకురావడానికి అవసరమయితే కేంద్ర సహాయం తీసుకోవాలని సూచించింది. ఇది నిరసన చర్యగా కనిపించట్లేదని.. సమాజంలోని ఇతర వర్గాలలో గందరగోళాన్ని వ్యాప్తి చేయడానికి కొన్ని అవాంఛనీయ శక్తులు చేస్తున్న ప్రయత్నాలని మండిపడింది.



## కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

మొదటిపేజీ తరువాయి..

ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది. గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం



తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది. ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది. ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం. ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ టీ-÷-వట్ చివర్లో, 'ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం..!!' అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని - అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

## రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తుల స్వాధీనం!!

మొదటిపేజీ తరువాయి..

జారీ చేసినట్లు 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' ప్రకటించింది.

గతంలోనే ఈ కేసులో సోనియా తదితరులను ఇడి విచారించింది. ఇప్పుడు ఆస్తుల జప్తుకు సిద్ధం అయ్యింది. ఢిల్లీ, ముంబయి, లక్నోల్లోని ఆస్తులపై ఈమేరకు నోటీసులను అతికించినట్లు ఇడి ఓ ప్రకటనలో తెలిపింది. సంబంధిత ఆస్తులను ఖాళీ చేయాలని, లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని అందులో పేర్కొంది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ సహా కొందరు పార్టీ నేతలు ప్రమోటర్లుగా ఉన్న 'యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్' దానికి యాజమాన్య సంస్థ. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో 'యంగ్ ఇండియన్'లో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా 2023



నవంబరులో సంబంధిత స్థిరాస్తులతోపాటు ఏజేఎల్‌లో ఈక్విటీ- షేర్ల రూపంలో ఉన్న 'యంగ్ ఇండియన్'కు చెందిన రూ.90.21 కోట్లు జప్తు చేసింది. ఈ కేసులో సోనియా, రాహుల్ గాంధీలతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌లను ఈడీ ఇప్పటికే విచారించింది. వారి స్టేట్‌మెంట్లనూ రికార్డు చేసింది. తాజాగా సంబంధిత స్థిరాస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసింది.

## ఎల్ఆర్ఎస్‌ను వీడని సాంకేతిక సమస్యలు

మొదటిపేజీ తరువాయి..

25 % రాయితీతో అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియ అమలులో భాగంగా రెవెన్యూ, నీటిపారుదల శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని పురపాలికల్లో ఉన్న సమాచారంతో సమన్వయం చేసేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్(సీజీజీ)తో ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ను తయారు చేయించారు. దరఖాస్తుదారుడి స్థలం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందా, నిషేధిత జాబితాలో ఉందా అనేది ఈ సాఫ్ట్‌వేర్ విశ్లేషిణ చేస్తుంది. వాస్తవానికి గత 31 నాటికే గడువు ముగిసిపోగా, ప్రభుత్వం ఈ నెల చివరి వరకూ గడువు పొడిగించింది. క్రమబద్ధీకరణ కోసం మొత్తం 25,67,495 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 20,00,495 మందికి నిబంధనల మేరకు స్థలాలు ఉన్నట్టు నిర్ధారించి ఫీజు చెల్లించాలంటూ లేఖలు పంపారు. మార్చి చివరి నాటికి సుమారు ఐదు లక్షల మంది సొమ్ము చెల్లించారు. రాష్ట్ర ప్రభుత్వం గడువును మరో నెల పొడిగించడంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు దీన్ని ఉపయోగించుకునేందుకు సిద్ధం అయ్యారు. అయితే ఈ దశలో ఎన్నో ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఉదాహరణకు ఈ మొత్తం ప్రక్రియ ఎల్-1, ఎల్-2, ఎల్-3 దశల్లో జరుగుతుంది. దరఖాస్తును ఎల్-1 స్థాయిలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్, ఆర్ఐ వంటి వారు పరిశీలిస్తారు. అంతా సవ్యంగా ఉంటే దాన్ని ఎల్-2కు, అక్కడ నుంచి కమిషనర్ స్థాయిలో ఉండే ఎల్-3కి పంపిస్తారు. అయితే ఎల్-1 నుంచి ఎల్-2కు వెళ్లిన దరఖాస్తులు చాలా సందర్భాల్లో వెనక్కి (మళ్లీ ఎల్-1కు) వచ్చేస్తున్నాయని ఓ అధికారి తెలిపారు. ఎల్-2 దశకు వెళ్లిన తరువాత కొన్ని తిరస్కరణకు గురవుతున్నాయి. అవసరం అయిన కొన్ని పత్రాలు లేవు (షార్ట్‌ఫాల్) అనే ఆప్షన్‌ను చూపుతున్నాయి తప్ప ఎల్-3 దశకు వెళ్లడం లేదు. కొన్ని చోట్ల ఫీజు చెల్లించి, అంతా సవ్యంగా ఉందని నిర్ధారించిన (ప్రొసీడింగ్స్ జారీ అయిన) దరఖాస్తులు కూడా మళ్లీ పెండింగ్ జాబితాలో కనిపిస్తున్నాయని ఆ అధికారి అన్నారు. దరఖాస్తుదారులు ఫీజు చెల్లించేందుకు ప్రయత్నం చేసినప్పుడు కూడా సాంకేతిక సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్టు కొందరు అధికారులు అంటున్నారు. కొందరికి తాము చెల్లించాల్సిన మొత్తం మైనస్‌లలో (-10,000, -50,000 ఇలా) కనిపిస్తుండగా, మరికొందరికి వాస్తవంగా చెల్లించాల్సిన దానికంటే ఎక్కువ మొత్తం చూపుతోంది. ఆయా సాంకేతిక సమస్యలు ఎలా పరిష్కరించాలో అర్థం కావడం లేదని, ఎప్పటికప్పుడు సీజీజీని సంప్రదిస్తూ కొన్ని పరిష్కరిస్తున్నప్పటికీ కొత్త సమస్యలు వస్తున్నాయని వారు తెలిపారు. ప్రభుత్వం పెంచిన 30 రోజుల గడువులో ఇప్పటికే 10 రోజులు పూర్తైన నేపథ్యంలో ఆయా సాంకేతిక సమస్యలను వేగంగా పరిష్కరిస్తే తప్ప ఫీజు చెల్లింపు ప్రక్రియ వేగం పుంజుకునే అవకాశం లేదని అధికార వర్గాలు అంటున్నాయి.



# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్



మొదటిపేజీ తరువాయి..

తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సూచించింది.

రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది.

ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది. ఈ క్రమంలో దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని.. దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే.. రెండోసారి ఆమోదించి పంపినా ఆమోదం తెల్పలేదని పేర్కొంది. దీంతో సుప్రీం ధర్మాసనం.. ఆ బిల్లులు ఆమోదించినట్లుగా పేర్కొంది. ఈ సందర్భంగా గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. బిల్లులు ఆమోదించకుండా ఎందుకు తొక్కిపెట్టారని నిలదీసింది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు?

**పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది**

**ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్**

హైదరాబాద్,ఏప్రిల్12(సాక్ష్యం): 2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి దరఖాస్తు చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమేనని స్పష్టం చేశారు. బస్సుల కోసం ఇప్పటికే ...10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు- రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీ-ఆర్, ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం అని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఫేక్‌గా అభివర్ణించిన కేటీ-ఆర్, ఆయన బదులుగా అపరిచితుడు అని విమర్శించారు. తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి అంటూ సవాల్ విసిరారు.

సాక్ష్యం
రాష్ట్రీయం STATE
హైదరాబాద్
ఆదివారం, 13 ఏప్రిల్ 2025


## ఫిరాయింపుల బాగోతం బిఆర్ఎస్‌దే

### ఫిరాయించిన వారికి మంత్రిపదవులు కట్టబెట్టారు
### పల్లా రాజేధ్వర రెడ్డి అనవసర వాగుడు మానాలి
### ఘాటుగా విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే కడియం

జనగామ,ఏప్రిల్12(సాక్ష్యం): పార్టీ ఫిరాయింపులు జరిగింది బిఆర్ఎస్ హయాంలో అని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. 10ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో 36మంది ఎమ్మెల్యేలు పార్టీ మారి బిఆర్ఎస్ లో చేరారు.. ఈ విషయం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి తెలియదా.. వేరే పార్టీలో గెలుచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కట్టబెట్టింది నిజం కాదా.. పార్టీ ఫిరయింపులను ప్రోత్సహించిందే బీఆరఎస్ పార్టీ.. మీకు ఒక చట్టం వేరేవాళ్లకు ఒక చట్టమా..అని ప్రశ్నించారు. జనగామ జిల్లా కేంద్రంలోఎమ్మెల్యే కడియం శ్రీహరి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పల్లా రాజేశ్వర్ రెడ్డి నాపై ఆధారాలు లేని ఆరోపణలు చేసి ప్రజల్లో నా పలుకుబడి గుర్తింపును దెబ్బతీయాలని ప్రయత్నం చేస్తుండు.. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలను, విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నాను.. పదే పదే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే పదవీకి రాజీనామా చేయాలి అంటున్నాడు.. ప్రస్తుతం ఈ విషయం కోర్టులో ఉంది, సుప్రీం కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటానని అన్నారు. రాజీనామా కోరే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదు.. డాక్టర్ కడియం కావ్య కు బీ ఫామ్ ఇచ్చి ఎన్నికల ఖర్చుకు నిధులు ఇచ్చామని అంటున్నారు.. ఇది నిజమని నిరూపిస్తే మా పదవులకు రాజినామా చేయడానికి మేము సిద్ధం.. నిరూపించలేకపోతే నువ్వు రాజీనామా చేస్తావా.. మీ ఇద్దరి మూతులు పగిలే విధంగా భారీ మెజారితో గెలిచి



చూపించాం.. నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లు కాదు కదా 8పైసలు కూడా తెలీదు అంటున్నారు.. మళ్ళీ మరుసటి రోజే ఇవన్నీ మేము గతంలోనే తేవాలని అనుకున్నాం కానీ కడియం శ్రీహరే అడ్డుకున్నాడు అంటున్నారు.. ఇంతకన్నా సిగ్గు లేని మాటలు ఏమైనా ఉంటాయా.. చెప్పడానికైనా సిగ్గు అనిపించాలి.. 800కోట్ల అభివృద్ధి పనుల వివరాలను మీడియా ముందు ఉంచాను.. ఆ పనులకు సంబందించిన జీవోలు మీ ముందు ఉన్నాయి.. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.. కడియం శ్రీహరి, కడియం శ్రీహరి కుటుంబ సభ్యులు దేవునూర్ గుట్టలలో 2వేల ఎకరాలను ఆక్రమించుకున్నాడు అన్నారు.. రెండు రోజులు బినామీ పేర్లతో 50ఎకరాలు పట్టా చేయించుకున్నాడు అన్నారు.. దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జా చేసిన, నా రాజకీయ జీవితంలో ఒక ఎకరం బినామీ పేరుతొ పట్టా చేయించినట్లు నిరూపిస్తే నీ ఇంట్లో గులాం గిరి చేస్తా.. లేకపోతే నువ్వు నా ఇంట్లో గులాంగిరి చేయాలి.. దీనిపై ఆ వెధవ ఇంతవరకు స్పందించలేదు.. చీము నెత్తురు ఉంటే నా సవాల్ ను స్వీకరించాలి.. నేను బొచ్చు కుక్కను కాదు కాపలా కుక్కను అంటున్నాడు.. ఏదైనా కుక్క కుక్కే కదా.. ఇప్పుడు ఈ బొచ్చు కుక్క కొన్ని పిచ్చి కుక్కలను తయారు చేశాడు.. ఆ పిచ్చి కుక్కలతో సోషల్ మీడియా లో దుర్మార్గమైన పోస్టులు పెట్టిస్తున్నాడు.. నా తల్లిపై పోస్టులు పెడుతున్నారు, నీకు తల్లి ఉంది.. ఎవ్వరిని వదిలి పెట్టను.. నువ్వు పెట్టించిన పోస్టులకు ముందు నా పేరు బదులు నీ పేరు పెట్టుకొని చదువుకో అప్పుడు తెలుస్తుంది.. నేను ఒక్క రూపాయి కాంట్రాక్టు కేసీఆర్ దగ్గర తీసుకున్నానా.. నువ్వు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సంపాదించుకున్నావ్.. దమ్ముంటే అభివృద్ధి లో పోటీపడదాం.. నా ఎజెండా అంతా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే.. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూస్తా.. ప్రజల ప్రేమనే నా ఆస్తి.. నీలాగా నేను హైదరాబాద్ లో ఉంటూ గెస్ట్ లాగా వచ్చి పోను.. ఇప్పటికై-నా నిరూపించలేకపోతే నువ్వు ఒక వెధవవని నిన్ను వదిలేస్తానంటూ కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు గుప్పించారు.

## గ్రూప్ పరీక్షలపై అసత్య ఆరోపణలు

### రాకేశ్ రెడ్డికి పరువు నష్టం నోటీసులు

హైదరాబాద్,ఏప్రిల్12(సాక్ష్యం): బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీ-జీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. గ్రూప్ 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని టీ-జీపీఎస్సీ డిమాండ్ చేసింది. వారం రోజుల్లో సమాధానం చెప్పకపోతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. తదుపరి టీ-జీపీఎస్సీపై రాకేష్ రెడ్డి ఎటువంటి ఆరోపణలు చేయొద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టద్దని ఆంక్షలు విధించింది. గ్రూప్ 1 మెయిన్స్‌లోని అన్ని పేపర్లను రీ వాల్యుయేషన్ చేయాలని, వాల్యుయేషన్‌లో జరిగిన తప్పిదాలను ప్రభుత్వం సరిద్దాలని రాకేష్ రెడ్డి ఇటీవల మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. గ్రూప్ 1లో తెలుగు మీడియం అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గ్రూప్ -1 మెయిన్స్ రాసిన వారిలో 40 శాతం తెలుగు మీడియం అభ్యర్థులు ఉన్నారని.. కానీ వారిలో ఒక్కరు కూడా టాప్ ర్యాంకులో రాలేదని తెలిపారు. ఈ మెయిన్స్ పరీక్షలను 45 కేంద్రాల్లో నిర్వహిస్తే కేవలం రెండు కేంద్రాల్లోనే 72 మంది ఎలా ట్యాప్ ర్యాంక్‌లో నిలిచారో టీ-జీపీఎస్సీ



చెప్పాలన్నారు. టీ-జీపీఎస్సీ ద్వారా తెలుగు మీడియంను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు.18, 19వ కేంద్రాల్లో అవకతవలకు జరిగాయనే అనుమానం ఉందన్నారు. ఏపీపీఎస్సీలో 6 వేల పేపర్లను దిద్దేందుకు 40 రోజుల సమయం తీసుకుంటే.. ఇప్పుడు 20 వేల పేపర్లను అతి తక్కువ సమయంలో ఎలా దిద్దారని ప్రశ్నించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణే తప్పుల తడక అంటూ రాకేష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై టీ-జీపీఎస్సీ సీరియస్ అయ్యింది. తప్పుడు ఆరోపణలపై సమాధానం చెప్పాల్సిందే అంటూ రాకేష్ రెడ్డికి టీ-జీపీఎస్సీ పరువునష్టం దావా నోటీ-సులు జారీ చేసింది.

## 400 ఎకరాలు ఎవరికి తాకట్టుపెట్టారు?

### ఎమ్మెల్యే హరీష్ రావు సూటి ప్రశ్న

హైదరాబాద్,ఏప్రిల్12(సాక్ష్యం): కంచ గచ్చిబౌలి భూములను మేము తనఖా పెట్టుకోలేదని ఐసీఐసీఐ బ్యాంకు విడుదల చేసిన ప్రకటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. టీ-జీఐఐసీ ద్వారా 400 ఎకరాలు తనఖా పెట్టి రుణం పొందామని అసెంబ్లీలో నేను అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది. మరి నేడు ఐసీఐసీఐ బ్యాంక్ మేము తనఖా పెట్టుకోలేదు అని చెబుతోంది. అంటే ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిని ప్రభుత్వం ఎవరి వద్ద తనఖా పెట్టినట్లు-? రేవంత్ రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తనఖా పెట్టారా ? 400 ఎకరాల తనఖా విషయంలో దాగి ఉన్న చీకటి కోణం ఏమిటి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిమీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మేము తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి(టీ-ఎస్ఐఐసీ) ఎటు-వంటి మార్టిగేజ్ రుణం అందించలేదని, అలాగే ఈ బాండ్ల జారీకి సంబంధించి టీ-ఎస్ఐఐసీ మా వద్ద ఎట్టి స్థలాన్ని మార్టిగేజి చేయలేదని స్పష్టంగా తెలియజేయదల్చు కున్నాము. మేము కేవలం బాండ్ల జారీ ద్వారా వచ్చే నిధుల స్వీకరణ, వడ్డీ చెల్లింపునకు సంబంధించి టీ-ఎస్ఐఐసీకి అకౌంటు- బ్యాంకుగా మాత్రమే వ్యవహరించాము.'

## వనజీవి మృతికి ప్రధాని దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి..

గాఢమైన ప్రేమనూ, భవిష్యత్ తరాలపట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి.. యువతలో మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి‘ అంటూ రాసుకొచ్చారు.ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నత మైనదని అన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రపంచ పర్యావరణం కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని కేసీఆర్ అన్నారు. అడవులు, పచ్చదనం అభివృద్ధి దిశగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన.. తెలంగాణకు హరితహారం ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దర్పల్లి రామయ్య అందించిన సహకారం గొప్పదని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తు తరాలకు మనం అందించే సంపద హరిత సంపదే కావాలని, భౌతిక ఆస్తులు కావని పునరుద్ఘాటించారు. పచ్చని అడవులను ధ్వంసం చేస్తూ, వన్యప్రాణులకు నిలువనీడ లేకుండా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న పర్యావరణ వ్యతిరేక ధోరణులను నిలువరించడానికి, వర్తమాన పరిస్థితుల్లో వేలాది వనజీవి రామయ్యల అవసరం ఉన్నదని స్పష్టం చేశారు. వనజీవి మృతిపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వద్దిరాజు రవిచంద్రం సంతాపం వ్యక్తంచేశారు. పద్మశ్రీ వనజీవి రామయ్యను కోల్పోవడం చాలా బాధాకరమని మాజీ ఎంపీ సంతోష్ కుమార్ అన్నారు. చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన నిజమైన ప్రకృతి యోధుడని చెప్పారు. రామయ్య కుటు-



ంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేసారు. శోకంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు పర్యావరణ పరిరక్షకులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వనజీవి రామయ్య మృతి రాష్ట్రానికి, దేశానికి తీరని లోటని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోటి మొక్కల ప్రధాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వనజీవి రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. వనజీవి మృతిపట్ల సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంతాపం తెలిపారు. ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచారు. ఇంటిపేరునే వనజీవిగా మార్చుకొని కోట్లాది మొక్కలకు ప్రాణం పోశారు. పర్యావరణ హితమే తన ఊపిరిగా భావించిన ఆయన, ఆరోగ్యం సహకరించకున్నా మొక్కలు నాటే ఉద్యమాన్ని మాత్రం ఆపలేదు. వారి జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి. అలాంటి గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.

## రైతులను ఆదుకోండి

మొదటిపేజీ తరువాయి..

రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. రాగుల బాలయ్య అనే రైతు, ఆయన సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉందని, రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నాని చెప్పారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంటల బీమా తెస్తాం, రైతు బంధు రూ.15 వేలు ఇస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వానకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. యాసంగి సగం మందికి వేసామన్నారు ఆ సగం మందికి కూడా పూర్తిగా రైతుబంధు రాలేదు. కేసీఆర్ హయాంలో అందరికీ రైతుబంధు డబ్బులు పడ్డాయి. ఈ ప్రభుత్వం కోతలు పెట్టాలని మొత్తం సర్వే నంబర్లలో అద్దెకరం, పావు ఎకరం ఎక్కువ ఉందనే సాకుతో రైతులకు రైతుబంధు ఆపారు. రూ.9 వేల కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే రూ.4 వేల కోట్లు- మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా రూ.5 వేల కోట్లు- పంటపెట్టు-బడి సాయానికి కోతపెట్టారు. వానకాలం రూ.9 వేల కోట్లు-, ఈ యాసంగి రూ.5 వేల కోట్లు-.. మొత్తం రూ.14 వేల కోట్లు- ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. పంట బీమాకు సంబంధించి బడ్జెట్‌లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. వంట నష్టపరిహారం ఎకరానికి రూ.6 వేలు ఉంటే కేసీఆర్ రూ.10వేలకు పెంచారు. పోయిన ఎండాకాలం సిద్దిపేట జిల్లాలో 1,350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగింది. వాటికి ఇప్పటివరకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆరుగాలం కష్టం చేసిన రైతులకు నోటికాడి బుక్క కొట్టినట్టు- అయింది. నంగునూరు మండలంలో 11 గ్రామాల్లో దాదాపు 5,300 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు- గుర్తించాం. ఒక సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అంచనా. 2500 ఎకరాల హార్టికల్చర్ పంటలు కూడా నష్టపోయాయి. ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు యాసంగి రైతుబంధు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతు బీమా విషయంలో కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. చాలామంది చనిపోయిన రైతులకు



రైతు బీమా అందడం లేదు. వెంటనే చనిపోయిన రైతు కుటు-ంబాలకు రైతు బీమా డబ్బులను విడుదల చేయాలి. కేసీఆర్ ప్రభుత్వంలో అనేక విత్తనాలు సబ్సిడీ కింద ఇచ్చేవారు. కందులు, పెసర్లు, వరి లాంటి విత్తనాలను సబ్సిడీ కింద ప్రభుత్వం అందించేది. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలను అందుబాటు-లో పెట్టి రైతులకు సకాలంలో అందించాలని కోరుతున్నాం. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు వచ్చే వానకాలానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. ఇటు- రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## శోభాయమానం..

మొదటిపేజీ తరువాయి..

12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుంచి వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. సైదాబాద్, మాదన్నపేట మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఊరూవాడా వీరహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేలాది మంది భక్త జనసందోహం నడుమ హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగుతోంది. గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర సాగనుంది. ఇదిలా ఉండగా.. హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా తాడ్‌బండ్ వీరాంజనేయస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి వచ్చిన ప్రీతి జింటా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలబడనుంది. ఈ సందర్భంగా పంజాబ్ కింగ్స్ విజయాన్ని కోరుతూ ప్రీతిజింటా వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు.కాగా.. ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తీసుకున్న సన్‌రైజర్స్.. ఇందులో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తప్పకుండా గెలిచి తీరాల్సిందే. ఇకపై



తలపబడనుంది. ఈ మ్యాచ్ సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు ఆడిన ఐదు ఆటల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ సన్‌రైజర్స్ ఓటమి బాటపట్టిన విషయం తెలిసిందే. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ టీం గెలుపొందింది. దీంతో ఈ మ్యాచ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే ప్రతీ మ్యాచ్ కూడా సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమే. ఇక పంజాబ్ కింగ్స్ విషయానికొస్తే... గత మ్యాచ్‌లో చైన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడించింది. ఈ నేపథ్యంలోనే ప్రీతి జింటా తాడ్‌బండ్ హనుమంతుడి ఆలయాన్ని సందర్శించడం, ఆంజనేయుడి ఆశీస్సులు తీసుకోవడం చర్చనీయాంశంగా మరింది.

### శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

#### కేంద్రహోంమంత్రి అమిత్ షా

ముంబై,ఏప్రిల్12(సాక్ష్యం): ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి ప్రతీ భారతీయుడికి బోధించాలని, ప్రతీ తల్లి తన బిడ్డకు చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతీ భారతీయుడికి మాతృభూమికి సేవ చేయడం, సుపరిపాలనలో ఆదర్శవంతమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గురించి చెప్పాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి షా మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్‌ని మహారాష్ట్రకే పరిమితం చేయవద్దని, ఆయన నుంచి దేశం, ప్రపంచం ప్రేరణ పొందుతుందని చెప్పారు. రాజమాత జిజియా బాయి యువ శివాజీ మనసులో మంచి విలువలను నింపారని, స్వరాజ్యం, స్వధర్మం, భాషను పునరుద్ధరించడానికి ఆమె ప్రేరణనిచ్చిందని అమిత్ షా అన్నారు. చిన్నతనంలోనే మొత్తం దేశాన్ని ఏకం చేసి విముక్తి చేయాలనే ఆలోచనను ఆమె శివాజీకి ఇచ్చిందని, జిజౌ మా సాహెబ్ కూడా హిందవి స్వరాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ మహారాజ్‌కి ప్రేరణగా నిలిచిందని చెప్పారు. భారతదేశంలో ప్రతీ బిడ్డ కూడా ఛత్రపతి చరిత్రను తెలుసుకోవాలని, వారికి తెలియజేయడం మనందరి బాధ్యత అని చెప్పారు.12ఏళ్ల బాలుడు సింధు నుండి కన్యాకుమారి వరకు కాషాయ జెండాను ఎగురవేస్తానని ప్రమాణం చేశాడు. నేను చాలా మంది వీరుల జీవిత చరిత్రలను చదివాను, కానీ అజేయమైన సంకల్ప శక్తి, గొప్ప వ్యూహం, ఈ వ్యూహాన్ని విజయవంతం చేయడానికి సమాజంలోని ప్రజలందరినీ ఏకం చేయడం ద్వారా, మరాఠాలు అపజయం లేని సైన్యాన్ని నిర్మించారు. వారు మొఘల్ సామ్రాజ్యాన్ని నాశనం చేశారు. వారి పోరాటం ఫలితంగా దేశం రక్షించబడింది, భాష రక్షించబడింది. స్వాతంత్ర్యం తర్వాత, మనం ప్రపంచంలోనే ఉన్నతంగా నిలుస్తున్నాం‘ అని అమిత్ షా అన్నారు. నేడు హిందవి స్వరాజ్ కోసం బలమైన సంకల్పం ఏర్పడిందని, భారతదేశం స్వాతంత్ర్యం÷-ర వచ్చి 100 ఏళ్లు పూర్తి చేసుకునే సమయానికి ప్రపంచంలోనే తొలిస్థానలో ఉంటామని ఆయన అన్నారు.

## రికార్డు స్థాయిలో పసిడి ధర

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బంగారం ధర రికార్డు స్థాయిలో ఉండడంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని వ్యాపారులు చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు- చెప్పారు. కస్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుందని చెప్పారు. ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా -చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీ-వల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది. రాబోయే రోజుల్లోనూ పసిడి, వెండి ధరలు సైతం పెరగడం ఖాయమని మార్కెట్ వర్గాలు పేర్కొంటు-న్నారు. అనిశ్చితి వాతావరణంలో భౌతికంగా బంగారం కొనుగోలు చేయకుండా.. సురక్షితమైన పెట్టు-బడుల్లో ఒక-టైన గోల్డ్ ఈటీ-ఎఫ్ ద్వారా పెట్టు-బడులను ఎంచుకోవచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

## వనజీవి పద్మశ్రీ రామయ్య గుండెపోటుతో మృతి

మొదటిపేజీ తరువాయి..

రామయ్య స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు. కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ నిత్యం ప్రచారంచేసిన ఆయన రోడ్ల పక్కన, పాఠశాలలు, దవాఖానలు, దేవాలయాల్లో మొక్కలు నాటారు. రామయ్య సేవలకుగాను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. రామయ్యకు భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా ఇద్దరు కుమారులు ఇప్పటికే వివిధ కారణాలతో చనిపోయారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి జనం భారీగా తరలి వచ్చారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహా పలువురు రాజకీయ నేతలు రామయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు. ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర



ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది.రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. నాలుగు దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టారు. ఒకామె పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కుబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డులో ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు లభించింది.

## సీనియర్ జర్నలిస్టు నాగరాజు మృతి

- అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం



హైదరాబాద్, ఏప్రిల్ 12(సాక్ష్యం): సీనియర్ జర్నలిస్టు వై. నాగరాజు తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందారు. ఆయన వయసు 60 సంవత్సరాలు. నాగరాజుకు భార్య,ఒక కూతురు. 1990 దశకంలో ఆంధ్రజ్యోతిలో కూకట్ పల్లి ఏరియా రిపోర్టర్ గా చేరిన నాగరాజు పాతికేళ్ళుగా వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారు. ప్రస్తుతం సొంత వార పత్రికను నడుపుతున్నారు. నిజాం పేటలో నివాసం ఉంటున్న నాగరాజు ఎల్ ఎల్ బీ కూడా పూర్తి చేశారు. జర్నలిస్టు నాగరాజు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాగరాజు మృతికి ఆయన సంతాపం తెలియజేస్తూ అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తాను శనివారం ఉదయం నాగరాజు చికిత్స పొందుతున్న కూకట్ పల్లిలోని రాందేవ్ ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించానని, తనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, గోవింద రావు, పద్మారావు తదితరులు కూడా పరామర్శించడం జరిగిందని, కానీ ఇంతలోనే సాయంత్రం ఆయన మృతి వార్త వినాల్సి వచ్చిందని మామిడి సోమయ్య పేర్కొన్నారు. 1990 దశకంలో నాతో పాటు ఆంధ్రజ్యోతిలో లోకల్ రిపోర్టర్ గా పనిచేసిన నాగరాజును ఆసుపత్రిలో పరామర్శించినప్పుడు కళ్ళు తెరిచి చూసి మాట్లాడలేని పరిస్థితిలో ఉండి కంట తడి పెట్టుకున్నాడని తెలిపారు. కాగా.. అంతకుముందు జర్నలిస్టు వై.నాగరాజు ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య శనివారం పరామర్శించారు. ఆయనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కోశాధికారి గోవిందరావు, జర్నలిస్టు పద్మారావు తదితరులు కూడా నాగరాజు ను పరామర్శించారు. ఎంఐసీయూ లో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్న నాగరాజు ఆరోగ్యపరిస్థితిపై ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నాగరాజు ఆరోగ్యం బాగా క్షీణించిందని, ప్రమాదకరంగా ఉందని వైద్యులు చెప్పారు. దాదాపు మూడు దశాబ్దాల క్రితం తనతో కలిసి ఆంధ్రజ్యోతిలో పని చేసిన నాగరాజు ఆ తర్వాత వివిధ పత్రికల్లో పని చేశారని, ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని మామిడి సోమయ్య తెలిపారు. నాగరాజు ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకుని క్షేమంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కాని విధి వక్రీకరించి శనివారం సాయంత్రం మృతి చెందారు.

## ముగిసిన బార్ అసోసియేషన్ ఎన్నికలు

వరంగల్, ఏప్రిల్ 12(సాక్ష్యం): వరంగల్ హనుమకొండ జిల్లాల బాల్ అసోసియేషన్ 2025 డాష్ 26




నూతన కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం ముసాయి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగగా అనంతరం ఎన్నికల అధికారులు ఫలితాలను వెల్లడించారు మొత్తం వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ లో 566 మంది ఓటర్లు ఉండగా 401 4501 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అధ్యక్షుడిగా వి సుధీర్ 231 ఓట్లు ప్రధాన కార్యదర్శిగా దండా పంతుల రమాకాంత్ 172 ఓట్లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చిదంబరనాథ్ శ్రీధర్ వెల్లడించారు జాయింట్ సెక్రటరీగా ఎం శ్రీధర్ మహిళా జాయింట్ సెక్రటరీగా ఆర్ శశిరేఖ స్పోర్ట్స్ కల్చరల్ జాయింట్ సెక్రటరీగా ఎన్ శివప్రసాద్ కోశాధికారిగా ఎస్ అరుణ కార్యవర్గ సభ్యులుగా ఎం రాజు జే రాజు ఎమ్ మేఘనాథ్ మహేందర్ ఎన్నికైనట్లు వివరించారు
హనుమకొండ అసోసియేషన్ లో :- హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ లో మొత్తం 867 మంది ఓటర్లు ఉండగా 7503 మంది పోలింగ్లో పాల్గొన్నారు అని ఎన్నికల అధికారి కె మహేష్ బాబు రవీందర్రావు తెలిపారు అధ్యక్షుడిగా పి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా కె రవి ఉపాధ్యక్షుడిగా డిహెచ్ సిహెచ్ రమేష్ స్పోర్ట్స్ కల్చరల్ జాయింట్ సెక్రటరీగా సి మల్లేష్ లైబ్రరీ జాయింట్ సెక్రటరీగా కే వెంకటేష్ కోశాధికారిగా సిహెచ్ సాంబశివరావు కార్య సభ్యులుగా బి శివకుమార్ యాదవ్ డి సునీల్ కుమార్ పి కమలాకర్ సిహెచ్ నిఖిల్ కుమార్ ఎన్నికైనట్లు వివరించారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆర్ సి పురం

శేరిలింగంపల్లి, సాక్ష్యం: సైబరాబాద్ కమిషనరేట్ రామచంద్రపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలు ఉల్లంఘించిన వారి తాటతీస్తున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ రెడ్డి. పోలీసు స్టేషన్ పరిధిలో నిత్యం తనిఖీలు నిర్వహిస్తు నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటున్న పోలీసులు .రామచంద్రాపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్లో తనిఖీలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 23 మందిని పట్టుకున్నారు.



మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఎవరూ మద్యం తాగి వాహనాలను నడపవద్దని, దీని వల్ల అమాయకులకు హాని జరుగుతుందని ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. ట్రాఫిక్ నిబందనలు ఉల్లంఘించడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఉల్లఘించిన వారిపై కఠిన%శీ%గా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

# పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

### ఇప్ప చెట్లను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది
### అంగన్వాడి ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తాం: మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 12(సాక్ష్యం న్యూస్): అంగన్వాడి సెంటర్లలో చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పోషణ పక్షం కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం ములుగు మండలం రాయిని గూడెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రం, కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి కార్యక్రమాన్ని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ అటవీ ప్రాంతాలలోని ఇప్పపువ్వు చెట్లను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇప్పపువ్వుతో చేసిన లడ్డు తిన్న ప్రతి ఒక్కరికి రక్తం పెరుగుతుందని, ఇలాంటి వ్యాధులు దరిశోకమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో విప్ప పువ్వులు సేకరిస్తున్న గుత్తి కోయ మహిళలు ఇప్పప్పు లడ్లను చేసి పంపిణీ చేయడం అర్శించదగ్గ విషయమని, ఇటీవల రాష్ట్ర గవర్నర్ జిత్తు దేవ్ వర్మ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో పసుపు, కారం తయారు చేయడంలో ఆదివాసి మహిళలు నిమగ్నమయ్యారని అదే తరహాలో పలుచోట్ల నాణ్యత లోపించకుండా పలు రకాల వస్తువులను తయారు చేయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న టీచర్లు చిన్నపిల్లలను తమ పిల్లలుగా భావించి మంచి ఆహారం అందజేయాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారి వేతనాలు పెంచడమే కాకుండా పదవీ విరమణ చేసే సమయంలో ఇచ్చే డబ్బులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరో వారం రోజులలోగా 14 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు కల్తీ లేని ఆహారం తీసుకొని ఆరోగ్యకరంగా ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ మహిళలకు ఆశ వర్కర్లు ఆరోగ్యం పట్లతీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి తెలుపాలని అన్నారు. ఆశ వర్కర్లు గ్రామాలలో ప్రతి ఇంటికి తిరిగి గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి అందవలసిన పోషక పదార్థాలను అందించడంలో శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు మెనూ ప్రకారం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆశా వర్కర్లు కృషి చేయాలని అన్నారు. అనంతరం వికలాంగులకు చెక్కులు పంపిణీ,తల్లిని తండ్రిని కోల్పోయిన పిల్లల పోషణ చూసేవారికి చెక్కులను, వికలాంగులకు సైకిళ్లను, కార్యక్రమంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు, చిన్నపిల్లలకు భోజనం తినిపించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, గ్రామ మహిళలు వికలాంగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు









## తిండిలో తేడా వద్దనే సన్న బియ్యం పంపిణీ

### ప్రతి ఒక్కరు సన్న బియ్యం తీసుకోవాలి: మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 12(సాక్ష్యం న్యూస్) ధనికుడు పేదవాడు ఒకే రకమైన బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం తాడ్వాయి మండలం మండల తోగు గుత్తి కోయగూడెంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు రవి చందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి గుత్తి గూడెం లో పాఠశాలలో పిల్లలు, గుత్తి కోయ ప్రజలతో కలిసి సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని భుజించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలందరికీ సన్నం బియ్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రానున్న రోజులలో రేషన్ కార్డు లేని నిరుపేదలందరికీ నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున రెండు లక్షల 57 వేల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఆదివాసి గుడాలలో ఏజెన్సీ గ్రామాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ అర్హులైన వారందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.
అనంతరం మండల తోగు గూడెం వాసులతో కలిసి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ , గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మాజీ ప్రజా ప్రతినిధులు భోజనం చేశారు.





## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 12 ,(సాక్ష్యం న్యూస్ ), భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని మణుగూరు మాలమహానాడు నాయకులు పిలుపునిచ్చారు .శనివారం వారి ఆధ్వర్యంలోమున్నూరు కాపు సంఘ నాయకులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల మహానాడు ఆధ్వర్యంలో



ఈనెల 14వ తేదీన భారతదేశ వ్యాప్తంగా జరుగు ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ కూడలిలో జరుగు కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘ నాయకులను వారి కార్యాలయానికి వెళ్లి ఆహ్వానిం చడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మాల మహానాడు అధ్యక్షులు వేర్పుల నరేష్, ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు దాసరి వెంకట్ , వేర్పుల సురేష్, మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ కార్యదర్శి గాండ్ల సురేష్, మణుగూరు పిఏసిఎస్ డైరెక్టర్ మామిడిపల్లి సీతారాములు, దాచేపల్లి శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, పులిశెట్టి బాబు, కాట్రగడ్డ రామకృష్ణ , తదితరులు , పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం చెల్లిస్తాం

### ఇండ్ల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం: మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 12(సాక్ష్యం న్యూస్) వడగళ్ల వాన అకాల వర్షం కారణంగా పలు రకాల పంటలను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క )అన్నారు. శనివారం గోవిందరావుపేట మండలం దుంపలగూడెం గ్రామంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో రైతులు, వర్ష బాధిత కుటుంబాలతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల పలు మండలాల్లో అకాల వర్షం కారణంగా నోటి కాడికి వచ్చిన పంట దెబ్బ తినడం బాధాకరమని, ఇదే సందర్భంలో పలు రకాల ఇండ్లు కూలిపోవడం జరిగిందని అన్నారు. వర్షం అనంతరం జిల్లా యంత్రాంగం నష్టపోయిన పంట వివరాలు సేకరణ, కూలిపోయిన ఇండ్ల వివరాల సేకరణలో నిమగ్నమైందని పూర్తి వివరాల సేకరణ అనంతరం నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు, బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడానికే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ నుండి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా వంట సామాగ్రి తో పాటు 2 వేల 5 వందల రూపాయల నగదు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## పిల్లలకు పోషకాహారం అందించాలి

### విజయ కుమారి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 12 ,(సాక్ష్యం న్యూస్ ), బాలింతలు రెండు సంవత్సరాలు చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని అంగన్వాడి ఉపాధ్యాయురాలు పోడెం విజయ కుమారి అన్నారు.శనివారం మణుగూరు మండలం సంతోష్ నగర్ గ్రామంలో ఐదవరోజు పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఆమె బాలింతలు తల్లు లతో మాట్లాడుతూ పోషక ఆహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీలు , బాలింతలు 7 నెలల నుండి 24 నెలల వచ్చే వరకు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించడం వలన పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు పెరుగుతారనీ సూచించారు. గర్భిణీ సమయంలో 12 గ్రాములు బ్లడ్ ఉండాలని అప్పుడే సహజ ప్రసవం జరుగుతుందని తెలిపారు. కౌమార బాలికలు సంరక్షణ గురించి వివరించారు. పిల్లలకు పరిశుభ్రత గురించి డెమో స్టేషన్ చేసి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఇమ్మడి చంద్రకళ, ఏఎన్ఎం చంద్రకుమారి, వీరమాత ,వెంకటరమణ, గీత, కవిత, మౌనిక, రుక్మిణి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు ,పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేత

కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం)
కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఉన్న శ్రీ వరవర రంగనాయక స్వామి జాతర మహోత్సవం సందర్భంగా రంగనాయక



స్వామి కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. వీటిలో మొదటి బహుమతి జంగం మౌనిక, రెండవ బహుమతి పూరం శెట్టి లత, మూడవ బహుమతి బండారి త్రివేణి, నాలుగో బహుమతి సోమవరపు రాజేశ్వరి, 5వ బహుమతి కంపసాటి మానస లకు దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, గ్రామ పెద్దల సమక్షంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపసాటి నాగరాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సత్వరమే తెల్లకార్డులు ఇవ్వాలి

సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్



కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం)
సత్వరమే తెల్లకార్డులు ఇవ్వాలని పట్టణంలోని లక్ష్మీపురంకు చెందిన సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ శనివారం ప్రభుత్వాన్ని కోరారు. ఎంతో కాలంగా పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని, తెల్లబియ్యం ఇస్తున్న నేపథ్యంలో పేదలకు కార్డులు ఇచ్చి సన్నబియ్యం తీసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే దృష్టి పెట్టాలని కోరారు.

## మాలమహానాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా దానియేలు

కోదాడ ఏప్రిల్ 12 (సాక్ష్యం)
మాలమహానాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా నల్లబండగూడెంకు చెందిన దానియేలును శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర గౌరవ



అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీమళ్ళ నర్సింహారావులు హాజరై దానియేలుకు నియామక పత్రాన్ని అందజేశారు. నాయకులు సాలె రామారావు, శీలం స్వరూప పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలో అల్పాహారం పంపిణీ

కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం)
వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో శనివారం కోదాడ వాస్తవ్యులు మైలవరపు రామారావు, కళావతి ల 40 వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనగల రాధాక్రిష్ణ మానసిక వికలాంగుల అనాథ




ఆశ్రమంలోని పిల్లలకు, స్టాఫ్ కి అల్పాహారం పంపిణీ చేయటం జరిగింది. అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ పెండ్లి రోజును అనాథ పిల్లల మధ్య చేసుకోవటం అభినందనీయం అని, ఇలాంటి వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ రామారావు, కళావతి లకు అభినందనలు తెలియజేసారు. వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, కార్యదర్శి పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిస్ట్రిక్ట్ ఇంచార్జి చల్లా లక్ష్మీనరసయ్య, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఇమ్మడి సతీష్ బాబు, పాల్గొన్నారు.

## వరవర రంగనాయక గ్రంథాలయానికి సరస్వతి దేవి గ్లాస్ ఫోటో బహూకరణ

కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం)
శనివారం ఉదయం 10 గంటలకు వరవర రంగనాయక స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా ధాత పాపిశెట్టి అచ్చాయమ్మ జ్ఞాపకార్థం వారి మనువడు,మనవరాలు, సంపటం రాంప్రసాద్, సంపటం



మాధవి లత, గ్రంథాలయానికి సరస్వతి దేవి గ్లాస్ ఫోటోను, బహుకరించారు.గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లుకు అందజేశారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి, పొట్టా విజయకిరణ్ కుమార్ మాజీ సర్పంచ్, పాపిశెట్టి సత్యం, సంపటం శ్యాం ప్రసాద్, పోశం ఏడుకొండలు మార్గం రామచంద్రయ్య గారు, సంపటం రామారావు, మేడె కృష్ణ, పుట్టపాక పిచ్చయ్య, శివంగుల రాంబాబు,గుండు సాలయ్య, యామ ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను విడతల వారిగా అమలు చేస్తున్నాం

### పేదల అభిప్రాయం మేరకే పలు పథకాల అమలు

### 33 కోట్ల రూపాయలతో చేపట్టిన రోడ్ల పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు

### మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి
ఏప్రిల్ 12(సాక్ష్యం న్యూస్)
ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ



ఇచ్చిన హామీ మేరకు తాను ములుగు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు చేస్తున్నామని, రాష్ట్రంలోని పేద ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా ప్రభుత్వం పలు పథకాలనుప్రవేశపెడుతున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి మండలంలోని జంగాలపల్లి గ్రామం నుండి జగ్గన్న గూడెం గ్రామం వరకు 33 కోట్ల రూపాయలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రాయిని గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అనేక సంవత్సరాలుగా లోతట్టు ఏజెన్సీ గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం కల్పించాలని పాలకులకు మొరపెట్టుకున్నప్పటికీ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, గ్రామాలలో రోడ్లు పనులే కాకుండా జంగాలపల్లి గ్రామం నుండి జగ్గనగూడెం గ్రామం వరకు చేపట్టిన ప్రధాన రోడ్డు పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. జగ్గన్నగూడెం గ్రామం వద్ద గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో లోవల్ బ్రిడ్జి నిర్మించింది అని అయినప్పటికీ ఏజెన్సీ గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి ఐదు కోట్ల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలు రెండు పంటలు పండించుకోవడానికి కాల్వల ద్వారా గోదావరి జలాలను తరలించడం జరుగుతుందని, లక్నవరం సరస్సులో నిత్యం నీరు నిల్వ ఉండే విధంగా స్టోరీ చేయడం జరుగుతుందని వివరించారు. ఏజెన్సీ గ్రామాలలోని ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారం లోగా చేపట్టడం జరుగుతుందని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెనుకబడిన ప్రజల కలలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు పోతున్నానని, రానున్న రోజులలో ములుగు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మార్వో విజయ భాస్కర్, పంచాయతీరాజ్ ఇ, ఇ, అజయ్ కుమార్, ఆయా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## భారీగా నిషేదిత గంజాయిని పట్టుకున్న పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి
,ఏప్రిల్ 12 ,(సాక్ష్యం న్యూస్ )
జిల్లాలో భారీగా నిషేధిత గంజాయిని పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్ , ఎస్సై విజయ ,సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శేషగిరినగర్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో యు పి 82ఏ టి 9894 అను నంబరు గల లారీని ఆపి తనిఖీ చేయగా అందులో 727.360 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగిందనీ తెలిపారు
దీని విలువ సుమారుగా రూ .3,63,68,000 విలువ గల గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకొన్నారు.లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విదారణ చేపట్టారు. శివమ్ గుప్తా, (40 ), రియల్ ఎస్టేట్ వ్యాపారి, రూరల్ ఆఫ్. జగదీష్పుర, భోదిలా పోలీస్ స్టేషన్, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ అను వ్యక్తి పట్టుబడిన లారీ డ్రైవర్ భూరి సింగ్ సన్నాఫ్. డాక్ సింగ్, (38), నాగుల బుద్ధ గ్రామం, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ మరియు రవి కుమార్, సన్నా ఫ్. కమల్ సింగ్, (33), భోగిపురం గ్రామం, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ అను ఇద్దరు వ్యక్తులకు 08.04.2025 నగదును ఇచ్చి ఏ ఎస్ఆర్ జిల్లా, చింతూరు మండలంలోని తులసిపాక గ్రామ ఆటవీ ప్రాంతంలో నిషేదిత గంజాయిని లోడ్ చేసుకొని రావాల్సిందిగా చెప్పి పంపినాడు. 10.04.2025 తేదీన వీరిరువురు తులసిపాక చేరుకుని అక్కడ ఏడుగురి వద్ద నుండి 727.360 కేజీల గంజాయిని లారీ క్యాబిన్ కు , ట్రక్ నకు మధ్య భాగంలో ఎవరికీ కనపడకుండా ఒక చాంబర్ లాగా తయారు చేసి




అందులో అమర్చుకుని తిరిగి భద్రాచలం, ఖమ్మం, హైదరాబాద్ మీదుగా ఆగ్రాకు నిషేధిత గంజాయిని తరలిస్తుండగా కొత్తగూడెం వన్ టౌన్ సిసిఎస్ పోలీసులు వీరిని పట్టుకొన్నారు ఇట్టి నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన, కొనుగోలు చేసిన వ్యక్తులు రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి రవాణాకు ఉపయోగించిన లారీను ,మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.పట్టుబడిన ఇద్దరు వ్యక్తుల వివరాలు ఏ 1 భూరి సింగ్ సన్నాఫ్ డాక్ సింగ్, (38), నాగుల బుద్ధ గ్రామం, మల్ పురా పోలీస్ స్టేషన్, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ ఏ 2 రవి కుమార్, సన్నాఫ్. కమల్ సింగ్,( 33), భోగపురం గ్రామం, షాగంగా పోలీస్ స్టేషన్, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్, కొనుగోలు చేసిన వ్యక్తి ఏ 3, శివమ్ గుప్తా, జగదీష్పుర, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్,అమ్మిన వ్యక్తుల వివరాలు తెలిపారు.ఏ 4 కొర్రా సీతా రాములు, ఏ 5 వంతాల విశ్వనాద్, ఏ 6 వంతాల బాబూరావు , ఏ 7 కిలో చిన్నారావు, ఏ 8 కిలో సాయి బాబు, ఏ 9 కిలోశంకర్ రావు, ఏ 10 బెద్రి,పట్టుబడిన ఇద్దరూ వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టు నకు తరలించడం జరిగిందన్నారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కొత్తగూడెం వన్ టౌన్ సీఐ కరుణాకర్, ఎస్సై విజయ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సి బ్బందిని, ప్రత్యేకంగా అభినందించారు.

## వనజీవి రామయ్యకి భారతరత్న అవార్డు ఇవ్వాలి

### ప్రపంచ పర్యావరణ సంస్థ డిమాండ్

హైదరాబాద్(సాక్ష్యం):
ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో వృక్షాలనే తల్లిగా వృక్షాలకు బిడ్డగా జీవించాడు ఈ ప్రభుత్వాలు ఇప్పటివరకు ఏ ముఖ్యంగా విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు వనజీవై మన మధ్యలో జీవిస్తారు వారి జీవిత



హైదరాబాద్ నగరంలో ఉన్న యూసఫ్ గూడాలో ఉన్న %వీవీజజ% టాలెంట్ హై స్కూల్లో స్కూల్ కరస్పాండెంట్ మరియు గ్రేటర్ హైదరాబాద్ ప్రైవేట్ రికగ్నేషన్ కరస్పాండెంట్ స్కూల్స్ అసోసియేషన్ చైర్మన్ తమ్మినేని సత్యనారాయణ అధ్యక్షతన పద్మశ్రీ వనజీవి రామయ్య గారి సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర గారు మాట్లాడుతూ జీవితాంతం పర్యావరణాన్ని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అంతర్జాతీయ స్థాయి పర్యావరణవేత్త వనజీవి రామయ్య గారి జీవితంలో మొత్తం నిస్వార్థంగా ప్రకృతి పరిరక్షణ కోసం అంకితం చేసిన ధన్యజీవి ఎన్నో బాధలు ఎన్నో దాడులు తట్టుకొని ఒక్కరూ చేయలేని విధంగా కోటి మొక్కలు పైగా నాటి జీవితం మొత్తం వివిధ వృక్షజాతులను జంతు జాతులను సంరక్షించడం కోసం తన జీవితాన్ని అంకితం చేశారు కాబట్టి వారికి రాజకీయాల అతీతంగా అందరం ఘనంగా నివాళు లర్పించాలి వన జీవి రామయ్య గారికి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. వెంటనే భారత ప్రభుత్వం వారికి భారతరత్న అవార్డు ప్రకటించి వారిని గౌరవించాలి భవిష్యత్తు తరాలకు వారి పేరు మీద ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యులు బిఎస్పి పార్టీ తెలంగాణ సెంట్రల్ కోఆర్డినేటర్ దయానంద రావు గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ భూమి ఉన్నంతవరకు ఈ నెల ఉన్నంతవరకు వనజీవి రామయ్య గారు సజీవంగా జీవిస్తారు చరిత్రను పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యార్థులు అందరికీ గుర్తుండే విధంగా పాఠ్యాంశాన్ని అన్ని భాషలలో బోధించాలి వారి కాంస్య విగ్రహం ట్యాంక్ బండమీద ఏర్పాటు చేయాలి వాడి మీద మరిన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పెద్ద మొత్తంలో వనజీవి రామయ్య గారికి భారతరత్న అవార్డు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు ప్రధాన కార్యదర్శి నిఖిల్ కోశాధికారి రిజ్వాన్, సహాయ కార్యదర్శి రాజేష్, రామకృష్ణ, స్కూల్ క్యాంపస్ ఇన్చార్జి మేడం మాలతి గారు ,గణేష్ ,లక్ష్మణ్, లక్ష్మి ,నజీమున్నీసా, మోహన్, నాజం ,బాబురావు నితిన్, తదితరులు పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు.

## మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలో అల్పాహారం పంపిణీ

కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం)
వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో శనివారం కోదాడ వాస్తవ్యులు మైలవరపు రామారావు, కళావతి ల 40 వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనగల




రాధాక్రిష్ణ మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలోని పిల్లలకు, స్టాఫ్ కి అల్పాహారం పంపిణీ చేయటం జరిగింది. అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ పెండ్లి రోజును అనాథ పిల్లల మధ్య చేసుకోవటం అభినందనీయం అని, ఇలాంటి వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ రామారావు, కళావతి లకు అభినందనలు తెలియజేసారు. వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, కార్యదర్శి పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిస్ట్రిక్ట్ ఇంచార్జి చల్లా లక్ష్మీనరసయ్య, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఇమ్మడి సతీష్ బాబు, పాల్గొన్నారు.

## మాలమహానాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా దానియేలు

కోదాడ ఏప్రిల్ 12 (సాక్ష్యం)
మాలమహానాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా నల్లబండగూడెంకు చెందిన దానియేలును శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు



మేకల కోటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీమళ్ళ నర్సింహారావులు హాజరై దానియేలుకు నియామక పత్రాన్ని అందజేశారు. నాయకులు సాలె రామారావు, శీలం స్వరూప పాల్గొన్నారు.

## వరవర రంగనాయక గ్రంథాలయానికి సరస్వతి దేవి గ్లాస్ ఫోటో బహూకరణ

కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం)
శనివారం ఉదయం 10 గంటలకు వరవర రంగనాయక స్వామి



కళ్యాణోత్సవం సందర్భంగా ధాత పాపిశెట్టి అచ్చాయమ్మ జ్ఞాపకార్థం వారి మనువడు,మనవరాలు, సంపటం రాంప్రసాద్, సంపటం మాధవి లత, గ్రంథాలయానికి సరస్వతి దేవి గ్లాస్ ఫోటోను, బహుకరించారు.గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లుకు అందజేశారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి, పొట్టా విజయకిరణ్ కుమార్ మాజీ సర్పంచ్, పాపిశెట్టి సత్యం, సంపటం శ్యాం ప్రసాద్, పోశం ఏడుకొండలు మార్గం రామచంద్రయ్య గారు, సంపటం రామారావు, మేడె కృష్ణ, పుట్టపాక పిచ్చయ్య, శివంగుల రాంబాబు,గుండు సాలయ్య, యామ ఆదినారాయణ పాల్గొన్నారు.

## సత్వరమే తెల్లకార్డులు ఇవ్వాలి

సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్



కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం)
సత్వరమే తెల్లకార్డులు ఇవ్వాలని పట్టణంలోని లక్ష్మీపురంకు చెందిన సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ శనివారం ప్రభుత్వాన్ని కోరారు. ఎంతో కాలంగా పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని, తెల్లబియ్యం ఇస్తున్న నేపథ్యంలో పేదలకు కార్డులు ఇచ్చి సన్నబియ్యం తీసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే దృష్టి పెట్టాలని కోరారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేత

కోదాడ ఏప్రిల్ 11 (సాక్ష్యం)
కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఉన్న శ్రీ వరవర రంగనాయక స్వామి జాతర మహోత్సవం సందర్భంగా రంగనాయక స్వామి కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. వీటిలో మొదటి బహుమతి జంగం మౌనిక, రెండవ బహుమతి పూరం శెట్టి లత, మూడవ బహుమతి బండారి త్రివేణి, నాలుగో బహుమతి సోమవరపు రాజేశ్వరి, 5వ బహుమతి కంపసాటి మానస లకు దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, గ్రామ పెద్దల సమక్షంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపసాటి నాగరాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

- ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు
- గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి
- కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత
- రాజకీయాల్లో భాషను జాగ్రత్తగా వాడాలి
- తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య

తిరుపతి,ఏప్రిల్12(సాక్ష్యం): జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలసి ఎన్నికలు జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే రాజకీయనేతలు సంయమనంతో మాట్లాడాలని, నిందలు, అసభ్య పదజాలం ఉపయోగించే సంస్కృతి మంచిది కాదన్నారు. గత ఎన్నికలలో బూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు అంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీలో అభివృద్ధి, సిద్ధాంతాలు, సమస్యలపై చర్చల కంటే నేతల బూతులు ఎక్కువయ్యాయి.. అసెంబ్లీలో బట్టలు చించుకుని కొట్టుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో బూతులు తిట్టించి కొందరు రాక్షసానందం పొందారన్న ఆయన.. నువ్వే నా.. మేం అంతే అంటూ మరికొద్దిమంది బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు.. ప్రజలు అందరూ ఆ నేతల బూతులు వినలేక.. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడించారు.. బూతులు కంటే పోలింగ్ భూత్ గొప్పది.. బలమైనది అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. భాషను జాగ్రత్తగా వాడాలి అని వెంకయ్య నాయుడు సూచించారు.. ఇక, ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం... చదువు, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలి.. కానీ, ఉచితపథకాల వల్ల నష్టం తప్ప లాభం ఉండదు అన్నారు.. మరోవైపు, ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల సమయం ఆదా, ఖర్చు ఆదా అవుతుందన్నారు.. ఎన్నికల ఖర్చు వేలకోట్లుకు చేరింది.. నేను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ప్రజలు విరాళంగా కొంత డబ్బులు ఇచ్చారు.. నేను రూపాయల జేబులో నుండి తీయలేదు.. ఒక్క రూపాయి జేబులో వేసుకోలేదని గుర్తుచేసుకున్నారు.. రాజకీయాల్లో కులం, ధనం, మతం లేకుండా చేయాలి.. కానీ, కులం, డబ్బులు, క్రిమినల్స్‌కి ఇప్పుడున్న పార్టీలు ప్రధాన్యత ఇస్తున్నాయన్నారు. ఇది విపరీత పరిణామాలకు దారితీస్తోందని గుర్తించాలని అన్నారు.



# పాస్టర్ ప్రవీణ్ మృతిలో అనుమానాల్లేవు

## అతను ప్రమాదంలోనే మరణించాడు
## ప్రయాణం మధ్యలో తరచూ మద్యం సేవించాడు
## వివరాలు వెల్లడించిన ఐజి అశోక్ కుమార్

రాజమండ్రి,ఏప్రిల్12(సాక్ష్యం): పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టి అసలు విషయాలు గుర్తించామని, అతను కేవలం రోడ్డు ప్రమాదంలోనే మరణించాడని నిర్ధారణ అయ్యిందని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రాజమహేంద్రవరంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఆయన హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం దుకాణాలకు వెళ్లారు. దారిలో ఆయనకు 3 సార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని వివరించారు. కీసర టోల్‌ప్లాజా వద్ద ఆయన అదుపుతప్పి కింద పడిపోయారు. సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారు. రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ పరిస్థితిని ఆటో డ్రైవర్ చూశారు. ట్రాఫిక్ ఎస్సై సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారు. కండిషన్ బాగోలేదు, వెళ్లవద్దని చెప్పినా ఆయన వినలేదు. హెడ్‌లైట్ పగిలిపోవడంతో రైట్‌సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారు. ఏలూరులో ఆయన మద్యం కొనుగోలు చేశారు. మద్యం దుకాణానికి వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయి ఉంది. కొంతమూరు పైవంతెనపై కూడా ఆయన వేగంగా వెళ్లారు. ప్రమాదం జరిగిన స్థలంలో బుల్లెట్ వాహనం రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆయన బుల్లెట్‌ను ఏ వాహనం కూడా ఢీకొనలేదు. బైక్‌కు, పక్కన వెళ్తున్న కారుకు చాలా గ్యాప్ ఉంది. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. కంకర రాళ్లు ఉన్నాయి. బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్‌పై పడిందని ఫోరెన్సిక్ నివేదిక చెప్పింది. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్‌గేర్‌లో ఉంది. ఇతర వాహనాలను ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ కేసుపై ఐజీ అశోక్ కుమార్, ఎస్పీ నర్సింహా కిషోర్‌లు శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పాస్టర్ పగడాల ప్రవీణ్ గతనెల 24వ తేదీన మృతిచెందారని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఈ కేసు దర్యాప్తు చేశామని చెప్పారు. 26వ తేదీన డాక్టర్లు పోస్టుమార్టం చేశారని అన్నారు. హైదరాబాద్ ఫోరెన్సిక్స్ ల్యాబోరేటరీకి పంపామని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ హైదరాబాద్ నుంచి బయలుదేరి రాజమండ్రి వచ్చే వరకు సీసీ ఫుటేజ్ సేకరించామని అన్నారు. ఆయన ఫోన్‌లో మాట్లాడిన వారందరినీ విచారణ చేశామన్నారు. ప్రవీణ్ ఫోన్ పే చేసిన వివరాలు సేకరించామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులను విచారణ చేశామని తెలిపారు. ప్రవీణ్ దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టాం. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించాం. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదు. సోషల్ మీడియాలో మాట్లాడిన వారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు చెప్పారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే. ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారు. ఆయన శరీరంలో మద్యం ఆనవాళ్లు ఉన్నాయని ఎఫ్ఎస్ఎల్ నివేదిక చెప్పిందని ఐజి వివరించారు.



# అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

## 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏనాడూ పట్టించకోలేదు
## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

విజయవాడ,ఏప్రిల్12(సాక్ష్యం): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను గౌరవించింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే అని పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాష్ట్రస్థాయి కార్యాచరణ సమావేశానికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో విపక్షాలు మా పట్ల దుష్ప్రచారం చేశాయి. అంబేద్కర్‌ను గౌరవించింది బీజేపీ మాత్రమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు.
106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయి. నరేంద్ర మోదీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే. డీకే శివకుమార్ ముస్లిం మైనారిటీ-లకు 4??? అదనపు రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చేస్తాం అన్నారు. శివకుమార్‌కు రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం ఇదేనా.. మీకోసం మార్చేస్తారా?' అని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి వేడుకలు రేపటి నుంచి 25వ తేదీ వరకూ జరపాలని నిర్ణయం తీసుకున్నాం. అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామాలకూ తీసుకెళ్లాలని నిర్ణయించారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారనే కాంగ్రెస్ దుష్ప్రచారం వల్ల వచ్చిన అనుమానాలు లేకుండా చేయడానికే ఈ వేడుకలు. అంబేద్కర్‌ను ఓడించాలని నెహ్రూ అప్పట్లో ఆదేశించారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు-పొడిచింది. మోదీ దేశ అభువృద్ధి కోసం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్టీ అధికారం కోసం ఏనాడూ బీజేపీ రాజ్యాంగ సవరణలు చేయలేదు. మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నది బీజేపీ. ఎన్డీఏ ప్రభుత్వ కృషిని గురించి ప్రజలకు తెలిసేలా చేయడం, అంబేద్కర్ స్ఫూర్తి తెలిపేలా చేయడం మా ధ్యేయం' అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.



# ఎపిలో ఇంటర్ ఫలితాలు విడుదల

- ప్రథమంలో 70..ద్వితీయలో 83శాతం ఉత్తీర్ణత
- ఫస్టియర్‌లో 85శాతం..సెకండియర్‌లో 93శాతంతో కృష్ణ ఫస్ట్
- 71శాతంతో ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయి
- సోషల్ మీడియా వేదికగా మంత్రి లోకేశ్ ఫలితాలు విడుదల



అమరావతి,ఏప్రిల్12(సాక్ష్యం): ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది నమోదైందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని కొనియాడారు. ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు అగ్రస్థానం దక్కింది. రెండో ఏడాది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. తొలి ఏడాది ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు చివరి స్థానం వచ్చింది. రెండో ఏడాది ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లా ఆఖరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి రిలీజ్ అయ్యాయి. ఈ పరీక్షల్లో పదేళ్లలో కంటే అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఏపీ ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి అత్యధికంగా పాస్ పర్సంటేజ్ నమోదు అవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ప్రతీఏడు లాగే ఈ ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయిగా నిలిచింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 64 శాతం ఉత్తీర్ణత పొందారు. అలాగే ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 81 శాతంతో బాలికలు ఉత్తీర్ణత పొందగా.. బాలురు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా.. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డు కీలక సమాచారం ఇచ్చింది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై ఇంటర్ బోర్డు అధికారులు ముఖ్య ప్రకటన చేశారు. మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగనుంది. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు సప్లెమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు తెలిపింది. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా.. సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరుతున్నారు.

# నిడదవోలులో వైసిపికి షాక్

## జనసేన వశమైన మున్సిపాలిటీ

కాకినాడ,ఏప్రిల్12(సాక్ష్యం): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీ జనసేన కైవసం చేసుకుంది. మున్సిపాలిటీలో 28 మంది కౌన్సిలర్లు ఉండగా.. ఇందులో 27 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఒక తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ ఉండేవారు. అయితే, జనసేన పార్టీకి ఒక్క కౌన్సిలర్ కూడా లేకపోయినా మున్సిపాలిటీ జనసేన పార్టీ ఖాతాలోకి చేరింది. గత నెల 20వ తేదీన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు 17 మంది సంతకాలతో ఛైర్మన్ ఆదినారాయణపై కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీ-సు ఇచ్చారు. అయితే, ఆ నోటీ-సు ఇచ్చినవారిలో ముగ్గురు కౌన్సిలర్లు జనసేన పార్టీలో చేరడంతో అవిశ్వాస తీర్మానానికి ఇచ్చిన నోటీ-సును జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తిరస్కరించారు. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన వశమైంది.. జనసేన పార్టీలో చేరిన 14 మంది కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి కందుల దుర్గేష్.. పార్టీ సిద్ధాంతాలు, డిప్యూటీ- సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయలకు ఆకర్షితులై.. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ తో కలిపి 14 మంది కౌన్సిలర్లు పార్టీలో చేరారని తెలిపారు. వీరందరి సహకారంతో నిడదవోలు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు మంత్రి కందుల దుర్గేష్. అయితే, నిడదవోలు కూడా జనసేన ఖాతాలోకి వెళ్లిపోవడంతో.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలినట్టు అయ్యింది..

# టిటిడి గోశాలపై దుష్ప్రచారం

## మాజీ ఛైర్మన్ భూమనపై మండిపడ్డ మంత్రి ఆనం

కడప,ఏప్రిల్12(సాక్ష్యం): టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్వీ గోశాలలో గోవులు మృతిచెందాయంటూ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫైర్ అయ్యారు.. కడపలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తిరుమలలో అన్ని పూజా కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయి... ఆగమ శాస్త్రము ప్రకారం అన్ని పూజా కార్యక్రమాలు చేపడుతున్నాం.. గోశాలలో కొన్ని ఆవులు చనిపోయాయని చేస్తున్న ప్రచారం గోబెల్స్ ప్రచారం మాత్రమేనని స్పష్టం చేశారు.. గోవుల విలువ తెలియని వ్యక్తులు ఈ ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోవును తల్లిగా భావిస్తారు... తల్లి లాంటి గోవుల పరిస్థితిని సీఎం, డిప్యూటీ- సీఎం ప్రతిరోజు పరిశీలిస్తున్నారు.. టీటీడీ గోశాలలో 230 మంది పరిచారకులు పనిచేస్తున్నారు... గోశాలలో అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. గోవులు వయసు పైబడి, అనారోగ్యంతో చనిపోయే ఘటనలను భూతద్దంలో చూపిస్తున్నారన్నారు మంత్రి ఆనం.. టీ-టీ-డీని, ప్రభుత్వాన్ని విమర్శించడమే వారు పనిగా పెట్టు-కున్నారని.. ఇది వారి అజ్ఞానానికే నిదర్శనం.. తల్లి గురించి మాట్లాడుతున్నారు మీరు.. మీకు మీ నాయకుడికి తల్లి గురించి తెలుసా? ఈ కొడుకుకు నేను ఎందుకు తల్లిగా ఉన్నానని బాధపడిన పరిస్థితి ఉంది కదా? అని ప్రశ్నించారు. అమ్మ అన్న పదానికి అర్థం తెలియని వ్యక్తి మీ నాయకుడు... టీ-టీ-డీలో ఎంత అవినీతిని మూట కట్టకున్నారో మీకు తెలుసా...? అని నిలదీశారు.. సనాతన ధర్మం గురించి, హిందూ ధర్మం గురించి నీ కుటు-ంబంలో నువ్వు అమలు చేస్తున్నావా..? అంటూ భూమన కరుణాకర్ రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విరుచుకు పడ్డారు..

# మతాల మధ్యచిచ్చు పెట్టే కుట్రలు

## గోవుల మృతి అంటూ భూమన నాటకాలు
## మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి,ఏప్రిల్12(సాక్ష్యం): కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఏపీ ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. తన పత్రికలో తప్పుడు కథనాలు ప్రసారం చేయిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవులు, ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి, తిరుమలలో గోవుల మృతి అంశాలను వాడుకుంటున్నారని మంత్రి కొల్లు మండిపడ్డారు.అందులో భాగంగానే టీటిడి ప్రతిష్టను దిగజార్చేందుకు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పన్నాగాలు పన్నుతున్నారని మంత్రి కొల్లు ఆరోపించారు. 100 గోవులు మృతిచెందాయంటూ ఎస్వీ గోశాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అన్యమతాన్ని అనుసరిస్తూ నాస్థికుడిగా చెప్పుకునే కరుణాకర్ రెడ్డి.. టిటిడీపై చేయని కుట్రలు లేవని మంత్రి కొల్లు నిప్పులు చెరిగారు. తాళిబొట్ల కుంభకోణం, ప్లాస్మా టీవీల కుంభకోణం, డాలర్ల మాయంతోపాటు అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూమన నిధులు సైతం దారి మళ్లించారని ఆరోపించారు. ఛైర్మన్‌గా తిరుమలలో బస్ టికెట్లపై అన్యమత ప్రకటనలు రాయించిన ఘన చరిత్ర భూమనదని భగ్గుమన్నారు. తిరుమల ఏడు కొండలను ఐదు కొండలుగా మార్చే కుట్రలు సైతం చేసి స్వామివారి ప్రతిష్టను దిగజార్చాలని కుతంత్రాలు పన్నారని ధ్వజమెత్తారు. అదే విధంగా నేడు మరోసారి గోవుల మృతి పేరుతో నాటకం ఆడుతున్నారని ఆగ్రహించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఓ మతానికి అంటగట్టి రాజకీయ లబ్ధిపొందాలని వైసీపీ చూసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ముస్లింలను సైతం రెచ్చగొట్టాలని చూశారని ధ్వజమెత్తారు. వక్ఫ్ బిల్లుపై పార్లమెంట్‌లో ద్వంద్వ వైకరి చూపి ముస్లింలను వైసీపీ మోసం చేయాలని చూసిందని మంత్రి కొల్లు దుయ్యబట్టారు. ఉద్దేశపూర్వకంగా మతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్న వైసీపీ నేతలపై పోలీసులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి, సాక్షిపై ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాలో ఫిర్యాదు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# సిట్టింగ్ జడ్జితో పిఆర్‌సి వేయాలి

## గవర్నర్‌ను కోరిన ఉద్యోగుల సంఘం

అమరావతి,ఏప్రిల్12(సాక్ష్యం): గత వైకాపా ప్రభుత్వం ఉద్యోగులను వేధించిందని ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.ఆర్. సూర్యనారాయణ అన్నారు. ఈ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగులకు రూ.25 వేల కోట్ల బకాయిలు అందాల్సి ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.6,200 కోట్లు- చెల్లించిందని చెప్పారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. విశ్రాంత ఐఏఎస్‌తో కూడిన పీఆర్‌సీ వద్దు. సిట్టింగ్ జడ్జి లేదా ముగ్గురు సభ్యులతో పీఆర్‌సీ సంఘం వేయాలన్నారు. పీఆర్‌సీ ఇచ్చేంత వరకు ఐఆర్ ప్రకటించాలి. కనీసం ఒక్క డీఏ అయినా ప్రకటించాలి. సీపీఎస్ అంశంపై ఓ స్పష్టత ఇవ్వాలని గవర్నర్‌ను కోరారు.

# టిటిడి గోశాలపై దుష్ప్రచారం తగదు

## భూమన వ్యాఖ్యలకు మంత్రినారాయణ ఖండన

అమరావతి,ఏప్రిల్12(సాక్ష్యం): తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఎస్వీ గోశాలలో ఆవుల మరణాలపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయలబ్ధి కోసం ఇలాంటి ఆరోపణలు నీచమని అన్నారు. తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం చేయడం ద్వారా మత విద్వేషాలను రెచ్చగొట్టి అలజడి సృష్టించేందుకు కుట్ర చేస్తున్నారని ఆక్షేపించారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తూ టిటిడి ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. తితిదే గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను చూసుకుంటున్నారని చెప్పారు. గోవుల బాగోగులను తితిదే పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు గోశాలలో అధునాతన సదుపాయాలు కల్పించినట్లు నారాయణ తెలిపారు. వాటికి సకాలంలో దాణా తదితరాలు అందుతున్నాయని, వైద్యులు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. కారీ భూమన తమ హయాంలో ఏమైనా జరిగివుంటే ఇప్పుడు చెబుతున్నారేమో అని మంత్రి అన్నారు.

# డిస్కంలకు నిధుల విడుదలకు ప్రభుత్వం ఆమోదం

అమరావతి,ఏప్రిల్12(సాక్ష్యం): డిస్కంలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది .. డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ నిధులు విడుదల చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ విడుదలకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. మూడు ప్రాంతాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.4,470 కోట్లు- విడుదల ద్వారా వినియోగదారులకు బదలాయిస్తున్న టారిఫ్ సబ్సిడీ భరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్ నిర్ణయం తీసుకుంది.. 2025-26 ఏడాది తొలి త్రైమాసికానికి నిధులు విడుదలకు పాలనా అనుమతి మంజూరు చేసింది.. ప్రజలపై టారిఫ్ ల భారం పడకుండా సబ్సిడీ మొత్తం బదలాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. డిస్కంల ఖాతాల్లో మొత్తం జమ చేయాలని పవర్ కోఆర్డినేషన్ కమిటీ-కి ఆదేశాలు వెళ్లాయి.. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు..

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

చిలుకూరు,ఏప్రిల్ 12,
భారతీయ జనతా పార్టీ 45వ, ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే 2028 ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో గ్రామాలకు వెళ్లి బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగవీటి శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, కొండ శ్రీను, ముక్క ఎల్లయ్య, రాంబాబు, వెంకటి, సుదర్శన్, చారి, సతీష్, మహేష్, విద్యాసాగర్, మనీ,నవీన్, పాల్గొన్నారు.

## గుడుంబా బట్టీలపై పోలీసుల దాడులు

### 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

### 10 లీటర్ల గుడుంబా స్వాధీనం

### తయారీదారుడు గాడిచర్ల నారాయణపై కేసు నమోదు

ఏటూరు నాగారం ఏప్రిల్ 12(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ముదిరాజ్ కాలనీలో






ఓ ఇంట్లో గుడుంభా తయారు చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై తాజుద్దిన్ తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గుడుంభా తయారు చేస్తున్న బట్టీని, 400 లీటర్ల పానకాన్ని ద్వంసం చేశారు. 10 లీటర్ల గుడుంభా స్వాదీనం చేసుకుని గాడిచర్ల నారాయణ అనే గుడుంభా తయారీ దారుడి పై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్సై తాజుద్దిన్ తో పాటు గన్ మెన్ గోపీ పాల్గోన్నారు.

## పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయం

### అందించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

### కాకులమర్రి లక్ష్మణ్ బాబు

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 12(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు నిరుపేద కుటుంబానికి చెందిన ఎరకట్ల కృష్ణ గారి కుమార్తె ఎరకట్ల



రాజేశ్వరి పెళ్లి కుదరడం జరిగింది కానీ ఎరకట్ల కృష్ణ నిరుపేద కుటుంబం అని గ్రామ పెద్దలు లక్ష్మణ్ బాబు గారికి తెలుపగా వారి వంతు గా. 10.000 రూపాయలు ఏటూర్ నాగారం బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా గారి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి తాడూరి రఘు, బాస పుల్లయ్య, కాకులమర్రి భాస్కర్ బాబు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, మెరుగు వెంకటేశ్వర్లు, కాళ్ల రామకృష్ణ, ఎ స్ కె ఖలీల్, ఎండి ముస్తఫా, బట్టు రమేష్, ముత్తయ్య, దేపాక శ్రీరాములు, పర్వతాల ఎల్లయ్య, కొమురయ్య, కటుకూరి రాఖీ, భాస రవి, శ్రీను, పాలకుర్తి ప్రేమ్ , మంతెన సతీష్, మంతిని అన్వేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## హనుమాన్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జన్వాడే సంగప్ప

నారాయణఖేడ్ ఏప్రిల్ 12(సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని శ్రీ సత్యనారాయణ స్వామి మందిరం వద్ద ఆంజనేయ స్వామి మందిరంలో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జన్వాడే సంగప్ప పాల్గొని స్వామివారి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డిస్టిక్ ప్రెసిడెంట్ రాజు గౌడ్ నాయకులు పట్లోళ్ల సగుణాకర్,సాయిలు, భూత్ ఏజెంట్ కృష్ణ ముదిరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### ఆలయాలకు పొట్టెత్తిన భక్తులు .. సామూహిక సత్యనారాయణ వ్రతాలు

### పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం ఏప్రిల్ 12: అంజనీ తనయుడు చిరంజీవి హనుమాన్





జయంతిని శనివారం ఉమ్మడి జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలు జనంతో నిండిపోయాయి.పౌర్ణమి కలిసి రావడంతో మారుతి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.చైత్ర శుద్ధ పౌర్ణమి ఆంజనేయ జయంతిని పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణం లోని పలు ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసి సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు.కొందరు తమలపాకులతో పూజలు నిర్వహించారు.అదేవిధంగా మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అప్పన్న పల్లి,అంబా భవాని దేవాలయ ప్రాంగణంలో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గుండా మనోహర్, బాండేకర్ విశ్వనాథ్, విజయ్ కుమార్ పరాంకర్, లక్ష్మీనారాయణ పతంగి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అంజనీ పుత్రుడి శోభాయాత్ర

- భారీగా తరలివచ్చిన యువకులు
- జై హనుమాన్ నామస్మరణతో మారుమోగిన వీదులు
- అడుగడుగునా పోలీసు బందోబస్తు
- శోభాయాత్రలో పూజలు చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ నాయకులు, అధికారులు
- ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం ఏప్రిల్ 12:
లోక రక్షకుడు శ్రీరాముని బంటు అంజనీ



తనయుడు చిరంజీవి హనుమాన్ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది.
ఈ శోభాయాత్రలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ శోభాయత్రలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, జిల్లా ఉ న్నతాధికారులు ప్రత్యేక పూజలు చేశారు.శోభాయాత్రలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అడుగడుగున గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ యాత్రలో యువకులు, విద్యార్థులు, కళాకారుల నృత్యాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.భజరంగీ భలీ జయంతి





పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కాషాయం, పసుపు రంగు దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.సాయంత్రం నుంచి రాత్రి 9 గంటల వరకు జై బోలో శ్రీరాం..జై హనుమాన్ నామస్మరణతో వీధులన్నీ మారుమోగాయి.శోభాయాత్రలో భజన, కోలాటంలో ఆలపించిన కీర్తనలు స్తోత్రాలు ప్రజలను ఆకర్షించాయి.ఈ కార్యక్రమం వీక్షించడానికి పట్టణ ప్రజలు భారీగా తరలివచ్చారు.స్వామికి పూజలు సేవా కార్యక్రమాలు నిర్వహించి అనుగ్రహం పొందారు.

# 14 వరకు రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ ప్రతినిధి, సాక్ష్యం, ఏప్రిల్12:
రాజీవ్ యువ వికాసం పథకం కింద నిరుద్యోగులైన ఎస్సీ ,ఎస్టీ,బి సి, మైనార్టీ ,ఈబీసీ యువత స్వయం ఉపాధి పొందేందుకు దరఖాస్తులను సమర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14న చివరి తేదీగా నిర్ణయించిందని, కావున ఏప్రిల్ 14 లోగా తమ దరఖాస్తులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులను సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటన లో తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకం పథకం కింద వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల వయస్సు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని, వ్యవసాయేతర పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు 21 నుండి 55 సంవత్సరాల వరకు వయస్సున్నవారు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో 1,50,000 వార్షిక ఆదాయం, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో 2



లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారు ఈ పథకానికి అర్హులని వెల్లడించారు. ఈ పథకం కింద యూనిట్ పరిమితి 50 వేల నుండి 4 లక్షల వరకు ఉందని,50 వేల యూనిట్ కు దరఖాస్తు చేసుకున్న వారికి 100% సబ్సిడీ వస్తుందని, 50వేల ఒక రూపాయి నుండి లక్ష రూపాయల వరకు 90% సబ్సిడీ ఉ ఒంటుందని, 10% బ్యాంకు రుణం ఉ ఒంటుందని, లక్ష 1 రూపాయి నుండి 2 లక్షల రూపాయల వరకు 80% సబ్సిడీ, 20% బ్యాంకు రుణం ఉంటుందని, రెండు లక్షల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు యూనిట్లకు 70 శాతం సబ్సిడీ ,30% బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు.
చిన్ననీటిపారుదల పథకాలకు 100% సబ్సిడీ ఉంటుందని ,అత్యంత దుర్బల సమూహాలకు లక్ష రూపాయలవరకు 90% సబ్సిడీ వస్తుందని ఆమె వెల్లడించారు. అభ్యర్థులు దరఖాస్తు తో పాటు, ఆయా యూనిట్లకు సంబంధించి ఆధార్ కార్డు ,రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పట్టాదారు పాస్ బుక్, సదరం ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్బల సమూహాలైతే అలాంటి దృవపత్రం జత చేయాల్సి ఉంటుందని తెలిపారు.

## చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ ఏప్రిల్ 12( సాక్ష్యం న్యూస్ ):
భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ ఈనెల 27 వ తేదీన వరంగల్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్



ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న చలో వరంగల్ పోస్టర్ ను నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ కౌన్సిలర్లు అభిషేక్ షత్కార్, విట్టల్, మాజి ఎంపిటిసి ముజామిల్, మాజీ కౌన్సిలర్లు లాయక్, గోపాల్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు మచ్చేందర్, అబ్బ పటేల్, ప్రసాద్, శేఖర్,సంజీవ్ తదితరులు ఉన్నారు.

## హరిజవాడలో గతం నుండి కొనసాగుతున్న అమ్మవారు ఉత్సవాలు

సాక్ష్యం న్యూస్, సదాశివపేట:
సంగారెడ్డి జిల్లాసదాశివపేట తలో హరిజనవాడలో గత%శీ% నుండి కొనసాగుతున్న అమ్మవారి కళ్యాణోత్సవం వాడకట్టు దళిత సోదరులు







సోదరీమణులు కలిసి ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఉన్నారు వారి వాడకట్టులో ఉన్న ప్రజానీకాలమంతా కూడా బాగుండాలని చెప్పి వేడుక పూజా కార్యక్రమాలు అదేవిధంగా అన్నదాన కార్యక్రమం సహపంక్తి భోజనాలు ఒగ్గు కళాకారులు శివసత్తులు గొల్ల బిళ్ళ వారు మధ్యాహ్న భోజనంతో కార్యక్రమం కొనసాగినది ఇట ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది తోట చంద్రశేఖర్ పటేల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రఘు స్వామి రాజు స్వామి వాడకట్టున కంది కమలమ్మ మహిళలు కార్యకర్తలు కంది రవి కంది లతా తదితరులు పాల్గొన్నారు.

## గోగువారిగూడెం లో సన్న బియ్యం లబ్ధి దారుని ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన కాంగ్రెస్ నాయకులు

సాక్ష్యం న్యూస్ / ఏప్రిల్ 12 మిర్యాలగూడ :
తెలంగాణ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మిర్యాలగూడ మండలం గోగువారి గూడెం లో సన్నబియ్యం లబ్ధిదారు దైద మురళీమోహన్ యశోద ఇంటిలో సహపంక్తి భోజనం చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# దళిత వాడలో భోజనం చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్, ఏప్రిల్ 12(సాక్ష్యం న్యూస్ ):
రాష్ట్రంలోని ప్రతి నిరుపేదలకు సన్న బియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో



ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన నేపథ్యంలో సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలోని ఒక దళిత కుటుంబంలోని సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి సహపంక్తి భోజనం



చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారి కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని సన్నబియ్యం ఎలా ఉ న్నాయంటూ రుచిగా ఉన్నాయా లేదా అని కుటుంబ సభ్యుడు కిష్టయ్య ని అడిగి తెలుసుకున్నారు. దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు అసలు వాటిని తీసుకునేందుకు ఆసక్తి చూపే వాళ్ళం కాదని చెప్పిన కిష్టయ్య ఇప్పుడు సన్న బియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉ



పయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు మా పేదల కష్టాలు తెలిసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కిష్టయ్య ఎమ్మెల్యే ని కొనియాడారు 200 యూనిట్ వరకు ఉ చితంగా కరెంట్ రూపాయలు 500 కి గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందుతున్నాయా అని సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే వారి నుంచి ఆరా తీశారు. కిష్టయ్య గారు నివసించే ఇంటినీ ఎమ్మెల్యే పరిశీలించి కృష్ణయ్య కుటుంబంలో సభ్యులు ఎక్కువగా ఉ ఒడటంతో వారి కి ఇంట్లో ఇబ్బంది కలుగుతుందని కిష్టయ్య కి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇంటిని ఇప్పిస్తామని ఎమ్మెల్యే కిష్టయ్య కుటుంబానికి హామీ ఇవ్వడం జరిగింది అనంతరం కడ్పల్ గ్రామంలో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మనీష్ పాటిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,యాదవ రెడ్డి మాజీ సర్పంచ్ ,మరియు దళిత సోదరులు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ ఏప్రిల్ 12( సాక్ష్యం న్యూస్ ):
నారాయణఖే మున్సిపల్ పట్టణ పరిధిలోని ఆంధ్రాబ్యాంక్ దగ్గర ఉన్న శ్రీ కల్పన ఆంజనేయ మందిరంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ





ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదం తీసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారు స్వామివారి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాలను భక్తులకు అందించడం జరిగింది అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే ని సన్మానించి వారిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాట మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద కౌన్సిలర్, అనంతంసేట్,నర్సింలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనంతసాగర్ కోనేటి రాయుడు మందిరంలో వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లాలో అనంతసాగర్ కోనేటి రాయుడు మందిరంలో వైభవంగా





వెంకటేశ్వర స్వామివారికి కళ్యాణం వెండి కిరీటాన్ని బహుకరించిన వెంకటేశం కొండాపూర్: వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అనంతసాగలోని కోనేటి రాయుడు మందిరంలో రమనీయంగా అశేష భక్తజన సందోహం మధ్య కళ్యాణ మహోత్సవం జరిగింది. శనివారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ కోనేటి రాయుని మందిరంలో వేద పండితుల మంత్రచారాల మధ్య హనుమాన్ జయంతి ఉత్సవాలను, వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడికి నూతనంగా దాదాపు కిలో వెండితో చేసిన కిరీటాన్ని బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు తూర్పు వెంకటేశం వెండి కిరీటాన్ని బహుకరించారు. ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరచూ స్వామివారి కళ్యాణన్ని తిలకించి పులకించి పోయారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రవిశంకర్, రాజ కీయ నాయకులు ఇంద్రారెడ్డి, ప్రభాకర్, జనార్ధన్ వేమారెడ్డి, భూపాల్ గౌడ్, అనిల్ కుమార్, రఘునాథ్ రెడ్డి, కిరణ్, సంగమేశ్వర్ గౌడ్, హనుమాన్ మాలదారులు దామోదర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మొన్న పడ్డ అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి ముల్లంగి వరి టమాటా రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. సిపిఐ

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సదాశివపేట మొన్న మండల పరిధిలో పడ్డ అకాల వర్షాలకు ముఖ్యంగా మామిడి టమాట వరి ముల్లంగి లాంటి పంటలు చాలా దెబ్బతిన్నాయినీ వాటికి ఎకరానికి 25. వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని రైతు సంఘం మహిళా కార్యదర్శి తుమ్మపుడి బజ్జమ్మ రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం లో. పై విదంగా అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక నష్టాల్లో ఉన్న రైతన్నకి మోన్నపడ్డ అకాల వర్షం రైతు నెత్తిన పిడుగు పడినట్లు అయింది. రైతులు పెట్టిన పెట్టుబడిదాకా నానా ఇబ్బందులు పడతున్నారు రైతులకు అకాల వర్షం పుణ్యమా అని మరింత ఇబ్బందుల గురిగావాసి వస్తుంది రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ డిమాండ్ చేసేది ఏమనగా అకాల వర్షాల కారణంగా మండల పరిధిలో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 200 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఇంకా ఈ కార్యక్రమంలో యాకూబ్ అలీ ఉమేష్ నాయక్ .పూలమ్మ .తస్లీమ్ .లక్ష్మీ .బి పాషా బేగం తదితరులు పాల్గొన్నారు



# మహనీయులు మనందరికీ మార్గదర్శకులు

సాక్ష్యం న్యూస్, సదాశివపేట:
సంగారెడ్డి జిల్లాలోతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు ఎన్సిసి ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాలలో భాగంగా మహాత్మ జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి జగదీశ్వర్ తెలిపినారు. బాబు జగజీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయులు తమ జీవితంలో అనేక కష్టనష్టాలను అనుభవించి శ్రీ విద్యా వ్యాప్తికి, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు నిరంతరము కృషి చేశారని, భారత జాతిలో విజ్ఞాన దీపాలను వెలిగించారని, అటువంటి మహనీయుల ఆదర్శాలను పాటిస్తూ భవిష్యత్తు తరాలకు అందించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపినారు. అణగారిన వర్గాల అభివృద్ధికి కృషిచేసి శ్రీ విద్యతోనే సామాజిక ప్రగతి సాధ్యం అవుతుందని భావించి, అనేక పాఠశాలలను స్త్రీలకై స్థాపించి శ్రీ విద్యావ్యక్తికి కృషిచేసిన సంఘసంస్కర్త, మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలిపినారు. జ్యోతిరావు పూలే సత్యశోధకు సమాజం స్థాపించి అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, దిగువ కులాల హక్కుల కొరకు నిరంతరము పోరాడిన మహనీయులని తెలిపినారు. అదేవిధంగా సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని దార పోసిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ విజ్ఞాన వేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపినారు. అందుకే ఇతని జన్మదినాన్ని మనము సమానత్వ దినంగా జరుపుకుంటామన్నారు. ఇతడు అంటరానితనం, సామాజిక న్యాయం, సమానత్వం మరియు మానవ హక్కుల కొరకు, స్త్రీ జనోదరణ, నిమ్న వర్గాల హక్కుల కోసం నిరంతరము పోరాడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపినారు. ఈ మహనీయుల ఆదర్శాలను పాటిస్తూవారి అడుగుజాడలలో నడుస్తూసమాజ అభివృద్ధికి తోడ్పడాలని, అదేవిధంగా భవిష్యత్తు తరాలకు వీరి

వ్యక్తులను మనము స్మరించుకుంటూ ముందుకు సాగవలసిన అవసరం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదర్శమని వారి ఆశయాలను సాధించుటకు మనందరం కృషి చేయాలని, సమాజ అభివృద్ధిలో మనము



ఆదర్శాలను అందించే బాధ్యత మన అందరిపై ఉందని ఈ మహనీయులు మన భారత జాతికి ప్రపంచములో గుర్తింపు తెచ్చినటువంటి వ్యక్తులని, అటువంటి అధ్యాపకులు దేవేందర్ మరియు అరుణ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూరావు పూలే మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లు మనందరికీ భాగస్వామ్యము కావాలని తెలిపినారు. ఈ తకార్యక్రమంలో అధ్యాపకులు దేవేందర్, అరుణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే... రాజ్యాంగం మనల్ని కాపాడుతుంది

## ఏప్రిల్ 14న అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి
## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది
## మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగాం జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారి అధ్యక్షతన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు, జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ లకావత్ ధన్వంతి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ... జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14వ తేదీ ఉదయం 9గంటలకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల విధులలో జాతీయ జెండా, మహాత్మా గాంధీ చిత్ర పటం, అంబేద్కర్ చిత్ర పటంతో కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని పాదయాత్ర చేయాలని సూచించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో అంబేద్కర్, బాపు చిత్ర పటాలకు నివాళులు అర్పించాలని




తెలిపారు. అనంతరం గ్రామాల నుండి మండల కేంద్రాలకు చేరుకొని సుమారు 1000మందితో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన జెండాలు, కరపత్రాలు, బాపు, అంబేద్కర్ చిత్ర పటాలు ఇతర సామాగ్రిలను రేపు మధ్యాహ్నం కల్లా గ్రామాలకు చేరుకోవాలని ఈ బాధ్యత మండల పార్టీ అధ్యక్షులదేనని స్పష్టం చేశారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం గొప్ప నినాదామని అన్నారు. దేశానికి అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకువచ్చిన బాపు ను మర్చిపోతున్నారని, దేశంలో ప్రస్తుతం గాడ్సేల పాలన సాగుతోందని ఇది దేశానికి చాలా ప్రమాదామని తెలిపారు. బాపు గురించి, ఆయన ఔన్నత్యం గురించి భావితరాలకు తెలపాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. అలాగే దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి మన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారని ఆయనను అన్ని దేశాలు ప్రపంచ మేధావిగా అభివర్ణింస్తుంటే బీజేపీ వాళ్ళు దాన్ని అంగీకరించడం లేదని ఆరోపించారు. ఎందుకంటే వాళ్లకు కులం అడ్డువస్తుందని అందుకే వాళ్ళు జిర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. అంబేద్కర్ గారు రాజ్యాంగం ద్వారా అందించిన హక్కులు, రిజర్వేషన్లు కల్పించకపోతే దేశం ఏనాడో చీలిపోయేదని తెలిపారు. రాజ్యాంగం పైన దాడి జరుగుతోందని, రాజ్యాంగంలో మార్పులు చేయాలని, రాజ్యాంగాన్ని మొత్తమే మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇది చాలా ప్రమాదమని రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం మనందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతీ ఒక కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో కలసి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొద్దు నిద్రలో అధికారులు.. నిర్లక్ష్య వైఖరితో కాంట్రాక్టర్

## లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 సాక్ష్యం న్యూస్:



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల అనేపురం రెవెన్యూ గ్రామ పరిధి లో వెంకట్ తండా పంచాయతీ నడీ బొడ్డు నుండి నీలికుర్తి రెవెన్యూర్ గ్రామ పంచాయతీ లో ఉన్న పరకాలజాల తండా ను కలిపే రోడ్డు విస్తరణ పనులు గత సంవత్సరం మొదలు కాగా ఇప్పటి వరకు కేవలం కంకర పోయడం జరిగింది అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు కానీ సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి వలన ఇటు పొలాలకు వెళ్ళే ఆదివాసి గిరిజన లంబాడీ రైతులు , వారి పశువులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నాయి, మొన్నటి యాసంగి పోలాల దున్నినపుడు సదరు ఎడ్ల బాధలు వర్ణనాతీతం అని తెలియ చేసారు దీనిని పరిశీలించాల్సిన అధికారులు మొద్దు నిద్రలో ఉంటే సదరు కాంట్రాక్టర్ నిమ్మకు నీరెత్తినట్లు బకాసుర నిద్రలో జారుకున్నారు అని ఎద్దేవ చేశారు. అతి త్వరలో ఈ రోడ్ విస్తరణ పని పూర్తి చేయాలి అని లేని యడల వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి మీద రాస్తా రోకో చేసి నిరసన తెలుపుతాము అని తెలియ చేసారు . ఈ కార్య క్రమం లో తండా నాయకులు రాము నాయక్, లచ్చ నాయక్, లింగ నాయక్ సురా నాయక్ , మహిళలు కాంతమ్మ తదితరులు పాల్గొనారు.

## ఎర్త్ ఫౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ రిలీజ్ చేసిన జనగామ సీఐ దామోదర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లాలో సే నో టు డ్రగ్స్ బెట్టింగ్ నినాదంతో యువత చెడు మార్గంలో వెళ్లకూడదని ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ని జనగామ సిఐ దామోదర్ రెడ్డి శనివారం రోజున స్థానిక




పోలీస్స్టేషన్లోఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జనగామ యువత బెట్టింగ్ యాప్ లో అనవసరంగా డబ్బులు పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, కాలి సమయాన్ని శారీరక, మానసిక ఎదుగుదలకు ఉపయోగపడే క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, స్కిల్స్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు నరేష్, రాధికతదితరులుపాల్గొన్నారు..

# సదాశివపేట పట్టణంలో అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర వేడుకలు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని అంగరంగా వైభవంగా హనుమాన్ జయంతి శోభయాత్ర వేడుకలు సీత రామా సమేత రూపాన్ని గుండెలలో దాచుకున్న వాడు మహా జ్ఞాని మహా బలశాలి సూర్య తేజస్య రూపం సకల పిడ పిశాచ విమోచకుడు అపర రామా భక్తుడు జండా పై కపిరాజు విజయానికి ప్రతీ రూపం శ్రీ అంజనీ పుత్రుడు వీర హనుమంతుని జన్మ దీనం సందర్భంగా ప్రజలకు కార్యకర్తలకు సమస్త హిందూ బంధువులందరికీ శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం పౌర్ణమి కావడంతో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం నుండి స్వామివారికి చందన అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి మరియు మధ్యాహ్నం డోలారోహణ (తొట్టెల) తదుపరి తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం స్వీకరించారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఎక్కడ శ్రీరాముడు కొలువై ఉంటాడు ఎక్కడ శ్రీరామ శ్రీరామ నామం వినిపిస్తుందో అక్కడ అనుమంతుడు ప్రత్యక్షమై ఉంటాడు ఆయనను మించిన భక్తుడు లేడంటూ శ్రీరామచంద్రుడు ఆప్యాయంగా అలింగణం చేసుకున్న భాగ్య శాలి హనుమంతుడు అని పేర్కొన్నారు అదేవిధంగా రామాయణానికి ఓ నిండు ధనాన్ని తీసుకువచ్చాడు సుగ్రీవుడుతో కదలిక తీసుకు వచ్చి అతని సైన్యాన్ని ముందుకు నడిపించడంలో నూ లంకలో ఉన్న సీతమ్మ ఆచూకీ తెలుసుకోవడంలో నూ వారది నిర్మించడంలోనూ యుద్ధ రంగాన లక్ష్మణుడు మూర్చ పోయినప్పుడు సంజీవిని పర్వతాన్ని పెకలించి తీసుకో రావడంలోనూ హనుమంతుడు కీలకమైన పాత్రను పోషించాడు అందుకే అనుమంతుడు లేని రామాయణాన్ని అస్సలు ఊహించలేం అని తెలియజేశారు అనంతరం ఆలయం నుండి ప్రారంభమై శ్రీ రామ కళామందిరం వరకు ఊరేగింపుగా బయలుదేరింది ఈ కార్యక్రమంలో హిందూ మరియు భక్తులు పాల్గొని విజయవంతం చేశారు







## నూతన బోర్ మోటార్ ను బహుకరించిన అపర భగీరథుడు !

**తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.!!**

సాక్ష్యం న్యూస్, శివంపేట.

శివంపేట్ మండల కేంద్రంలోని గత కొన్ని నెలలుగా 2,7.8.9.వార్డుల ప్రజల కు నీటి సమస్య ఉందందున జట్ పంపు కొత్త బోరు మోటర్ నుబిగించిన ప్రముఖ





సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 15000.వేలు విలువచేసే నూతన బోరు మోటర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మి నరసయ్య వార్డు సభ్యులు బిజిలిపురం కృష్ణ, బాసంపల్లి పొచగౌడ్,వంజరి కొండల్, బాసంపల్లి రామాగౌడ్ దొడ్ల అశోక్, వరగంటి రమేష్ గుప్త,కమలయ్య గారి మల్లేష్,కమలయ్య గారి అర్జున్ కమలయ్య గారి కృష్ణ, పూస బలరాం గౌడిగూడెపు నర్సింలు,ఖదిర్, లష్కర్ గొండ స్వామి వజ్జ వెంకటేష్ పుల్లయ్య గారి నాగరాజ్,భలేష్,కమలయ్య గారి ఆంజనేయులు, గౌడిగూడెపు ఆంజనేయులు, దర్జా కొండల్, దర్జా శోభన్, కమలయ్య గారిశ్రీకాంత్, కమలయ్య గారి దిలీప్,కమలయ్య గారిఅరవింద్, వార్డు ప్రజలు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడికి ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్ !!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.

నిరుపేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి అని నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు,శివ్వంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా స్వగృహంలో శనివారం నాడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని నిరంతరం రైతుల, బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని వారు అన్నారు,శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 23 మంది కి 10,13,000 రూపాయల చెక్కులను అందజేశామని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,రవి నాయక్,భవన గారి శ్రీనివాస్,వారాల గణేష్,బిజిలిపురం సత్తయ్య,బిస్కుంది అంజయ్య, మధు, రాజు,నాగేందర్,మండల మాజికో ఆప్షన్ మెంబర్ దావూద్ భాయ్,పోతారం మహేందర్,రవి యాదవ్,అల్లిపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్,పెద్ద గొట్టుముక్కల గ్రామ శాఖ అధ్యక్షులు హనుమంతు రెడ్డి,ఎతీశ్యం,హరి గౌడ్,కమలయ్య గారి వెంకటేష్,దేనబోయిన కృష్ణ,లస్కర్ ఆంజనేయులు,బాసంపల్లి ప్రభులింగం గౌడ్,షేక్ అలీ,తిరుపతి రాథోడ్,ఈసారపు రాజు గౌడ్,అరుణ్,మహేష్,సోను,వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సిపిఆర్ చేసి వ్యక్తి ప్రాణం కాపాడిన పోలీసులను అభినందించిన కాంగ్రెస్ నాయకులు!

**ప్రోత్సాహం అందించిన నవీన్ గుప్తా, ఎస్సై మధుకర్ రెడ్డి !!**

సాక్ష్యం న్యూస్, శివంపేట.



శివంపేట మండలం దేవమ్మ గూడెం తాండ కు చెందిన లుంసావత్ రాజు ఆత్మహత్యకు ప్రయత్నించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న టైంలో సమయానికి హాజరై అతనికి సిపిఆర్ చేసి ప్రాణాపాయం నుంచి రక్షించిన శివంపేట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ మహేందర్ మరియు విష్ణువర్ధన్ గార్లను అభినందించి శాలువాతో సన్మానించిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి మరియు పులిమామిడి నవీన్ గుప్తా, ఎస్సై మధుకర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. కానిస్టేబుల్ మహేందర్ విష్ణువర్ధన్ లకు నవీన్ గుప్తా 5000 రూపాయలు ఎస్ఐ మధుకర్ రెడ్డి 1000 రూపాయలు ప్రోత్సహం అందజేశారు .ఈ కార్యక్రమంలో శివంపేట సబ్ ఇన్స్పెక్టర్ మధుకర్ రెడ్డి,ఏ ఎస్ ఐ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ దావూద్, కమలయ్య గారి వెంకటేష్, ప్రభు లింగం గౌడ్, షేక్ అలీ, ఇసు గారి అరుణ్ కుమార్, ఈసారపు రాజు గౌడ్, సరిగారి హరికృష్ణ, కమలయ్య గారి సురేష్, వర్రీ మహేష్ యాదవ్, మహమ్మద్ షబ్బీర్ పాషా, జీడిపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## అమోనియా లీక్...పలువురుకార్మికులకు అస్వస్థత

నెల్లూరు,ఏప్రిల్12(సాక్ష్యం): జిల్లాలో అమోనియా లీక్ ఘటన కలకలం సృష్టించింది. టీపీ గూడూరు మండలం అనంతపురం గ్రామంలో అమోనియా లీకైంది. వాటర్‌బేస్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్ కావడంతో.. ఊపిరాడక కార్మికులు హుటాహుటిన పరుగులు తీశారు. ఈ ఘటనలో 10 మంది కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. అనంతపురం చుట్టుపక్కల గ్రామాలకు సైతం అమోనియా గ్యాస్ భారీగా వ్యాపించింది. అమోనియా గ్యాస్ లీక్‌తో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ముందు జాగ్రత్తగా అందరూ మాస్కులు ధరించారు. జనాలు ఇళ్లలోనే ఉండి తలుపులు, కిటికీలు వేసుకున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## కుల వర్గ నిర్మూలన కోసమే తమ జీవితమంతా పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే

### రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం. హరిపిరాలలో మహాత్మ జ్యోతిబా పూలే - సావిత్రిబాయి పూలేల విగ్రహల ఆవిష్కరణ

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 12
తొర్రూరు ప్రతినిధి

కుల వర్గ నిర్మూలన కోసం తమ జీవితమంతా పోరాడిన మహనీయులు, బహుజనుల హక్కుల సాధన కోసం మహిళల అభ్యుదయానికి మహాత్మ జ్యోతిబాపూలే-సావిత్రిబాయి పూలే దంపతులు తమ జీవితాలను దార పోసిన గొప్ప సంఘసంస్కర్తలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అన్నారు. శుక్రవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా తలారి అశోక్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే - సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ఆవిష్కరణ కర్తగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శవంతమైన జీవితమని వారి ఈ దేశానికే చదువు నేర్పినటువంటి గొప్ప మహానుభావుడు ప్రతి ఒక్కరూ విద్యను ఆహారంగా తీసుకొని విద్య వలన ఎన్నో అభివృద్ధి పథంలోకి మనం పయనం చేయగలమని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా అరిపిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహల ఆవిష్కరణ





కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. అనంతరం జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు తలారి అశోక్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ అభినందించారు. ఈ సందర్భంగా తలారి అశోక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాసరావు, తొర్రూరు తహసిల్దార్ జీ. శ్రీనివాస్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బషీర్, కాంగ్రెస్ తొర్రూరు మండల అధ్యక్షులు సతీష్, నాయకులు వల్లపు నారాయణ, గద్దల వెంకటేష్, తలారి మధుసూదన్, గద్దెల ప్రవీణ్, టి అశోక్, ప్రజాసంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ అందరివాడు బహుజన కవిసమ్మేళనం

జనగామ జిల్లా బ్యూరో,
సాక్ష్యం న్యూస్, ఏప్రిల్ 12:

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, సాధిక్ ఫౌండేషన్ నిర్వహణలో అంబేద్కర్ అందరివాడు బహుజన కవిసమ్మేళనం శనివారం జనగామ స్కాలర్ గ్రామర్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. సభ సమావేశానికి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జనగామ శాఖ అధ్యక్షులు కన్నారపు శివశంకర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిలుగా సాధిక్ ఫౌండేషన్ చైర్మన్ అడ్వకేట్ సాధిక్ అలీ,ప్రముఖ గైనకాలంజిస్ట్ డాక్టర్ ప్రీతి దయాల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా కవులు వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జనగామ రచయితల సంఘం, కవులు కళాకారుల ఐక్యవేదిక, కవి హృదయం సాహిత్య వేదిక, శ్రీశ్రీ కళావేదిక సమన్వయంతో నాలుగు ఆవృతలుగా జరిగిన కవి సమ్మేళనానికి జి. కృష్ణ, పెట్లోజు సోమేశ్వరా చారి, సాంబరాజు యాదగిరి, అయిలా సోమనర్సింహా చారి, అధ్యక్షత వహించి నిర్వహించారు. ముఖ్య అతిధి సాధిక్ అలీ మాట్లాడుతూ అంబేద్కర్



అందరివాడు అని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కవిత గానం చేసిన కవులకు ఆత్మీయ సత్కారం, అంబేద్కర్ జీవిత విశేషాల పుస్తకం అందజేశారు. ఈ కవి సమ్మేళనంలో లగిశెట్టి ప్రభాకర్, కొలిపాక బాలయ్య, పానుగంటి రామమూర్తి,మసురం రాజేంద్ర ప్రసాద్, పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్ కుమార్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, చిలుమోజు సాయికిరణ్, రేణుకుంట్ల మురళి,అంకాల సోమయ్య,ఎలే సరిత, దీగోజు శ్రీలక్ష్మి, రేగోటి ఉషారాణి, రంగరాజు ప్రసాద్, గుండె కనకయ్య, నిమ్మ రాంరెడ్డి, గూటం రమేష్, నిమ్మ జయపాల్ రెడ్డి,మామిళ్ల అంజయ్య,తోలుపునూరి రామచంద్రం, మహమ్మద్ అఫ్జల్, మారోజు రాజేశ్వర్,జోగు సుదర్శన్,కన్నారపు పరుశురాములు, రాగల్ల శ్రీహరి కవిత గానం చేశారు.

## దమ్ముంటే ఆ ఎంపి ఎవరో చెప్పండి

### కెటిఆర్‌కు ఎంపి డికె అరుణ సవాల్

విజయవాడ,ఏప్రిల్12(సాక్ష్యం): సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతోంది.. మాజీ మంత్రి కేటీఆర్ ఈ వ్యవహారంలో కాంగ్రెస్, బీజేపీపై ఆరోపణలు గుప్పించారు.. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూనే.. ఓ బీజేపీ ఎంపీకి కూడా సంబంధం ఉందని కామెంట్ చేశారు.. ఈ నేపథ్యంలో కేటీఆర్‌పై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె.. కేటీఆర్ కి దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలి కదా అని సవాల్ చేశారు.. ఎవరి గురించి మాట్లాడాడో చెప్పకుండా... ఒక ఎంపీ అని గాలివార్త చెప్తే సరిపోదు కదా. అని నిలదీశారు.. దక్షిణాదిపై భారతీయ జనతా పార్టీ ఫోకస్ పెట్టింది.. తెలంగాణలో మొన్న ఎన్నికల్లో విజయవంతంగా ఎనిమిది మంది ఎంపీలు గెలిచాం... ఆంధ్రాలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారన్న డీకే అరుణ.. ఆంధ్రలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది... తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగా అధికారంలోకి రాబోతుందన్నారు.. ఏపీలో కూడా మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇద్దరూ ఒక్కటే కాబట్టి... తమిళనాడులో జరిగిన స్టాలిన్ సమావేశానికి వెళ్లారని విమర్శించారు.. తమిళనాడులో తండ్రీ కొడుకులే ఉండాలనుకుంటున్నారు కాబట్టి.. ఏదేదో కామెంట్ చేస్తున్నారు అంటూ ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు..

## రాజమండ్రి జైలుకు మాజీ ఎంపి గోరంట్ల మాధవ్

అమరావతి,ఏప్రిల్12(సాక్ష్యం): మాజీ ఎంపీ, వైసీపీ నేత గోరంట్ల మాధవ్‌ను పోలీసులు రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఉదయం 5 గంటల



20 నిమిషాల సమయంలో మాధవ్‌తో పాటు మరో ఐదుగురిని 14 రోజుల రిమాండ్ నిమిత్తం రాజమండ్రి జైలు అధికారులకు అప్పగించారు. పోలీసుల అదుపులో ఉన్న నిందితుడిపై దాడి చేయడంతో పాటు విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అడ్డుకున్న కేసులో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు గుంటూరు కోర్టు రిమాండ్ విధించింది. గోరంట్ల మాధవ్‌ను మొదట నెల్లూరు జైలుకు రిమాండ్ కోసం పంపాలని న్యాయమూర్తి ఆదేశించినప్పటికీ.. అక్కడ ఇబ్బందులు ఉన్నాయని పోలీసులు కోర్టుకు తెలిపారు. దీంతో న్యాయమూర్తి ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా పోలీసులు సంతకాలు చేసిన అనంతరం రాజమండ్రి జైలుకు తీసుకువచ్చారు.

## ఇసుక దోపిడీ కోసం గుండ్లకమ్మ గేట్లు ధ్వంసం

### వైకాపా నేతలపై మంత్రి గొట్టిపాటి సంచలన ఆరోపణలు

బాపట్ల,ఏప్రిల్12(సాక్ష్యం):
ఇసుక దోపిడీ కోసమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గుండ్లకమ్మ గేట్లను విరగొట్టారని అంటూఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సంచలన ఆరోణలు చేశారు..
అధికారంలో ఉండగా వైకాపా నేతలు అనేక అరచకాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. బల్లికురవలో ఈర్ల గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం సాగునీటి సంఘాల కమిటీ- సభ్యులతో మాట్లాడి దిశానిర్దేశర చేవారు.. ఎండాకాలం పూర్తి అయ్యేలోపు కాలువ పూడికతీత, మరమత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇక, ఈ సందర్భంగా మంత్రి గొట్టి పాటి మాట్లాడుతూ.. వ్యవసాయం సీజన్ నాటికి



పంట కాలువలు రైతులకు అందుబాటు-లో ఉండేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.. గుండ్లకమ్మ చుట్టు- పక్కల గ్రామాల ప్రజలతో పాటు- రైతాంగాన్ని కాపాడుకుంటాం అన్నారు.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక దోపిడీ కోసమే గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లను విరగొట్టారని ఆరోపించారు.
. గుండ్లకమ్మ నుంచి వైసీపీ నేతలు కోట్లాది రూపాయిల ఇసుక దోపిడీ చేశారని విమర్శించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరమత్తుల కోసం నిధులు కేటాయించింది. గుండ్లకమ్మ ప్రాజెక్టులో 3 టీ-ఎంసీల నీటిని నిల్వ చేసి 20 లక్షల చేపపిల్లలను వదిలామని వెల్లడించారు.. జలాశయం మీద ఆధారపడి జీవించే వారికి జీవనోపాధి కలిస్తున్నాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు..

## హనుమాన్ జయంతి సందర్భంగా అంజన్న సన్నిధిలో భక్తుల సందండి!!

సాక్ష్యం న్యూస్, శివంపేట.

శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి శనివారం సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు





చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీహర్ష శ్రీ చరణ్ శ్రీ వత్సవా శర్మ సిబ్బంది రామకృష్ణ. పాల్గొన్నారు.


Sri Chaitanya Educational Institutions | Infinity Learn

Press Release — AP - Intermediate 2025 - Results — 12.04.2025

AP ఇంటర్ ఫలితాల్లో

శ్రీచైతన్య స్టేట్ టాప్ మార్కులు

నేడు విడుదలైన ఇంటర్మీడియేట్ 2025 ఫలితాల్లో... జూనియర్ ఇంటర్ MPCలో 467 మార్కులతో ఇద్దరికి స్టేట్ టాప్ మార్క్, BiPC లో 437 మార్కులతో స్టేట్ ఫస్ట్ మార్క్, సీనియర్ ఇంటర్ MPC లో 992 మార్కులతో ముగ్గురికి స్టేట్ ఫస్ట్ మార్క్, BiPC లో 992 మార్కులతో స్టేట్ టాప్ మార్క్ శ్రీచైతన్య విద్యార్థులే.

జూనియర్ ఇంటర్ MPCలో 470 మార్కులకుగాను Bukke Yaswanth Naik (HT.No.2513137471) 467 స్టేట్ టాప్ మార్క్, Mundru Vinuthna (HT no 2512110155) 467 స్టేట్ టాప్ మార్కుతో పాటు, 466 ఆపైన 48 మంది, 465 ఆపైన 291 మంది, 460 ఆపైన 2628 మంది శ్రీచైతన్య విద్యార్థులే. జూనియర్ ఇంటర్ BiPCలో 440 మార్కులకు గాను Challa Lekhana (HT No : 2512124168) 437 స్టేట్ ఫస్ట్ మార్కుతో పాటు, 436 మార్కులు ఆపైన 16 మంది, 435 ఆపైన 109 మంది, 430 ఆపైన 834 మంది శ్రీచైతన్య విద్యార్థులే. సీనియర్ ఇంటర్లో 1000 మార్కులకు గాను MPCలో Kanchana Manasa (HT No : 2513213703) Gangavaram Lahari (HT no : 2513211303), Kuramadasu Sreeja (HT.No : 2504249781) 992 మార్కులతో ముగ్గురికి స్టేట్ ఫస్ట్ మార్క్.

సీనియర్ ఇంటర్ BiPCలో Shaik Afifa Tabassum (HT.no : 2513224888) 992 మార్కులతో స్టేట్ టాప్ మార్క్ సాధించింది. సీనియర్ ఇంటర్ లో 992 మార్కులు ఆపైన 4 గురు, 991 మార్కులు ఆపైన 17 మంది, 990 మార్కులు ఆపైన 45 మంది, 985 మార్కులు ఆపైన 625 మంది, 980 మార్కులు ఆపైన 1800 మంది, సీనియర్ ఇంటర్ లో 900 మార్కులు ఆపైన 24331 మంది శ్రీచైతన్య విద్యార్థులు సాధించారు.

ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ శ్రీ మాట్లాడుతూ... శ్రీచైతన్య సృష్టించిన పటిష్టమైన ప్రోగ్రాములు, సరైన ప్రణాళిక, అగ్రశ్రేణి ఆధ్యాపకుల శిక్షణతో, ఇంటర్మీడియేట్లో సబ్జెక్ట్స్ పై మా విద్యార్థులకు కాన్సెప్ట్సువల్గా పట్టు సాధించడంతో రేపు రాబోయే JEE MAIN, ADVANCED, NEETలలో అత్యధిక ర్యాంకులు మా విద్యార్థులు సాధిస్తారనే నమ్మకం ఏర్పడిందని అన్నారు. NTA విడుదల చేసిన Preliminary Key ప్రకారం IIT - JEE MAIN 2025 లో 300కి 300 మార్కులు సాధించిన విద్యార్థి శ్రీచైతన్య విద్యార్థే కావడం గమనార్హం. స్ట్రాంగ్ ఫౌండేషన్ వల్లనే ఈ ఇంటర్మీడియెట్ మార్కులు సాధ్యమయింది. దీనితో పాటు రాబోయే రిజల్ట్స్ అన్నీ శ్రీచైతన్యవే అనే నమ్మకం మాకుందని అన్నారు. అదేవిధంగా 2023వ సంవత్సరం IIT-JEE, NEET లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో నంబర్ వన్ హ్యాట్రిక్ ర్యాంకులతో శ్రీచైతన్య రికార్డ్ బ్రేక్ చేసి తమ సత్తా చాటుకున్నారని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, మా విద్యాసంస్థపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులను, దోహదపడిన ఆధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని, శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ శ్రీ బొప్పన అభినందించారు.



# విద్యార్థీ.. విజయీభవ!

**పండగలు వస్తున్నాయంటే కొత్త దుస్తులు ఎంత మామూలో.. పరీక్షలు వస్తున్నాయంటే భయం, ఒత్తిడి, ఆందోళన అంతే సర్వ సాధారణం. మార్చి వస్తున్నదంటే నూటికి తొంభై మంది విద్యార్థుల్లో బెరుకు బయల్దేరుతుంది. పరీక్ష తేదీ దగ్గర పడుతున్న కొద్దీ వణుకు. నిద్ర పట్టదు, భోజనం సహించదు, బుర్ర నిండా పిచ్చి పిచ్చి ఆలోచనలు,మనసులో ఓటమి భయం. వీటన్నిటికీ ఒకే కారణం.. పరీక్షా సమయం. ఈ ఒత్తిడిని చిత్తు చేయడం ఎలాగో తెలుసుకుంటే విద్యార్థిదే విజయం.**



పరీక్ష అనేది విద్యార్థికి ఓ పాజిటివ్ సవాల్. దాని గురించి నెగెటివ్‌గా ఆలోచిస్తే తీవ్రమైన సమస్య, కత్తి మీద సాము, ఏటికి ఎదురీదినంత కష్టం. పాజిటివ్‌గా ఆలోచిస్తే ఓ నిచ్చెన మెట్టు. చేయి పట్టుకొని ఒక్కొక్క మెట్టు ఎక్కించే మిత్రుడిలా కనిపిస్తుంది. ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి తీసుకెళ్తుంది. అందుకే పరీక్షలను పాజిటివ్‌గానే తీసుకోవాలి, పాజిటివ్‌గానే ఎదుర్కోవాలి. ఆధునిక జీవితంలోని ప్రతి కోణంలో ఏదో ఒక రూపంలో ఎంతో కొంత ఒత్తిడి ఉండే తీరుతుంది. తట్టుకోవడం నేర్చుకోవాలి, పాజిటివ్‌గా మార్చుకునే ప్రయత్నం చేయాలి. మంచి మార్కులు రావేమో అన్న నెగెటివ్ థింకింగ్‌ను, మంచి మార్కులు తెచ్చుకోగలను అనే పాజిటివ్ ఆలోచనగా మార్చాలి.

### కొంచెం ఒత్తిడి మంచిదే..

ఒత్తిడిని దెయ్యం లాగానో, భూతం లాగానో ఊహించుకోకూడదు. టీవీ ప్రకటనలో 'మరక మంచిదే' అన్నట్టు అలాగే ఒత్తిడి కూడా ఓ కోణంలో మంచిదే. విద్యార్థులు పరీక్షలు రాయటానికి, వారి సామర్థ్యాన్ని వెలికి తీయడానికి ఓ మోస్తరు ఒత్తిడి అవసరమే. దీన్ని యూ స్ట్రెస్ అంటారు. ఈ కొద్దిపాటి ఒత్తిడి కూడా లేకపోతే విద్యార్థుల్లో ప్రేరణ కలగదు. దీని మోతాదు మించితేనే సమస్య మొదలవుతుంది.

### రివిజన్ ఇలా..

చదివింది బాగా గుర్తు పెట్టుకోవాలన్నా, పరీక్షల్లో విజయం సాధించాలన్నా రివిజన్ చాలా ముఖ్యం. చాలామంది విద్యార్థులు రివిజన్ అంటే అంతకుముందు చదివిన దాన్ని మళ్లీ చదవడం అనే పొరపాటు అభిప్రాయంతో ఉంటారు. రివిజన్ అంటే అసలు అర్థం, మెదడులో అప్పటికే నిల్వ ఉన్న సమాచారాన్ని దృశ్య రూపంలో గుర్తు తెచ్చుకోవడం. ఓ క్రమపద్ధతిలో రివిజన్ చేయడం ద్వారా పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవచ్చు. మొదటి రివిజన్ గంటలోపు, రెండో రివిజన్ 24 గంటల లోపు, మూడో రివిజన్ ఒక వారం లోపు, నాలుగో రివిజన్ నెల రోజుల లోపు చేస్తే ఆ సమాచారం అంతా లాంగ్ టర్మ్ మెమరీలోకి వెళ్తుంది. రాసేటప్పుడు చక్కగా గుర్తుకొస్తుంది.

### పరీక్ష ముందు రోజు..

పరీక్షల ఒత్తిడి ఎదుర్కోవడానికి కొంత మానసిక సన్నద్ధత అవసరం. విద్యార్థికి ఏ లెక్కలో, ఫిజిక్స్, బయాలజీలో శత్రువులు కాదు. పరీక్షలంటే ఉండే భయమే అసలైన శత్రువు. కొన్ని నియమాలు పాటించడం ద్వారా ఆ భయాన్ని తరిమికొట్టొచ్చు. శారీరకంగానూ, మానసికంగాను ఉత్సాహంగా ఉండాలంటే రోజూ 10 నిమిషాల వ్యాయామం తప్పనిసరి. జాకబ్‌సన్ రిలాక్సేషన్, డీప్ బ్రీత్ ఎక్సర్‌సైజెస్, విజువలైజేషన్ మొదలైనవి ఒత్తిడిని ఎదుర్కోవడానికి ఉపకరిస్తాయి. వీటిలో ఏదో ఒకటి సాధన చేయటం మంచిది. పరీక్ష ముందురోజు ప్రశాంతంగా నిద్రపోయి శరీరాన్ని, మనసును రిలాక్స్ చేసుకోండి. రేపటి పరీక్షలు చక్కగా రాసినట్టు ఊహిస్తూ నిద్రలోకి జారుకోండి. మీ సబ్ కాన్షస్ మైండ్ మిమ్మల్ని పరీక్షకు సిద్ధం చేస్తుంది.

### పరీక్ష రోజు..

పరీక్ష సమయంలో మితాహారం మంచిది. పరీక్షకు రెండు గంటల ముందు తక్కువ మోతాదులో తేలికగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోండి.పరీక్ష హాల్లోకి వెళ్లే ముందు అరటిపండు తినండి. మెదడుకు కావాల్సిన గ్లూకోజ్ అందుతుంది. పరీక్షకు 15 నిమిషాల ముందు బబుల్ గమ్ నమలండి. దీంతో మెదడు ఉత్తేజితమవుతుంది. హాల్లోకి వెళ్లే ముందు బబుల్ గమ్ ఊసేయండి. పరీక్షా కేంద్రానికి అరగంట ముందు చేరండి. కేంద్రం మొత్తం కలియ తిరగండి. ఇలా చేయడం ద్వారా ఆ ప్రదేశం కొత్తది అనే భావన మీ మనసు నుంచి పోతుంది. ధైర్యం పెరుగుతుంది.

### పరీక్ష హాలులో..

పరీక్ష హాల్లో కూర్చున్న తర్వాత మనసు చలించకుండా స్థిరంగా ఉంచుకోండి. బొడ్డు కింది భాగంలో మీ సెంటర్ ఆఫ్ గ్రావిటీ ఉంటుంది, దానిపై అటెన్షన్ ఉంచండి. దీంతో శరీరానికి స్థిరత్వం వస్తుంది. మనసు కూడా స్థిరంగా ఉంటుంది. పరీక్ష హాలులో మీ చుట్టుపక్కల ఉన్నవారిని విచిత్ర వేషధారణలో ఊహించండి. వారి ముఖాలను ఫన్నీగా ఊహించుకోండి. మీలో మీరు నవ్వుకోండి. దీంతో మీ బాడీలో ఎండార్ఫిన్స్ రిలీజ్ అవుతాయి, మనసును తేలిక పరుస్తాయి. మెదడును చురుకుగా ఉంచుతాయి. ప్రశ్నపత్రం ఇచ్చిన వెంటనే సునిశితంగా పరిశీలించండి. ఏ సమాధానం రాయడానికి ఎంత సమయం కావాలో ముందుగానే నిర్ణయించుకోండి. రాసిన సమాధానాలు చెక్ చేసుకోడానికి పది నిమిషాలు మిగిలేటట్టుగా ప్లాన్ చేసుకోండి.

ప్రతి అరగంటకు ఓ నిమిషంపాటు విరామం తీసుకోండి. నెమ్మదిగా, బలంగా గాలి పీల్చి వదలటం ద్వారా మీ మెదడుకు ఆక్సిజన్‌ని అందించండి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మధ్య మధ్యలో కొంచెం మంచినీళ్లు తాగుతూ ఉండండి. మీ బాడీ డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది.

### పరీక్ష తర్వాత..

పరీక్ష రాసిన తర్వాత హాల్ నుంచి బయటికి వచ్చి తోటి విద్యార్థులతో చర్చించడం మంచిది కాదు. మీరు రాసిన జవాబు తప్పు అని ఎవరైనా అంటే ఆత్మవిశ్వాసం సన్నగిల్లే అవకాశం ఉంటుంది. దాని ప్రభావం మర్నాటి పరీక్షపై పడే ప్రమాదం ఉంటుంది. ఎవరితోనూ రాసిన పరీక్ష గురించి చర్చించవద్దు. అది ఏ విధంగానూ లాభం చేకూర్చదు. మరుసటి రోజు రాయాల్సిన పరీక్షపై ఫోకస్ చేయడి. ఒక సూర్య కిరణం ఏదీ సాధించలేదు. భూతద్దం వేల, లక్షల కిరణాలు ఏకం చేసి కాగితాన్ని కాల్చేయగలుగుతుంది. అదీ ఫోకస్‌కు ఉన్న శక్తి. ప్రతి విద్యార్థి అంతే ఫోకస్‌తో, తన భయాలను, అపోహలను బుగ్గి చేసి ఆత్మవిశ్వాసంతో పరీక్ష హాల్లో అడుగుపెడితే విజేతగా నిలవడం ఖాయం. విద్యార్థీ.. జయీభవ.. విజయీభవ!

## నీటితో చేసే గోరువెచ్చని పానీయాలతో బరువు తగ్గుతారా?



గోరు వెచ్చని నీటితో చేసే పలు పానీయాలు తాగితే బరువు సులభంగా తగ్గుతారని అనేక మంది భావిస్తుంటారు. అయితే, ఇది పూర్తిగా నిజంగా కాదని నిపుణులు చెబుతున్నారు. కెలొరీల ఖర్చే బరువు తగ్గేందుకు ప్రధానమైన సూత్రమని చెబుతున్నారు. ఈ మధ్యకాలంలో అనేక మంది బరువు తగ్గడం గురించి మాట్లాడుకుంటున్నారు. జీవనశైలిలో మార్పులు, డైట్‌లు వంటి వాటి గురించి చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో అనేక మంది గోరువెచ్చని నీటితో చేసే పుదీనా వాటర్, లవంగాల వాటర్ తదితరాలు అద్భుతాలు చేస్తాయని కూడా చెబుతున్నారు. మరి ఇందులో నిజమెంత అనే ప్రశ్నకు వైద్యులు సవివరమైన సమాధానమే ఇస్తున్నారు.నిపుణులు చెప్పే దాని ప్రకారం, గోరువెచ్చని నీటితో చేసే రకరకాల డ్రింక్స్‌లో కొవ్వు కరిగించే గుణాలు ఏవీ ఉండవట. అయితే, ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగితే మాత్రం జీర్ణవ్యవస్థ ప్రక్షాళన అవుతుంది. విషతుల్యాలన్నీ తొలగిపోయి మరింత ఆరోగ్యవంతంగా మారుతుంది. ఇది బరువు తగ్గాలనుకునే వారికి లాభిస్తుంది

## ఘనం.. పీవీ వనం



తీయని పండ్లు ఎన్నో ఉన్నాయి. ఆ తీయని పండ్లలో సీతాఫలానికి సాటి రాగల ఫలం మరొటి లేదు. సీతాఫలం తీపిలో రారాజు. సీతాఫల చెట్టు తెలంగాణలో అన్నిచోట్లా కనిపిస్తుంది. అత్యల్ప వర్షపాతం ఉండే భూముల్లో సీతాఫల మొక్కలు సహజంగానే పెరుగుతాయి. ఇది చిన్న వృక్షం. వర్షాకాలంలో కాయడం మొదలవుతుంది. దసరా, దీపావళి వరకు కాస్తాయి. సంవత్సరంలో మూడు నెలలు మాత్రమే సీతాఫలాలు దొరుకుతాయి. సీతాఫలం లేత ఆకుపచ్చ రంగులో బొడిపెలతో గుండ్రంగా ఉంటుంది. తెల్లని గుజ్జులో అనేక విత్తనాలుంటాయి. అత్యంత తీయనైన సీతాఫలాన్ని గింజలు మింగకుండా తినడం ఓ కళ. పీవీ వనంలో సీతాఫలం, రామ సీతాఫలం, లక్ష్మణ సీతాఫలంతోపాటు సోర్ ఫ్రూట్ అని పిలిచే ఇంకోరకం ఔషధ సీతాఫల చెట్టు కూడా ఉంది.ఓ క్యాన్సర్ రోగి కోసం తెప్పించిన సోర్‌ఫ్రూట్ గింజల్లో ఒకటి ఇక్కడ మొలిచింది. అది ఈ మధ్యే కాస్తున్నది. తొక్క ముళ్లలా ఉంది. లోపలి గింజలు కూడా సీతాఫలం గింజల్లాగే ఉన్నాయి. వాసన కూడా అలాగే ఉంది. రుచి మాత్రం తీపిలో చింతపులుపు కలిసినట్టుగా ఉంటుంది. రామసీతాఫలం తొక్క బొడిపెలుగా ఉన్నా గరుకుగా ఉండకుండా, గళ్ల గీతలు ఉంటాయి. గింజలు తక్కువగా ఉండి, రుచి అతి మధురంగా ఉంటుంది. సీతాఫల చెట్లు దేశమంతటా ప్రకృతిసిద్ధంగా పెరుగుతాయి. శ్రీకాకుళం ప్రాంతం సీతాఫలాలకు ప్రసిద్ధి. మన దేశంలో సీతాఫలాన్ని వాణిజ్య పంటగా పెంచుతున్నారు. రైతులకు ఇది లాభదాయకమైన పంట.ఈ మధ్య సీతాఫలాలతో స్వీట్లు, జెల్లీలు, ఐస్‌క్రీమ్‌లు, జామ్‌లు మార్కెట్లోకి వస్తున్నాయి.

## చిగురు కొమ్మలు కావివి చిత్రాల జీవులు!



**పువ్వుల్లో దాగున్న పక్షుల్లా, సీతాకోక ఒళ్లు నిజంగా అతిశయాలే. అంతకు ఎంత మాత్రమూ తీసిపోని అతిశయాలు ఈ జీవులు. ఎందుకంటే ఒంటి మీద లేలేత చిగుళ్లు మొలిచినట్టు, చిట్టి రెమ్మలు, తీగలూ పారినట్టు కనిపిస్తాయి ఈ ప్రాణులు. వీటిలో సంద్రంలో ఉండే సిత్రం ఒకటైతే చెట్టు కొమ్మల్లో రెమ్మల్లా కలిసిపోయేవి మరో రకం. ఎంత వింత ఇంత జీవులో అని పాడుకునేలా ఎన్నో విశేషాలుఉన్నాయి వీటిలో! తెలుసుకుందాం పదండి..**

### మగవే కంటాయి..

ఈ జీవిని చూడండి ఏదో కొమ్మలు, ఆకుల మధ్య దూరి చూస్తున్నట్టు కనిపిస్తుంది కదూ! కానీ ఆ ఆకులూ, చిగుళ్లలా కనిపిస్తున్నదీ దాని శరీరమే. దీని పేరు 'లీఫీ సీ డ్రాగన్'. బొమ్మల్లో మనకు కనిపించే డ్రాగన్‌లాంటి ఆకారంలో ఉండే సముద్రజీవి అన్నమాట. సీ హార్స్‌గా మనం పిలిచే నీటి గుర్రాల జాతికి చెందినది. ఈ జీవుల రూపమే కాదు, పుట్టుకా విచిత్రమే. ఇందులో మగవే పిల్లల్ని కంటాయి. జట్టుకట్టే ముందు రెండూ కలిసి అందమైన నృత్యం చేస్తాయి. ముఖ్యంగా సాయంత్రాలు ఇలా ఒకదాన్ని మరొకటి అనుకరిస్తూ డ్యాన్స్ చేస్తాయి. రెండిటికీ సమన్వయం కుదిరితే ఆడ సీ డ్రాగన్ గులాబీ రంగులో ఉండే వందా రెండు వందల గుడ్లను మగ దానికి బదిలీ చేస్తుంది.


వీటిలో మగ వాటికి తోక అడుగు భాగంలో 'బ్రూడ్ ప్యాచ్'గా పిలిచే ప్రత్యేక నిర్మాణం ఉంటుంది. ఆడ డ్రాగన్ బదిలీ చేసిన గుడ్లు దీనికి అతుక్కుంటాయి. దాని ద్వారానే వాటికి ఆక్సిజన్ అందుతుంది. ఈ బ్రూడ్ ప్యాచ్‌లాంటి నిర్మాణంలోనే అవి ఫలదీకరణం చెందుతాయి. నాలుగైదు వారాల తర్వాత మగవే గుడ్డు నుంచి పిల్లల్ని బయటికి వచ్చేలా చేస్తాయి. ఇక, వీటి శరీరం చుట్టూ ఉన్న ఆకుల్లాంటి నిర్మాణాలు వాటి రక్షణ కోసమన్నమాట. నీళ్లలోని మొక్కలు, నాచులో కలిసిపోయేలా ఈ చిగుళ్లలాంటి వాటి రంగులను మార్చుకోగలవు కూడా. పెద్దగా ఈత రాని ఇవి అలా శత్రువుల నుంచి తప్పించుకుంటూ జీవిస్తాయి. ఇంతకీ, ఇవి ఆస్ట్రేలియా పడమర, దక్షిణ ప్రాంతాల్లోని సముద్రాల్లో ఉంటాయి. అంతేకాదు, ఈ జీవి దక్షిణ ఆస్ట్రేలియా ప్రాంతానికి సాగర చిహ్నం (మెరైన్ ఎంబ్లమ్) కూడా!

### తీగలో తీగనై..

తాము నివసించే పరిసరాల్లో కలిసిపోయి తమని తాము కాపాడుకుంటూ, ఆహారాన్ని సంపాదించుకునేలా చిత్రమైన రూపాల్లో ఉంటాయి కొన్ని జీవులు. వాటిలో ఒకటే 'లైకేన్ కేటిడిడ్'. మిడతల జాతికి చెందిన ఇవి లేత ముదురు ఆకుపచ్చ రంగుల్లో సన్నటి దారాల్లా ఉండే తీగల గుంపుగా కనిపించే లైకేన్ అనే ఒక రకం మొక్కల్లాంటి వాటి మీద జీవిస్తాయి. లైకేన్ శిలీంధ్రం, శైవలాల కలయిక వల్ల ఏర్పడ్డ మొక్కను పోలిన నిర్మాణం. అయితే దీని ఆధారంగానే బతికే కేటిడిడ్‌లు అందులో కలిసిపోయేలా అచ్చం అవే రంగుల్లో ఉంటాయి. అంతేకాదు ఈ తీగలను పోలి ఉండేలా దీని కాళ్లు శరీరం నుంచి సన్నటి తీగల్లాంటి నిర్మాణాలూ పొడుచుకు వచ్చినట్టు ఉంటాయి. దీంతో లైకేన్ మీద ఇది నిలుచున్నా, నడిచినా అసలక్కడ ఒక కీటకం ఉంది అన్న విషయాన్ని గుర్తించడమే కష్టం. కావాలంటే ఫొటో చూడండి, అందులో మిడతను కనిపెట్టడానికి ఎవరికైనా సమయం పడుతుంది.

### గొల్లభామ చిగురించింది

పచ్చటి, ఎండుటాకుల్లా ఉండే గొల్లభామలను మన దగ్గర చూస్తుంటాం కదా! అదిగో అదే జాతికి చెందింది ఈ చిత్రంలో కనిపిస్తున్న పురుగు. దీన్ని డ్రాగన్ మాంటిస్ అని పిలుస్తారు. స్టెనోఫైలా లాబివర్టెక్స్ దీని శాస్త్రీయ నామం. అచ్చం చిన్న చెట్టు రెమ్మలా ఉండి, అక్కడక్కడా చిగుళ్లు, ఆకులు వచ్చినట్టు కనిపించే శరీరం దీని ప్రత్యేకత. ఒక జీవి తనను తాను కాపాడుకోవడానికి ఎన్ని రకాల పరిణామాలు చెందుతుంది అన్నదానికి దీన్ని చక్కని ఉదాహరణగా చెప్పొచ్చు అంటారు శాస్త్రవేత్తలు. ఇవి ఎక్కువగా పెరు, ఈక్వెడార్‌లాంటి దేశాలతోపాటు ఆగ్నేయ ఆసియా దేశాల్లోని వర్షారణ్యాల్లో, అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లో కనిపిస్తాయి. మన గొల్లభామల్లాగే ఇవి కూడా హానికరమైనవి కావు. దీన్ని చూస్తుంటే గొల్లభామ కొత్త చిగుళ్లు వేసినట్టు ఉంది కదూ!





## గోరంత అందం..

అందం అంటే.. ఇందువదనం కనువిందు చేయడం ఒకటే కాదు.. కేశాలు మొదలుకొని కాలి గోళ్ల వరకూ.. అన్నిటి మీదా శ్రద్ధ పెట్టాల్సిందే. ముఖ్యంగా.. చేతిగోళ్లను మకుటాల్లా తీర్చిదిద్దుకుంటే.. కనిపించే తీరే వేరుగా ఉంటుంది. అయితే, బయటినుంచి ఎన్ని నెయిల్ పాలిష్‌లు రాసినా.. కొందరి గోళ్లు మాత్రం పెళుసుగా, విరిగినట్లు కనిపిస్తాయి. శరీరంలో విటమిన్లు, ఖనిజాలు, ఇతర సూక్ష్మపోషకాల లోపం ఉన్నప్పుడే.. ఇలాంటి సమస్యలు ఎదురవుతాయి. సమతుల పోషకాహారాన్ని తీసుకున్నప్పుడే.. గోళ్లు బలంగా, ఆరోగ్యంగా తయారవుతాయి.యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్లు సమృద్ధిగా ఉండే పాలకూర, బ్రోకోలి లాంటి ఆకుపచ్చని ఆహారాన్ని తీసుకుంటే.. గోళ్లు ఆరోగ్యకరంగా పెరుగుతాయి. వీటిలో లభించే ఐరన్, ఫోలేట్, కాల్షియం, విటమిన్ ఎ, విటమిన్ సి.. గోళ్లు విరిగిపోకుండా కాపాడతాయి. ఇక చిలగడదుంపల్లో బీటా కెరోటిన్ పుష్కలంగా లభిస్తుంది. ఇది గోళ్ల ఆరోగ్యంలో కీలకపాత్ర పోషిస్తుంది. సాల్మన్ చేపలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల.. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ప్రొటీన్, విటమిన్ డి, సెలీనియంతోపాటు అనేక ఇతర సూక్ష్మపోషకాలు శరీరానికి అందుతాయి. ఇవి గోళ్లు విరిగిపోకుండా, పగుళ్లు రాకుండా చూస్తాయి. గోళ్ల పెరుగుదలను ప్రోత్సహిస్తాయి.అవకాడోలో విటమిన్ ఇ, విటమిన్ బి, ఫోలేట్‌తోపాటు అనేక సూపర్ న్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి గోళ్ల ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. అవకాడోలో ఉండే విటమిన్ ఇ.. గోళ్ల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. గోళ్లకు సహజమైన మెరుపును అందిస్తుంది. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు.. గోళ్లను నిరంతరం తేమగా ఉంచడంలో సాయపడతాయి.గోళ్లను బలోపేతం చేసే రాగి, జింక్ వంటి సూక్ష్మపోషకాలు, మాంగనీస్, విటమిన్ బి6, విటమిన్ ఇ, బి-కాంప్లెక్స్ వంటి విటమిన్లు పొద్దుతిరుగుడు విత్తనాల్లో పుష్కలంగా లభిస్తాయి. బలహీనమైన, పెళుసు గోళ్లతో బాధపడేవారు.. వీటిని తరచుగా తీసుకుంటే మంచిది.

# ఉప్పల్‌లో పరుగుల సునామీ..

## అభిషేక్ శర్మ శివతాండవం.. పంజాబ్‌పై ఎస్ఆర్‌హెచ్ గ్రాండ్ విక్టరీ

ఉప్పల్‌లో పరుగుల ఉప్పెన. బాల్ పడితే సిక్సర్ అన్నట్లు బౌండరీల వర్షం కురిసింది. గత నాలుగు మ్యాచ్‌ల్లో వరుసగా ఓటమిపాలైన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ మ్యాచ్‌లో కసి తీర్చుకుంది. పంజాబ్ కింగ్స్‌ను 8 వికెట్లతో ఓడించి.. వరుస ఓటములకు చెక్ పెట్టింది. పంజాబ్ విధించిన 246 పరుగుల లక్ష్యాన్ని కేవలం 18.3 ఓవర్లలోనే ఛేదించి సరికొత్త రికార్డు



సృష్టించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ కొదమ సింహంలా ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 54 బంతుల్లో 141 పరుగులు (14 ఫోర్లు, 10 సిక్సర్లు) చేసి ఎస్ఆర్‌హెచ్‌కు ఈ సీజన్‌లో రెండో విజయాన్ని అందించాడు. ట్రావిస్ హెడ్ (37 బంతుల్లో 66, 9 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించాడు. ఈ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్‌కు రెండో గెలుపు కాగా.. పంజాబ్ కింగ్స్‌కు రెండో ఓటమి. ఐపీఎల్ హిస్టరీలో ఇది రెండో అత్యధిక ఛేజింగ్. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ 245 పరుగులు చేసింది. వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన ఎస్ఆర్‌హెచ్.. ఈ లక్ష్యాన్ని ఛేదిస్తుందని ఎవరూ ఊహించలేదు. హైదరాబాద్‌కు మరో ఓటమి తప్పదేమో అని అందరూ అనుకున్నారు. అయితే అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ క్రీజ్‌లోకి రాగానే.. అభిమానుల అనుమానాలను పటాపంచల్ చేస్తూ చెలరేగిపోయారు. ఓ ఎండ్‌లో అభిషేక్ శర్మ బౌండరీ వర్షం కురిపిస్తుంటే.. మరో ఎండ్‌లో ట్రావిస్ హెడ్ యాంకర్ రోల్ పోషించాడు. వీరిద్దరి దూకుడుతో పవర్ ప్లే ముగిసే సమయానికి సన్‌రైజర్స్ 83 పరుగులు పిండుకుంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ ఇద్దరు హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకుని.. తొలి వికెట్‌కు 12.2 ఓవర్లలోనే 171 పరుగులు జోడించారు. హెడ్‌ను చాహల్ ఔట్ చేసినా.. అభిషేక్ శర్మ మాత్రం జోరు తగ్గించలేదు. సిక్సర్లు వరుసబెట్టి బాదడంతో లక్ష్యం ఇట్టే కరిగిపోయింది. 222 పరుగుల వద్ద అభిషేక్ అద్భుత ఇన్నింగ్స్ ముగిసినా.. అప్పటికే ఎస్ఆర్‌హెచ్ విజయం ఖాయమైంది. చివర్లలో మరో అవకాశం ఇవ్వకుండా క్లాసెన్ (21 నాటౌట్), ఇషాన్ కిషన్ (9 నాటౌట్) మ్యాచ్‌ను ముగించారు. మరో 10 బంతులు ఉండగానే.. ఎస్ఆర్‌హెచ్ విక్టరీ సాధించింది. పంజాబ్ బౌలర్లలో చాహల్, అర్ష్‌దీప్ సింగ్ తలో వికెట్ తీశారు.

అంతకుముందు టాస్ గెలిచిన పంజాబ్ బ్యాటింగ్ ఎంచుకోగా.. ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. ప్రయాన్ష్ ఆర్య (13 బంతుల్లో 36, 2 ఫోర్లు, 4 సిక్సర్లు), ప్రభుసిమ్రాన్ (23 బంతుల్లో 42, 7 ఫోర్లు, ఒక సిక్స్) తొలి వికెట్‌కు నాలుగు ఓవర్లలోనే 66 పరుగులు జోడించారు. ఇద్దరు ఎడపెడా బౌండరీలు బాదడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ప్రియాన్ష్‌ను ఔట్ చేసి హర్షల్ పటేల్ తొలి బ్రేక్ ఇచ్చాడు. కాసేటికి ప్రభుసిమ్రాన్‌ను ఇషాన్ మలింగ ఔట్ చేశాడు. వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (36 బంతుల్లో 82, 6 ఫోర్లు, 6 సిక్సర్లు) ఫామ్‌ను కంటిన్యూ చేస్తూ దుమ్ములేపాడు. నేహల్ వధేరా (22 బంతుల్లో 27, 2 ఫోర్లు, ఒక సిక్స్) చక్కటి సహకారం అందించాడు.వధేరాను మలింగ పెవిలియన్‌కు పంపించగా.. శశాంక్ సింగ్ (2), మాక్స్‌వెల్ (3) తక్కువ స్కోర్లకే ఔట్ చేయడంతో స్కోరు బోర్డు వేగం కాస్త తగ్గింది. సెంచరీ దిశగా దూసుకువెళ్లిన శ్రేయాస్ అయ్యర్ కూడా ఔట్ అయ్యాడు. చివరి ఓవర్‌లో షమీ బౌలింగ్‌లో స్టొయినిస్ చివరి నాలుగు బంతుల్లో వరుసగా నాలుగు సిక్సర్లు బాది 27 పరుగులు రాబట్టాడు. దీంతో 20 ఓవర్లలో పంజాబ్ స్కోరు ఆరు వికెట్ల నష్టానికి 245 పరుగులు చేసింది. ఎస్ఆర్‌హెచ్ బౌలర్లలో హర్షల్ పటేల్ 4 వికెట్లు తీయగా.. ఇషాన్ మలింగ్ రెండు వికెట్లు పడగొట్టాడు.



## ఆర్సీబీ కొంపముంచిన కోహ్లీ అగ్రెసివ్‌నెస్!

ఐపీఎల్ 2025 సీజన్ 24వ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ గురువారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగ్గా.. ఇందులో ఆర్సీబీని 6 వికెట్ల తేడాతో చిత్తు చేసింది ఢిల్లీ. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసింది ఆర్సీబీ. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 17.5 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేధించింది. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ గెలవడానికి కెఎల్ రాహుల్ అద్భుత ఇన్నింగ్స్ కీలక పాత్ర పోషించింది.ఇదిలా ఉంటే.. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ గెలిచిందని చెప్పడం బదులు.. చేజేతులా ఆర్సీబీ ఓడిపోయిందని చెప్పొచ్చు. తొలుత ఆర్సీబీకి మంచి ఆరంభం లభించినప్పటికీ దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఫిల్ సాల్ట్ రనౌట్ మొత్తం మ్యాచ్‌నే మార్చేసింది. ఆ తర్వాత వరుసగా వికెట్లతో విరుచుకుపడింది. అలాగే ఢిల్లీ చేజ్ చేస్తున్నప్పుడు కూడా బెంగళూరు తొలుత వికెట్లు తీసి ప్రత్యర్థిని ఒత్తిడిలో పడేసింది. అయితే ఆ తర్వాత చెత్త బౌలింగ్‌తో మూల్యం చెల్లించుకుంది. అలాగే కోహ్లీ అగ్రెసివ్‌నెస్ కూడా ఆర్సీబీ కొంపముంచింది.




ఒకానొక సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ 58 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ఆ జట్టు కెప్టెన్ అక్షర్ పటేల్ 15 పరుగులకే అవుట్ అయిన క్రమంలో.. కోహ్లీ ఆనందంతో అగ్రెసివ్ అయ్యి.. కెఎల్ రాహుల్ దగ్గరకు వచ్చి మరీ సెలబ్రేట్ చేశాడు. కోహ్లీ ఓవర్ అగ్రెసివ్‌నెస్.. రాహుల్‌కు మరింత కాకపెంచింది. అందులోనూ మెగా ఆక్షన్‌కు ముందుగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ ఇచ్చిన ప్రామిస్‌ను పెడచెవిని పెట్టడం కెఎల్‌కు మరింత కోపాన్ని తెప్పించింది. దీంతో కసితీరా కొట్టాడు రాహుల్.. చివరిలో సిక్స్ కొట్టి.. కాంతారా మార్క్ యాక్షన్‌తో 'దిస్ ఇజ్ మై టెర్రిటరీ' అంటూ పరోక్షంగా కోహ్లీ, ఆర్సీబీకి కౌంటర్ ఇచ్చాడు రాహుల్.

## దిగ్వేష్ రతి నోట్ బుక్ స్టైల్ సెలెబ్రేషన్స్

ఐపీఎల్ 2025 సీజన్‌లో దిగ్వేష్ రతి తన ట్రేడ్ మార్క్ నోట్ బుక్ సెలెబ్రేషన్స్‌ను కంటిన్యూ చేస్తున్నాడు. ఐపీఎల్ నిబంధనలకు విరుద్ధంగా.. ప్రత్యర్థి ఆటగాళ్లను కవ్వించే విధంగా ఉన్న అతని సంబరాలను తప్పుబడుతూ భారీ జరిమానా, డిమెరిట్ పాయింట్ విధిస్తూ కఠిన చర్యలు తీసుకున్నా.. అతని తీరు మారలేదు. గుజరాత్ టైటాన్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లోనూ దిగ్వేష్ రతి తన నోట్ బుక్ స్టైల్ సెలెబ్రేషన్స్ చేసుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్(16)ను క్యాచ్ ఔట్ చేసిన వెంటనే.. పిచ్‌లో నోట్ చేసుకుంటున్నట్లు సంబరాలు చేసుకున్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారగా.. నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. 'రాఘవ.. మనోడు ఏమి మారలే.!'అని కామెంట్ చేస్తున్నారు.దిగ్వేష్ రతి వేసిన 17వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసింది. ఈ ఓవర్ నాలుగో బంతిని జోస్ బట్లర్ స్వీప్ షాట్ ఆడే ప్రయత్నం చేయగా.. బ్యాట్ ఎడ్జ్ తీసుకున్న బంతి షార్ట్ ఫైన్ లెగ్ దిశగా గాల్లోకి లేచింది. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న శార్దూల్ ఠాకూర్.. ఎడమ వైపు డైవ్ చేసి అద్భుతంగా అందుకున్నాడు. ఆ వెంటనే దిగ్వేష్ రతి పిచ్‌లో రాస్తున్నట్లు సంబరాలు చేసుకున్నాడు.ఈ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ బ్యాటర్ ప్రియాన్ష్ ఆర్యను ఔట్ చేసిన అనంతరం దిగ్వేష్ రతి తొలి సారి నోట్ బుక్ సెలెబ్రేషన్స్ చేసుకున్నాడు. దూకుడుగా ఆడిన ప్రియాన్ష్ ఆర్యను క్యాచ్ ఔట్ చేసిన వెంటనే అతని దగ్గరకు పరుగెత్తి నోట్‌బుక్‌లో రాసుకుంటున్నట్లుగా సంబరాలు చేసుకున్నాడు. ఈ సంబరాలను తప్పుబడుతూ.. ఫీల్డ్ అంపైర్.. దిగ్వేష్ రతికి వార్నింగ్ ఇచ్చాడు. ఈ మ్యాచ్ అనంతరం అతని మ్యాచ్ ఫీజులో కోత విధిస్తూ చర్యలు తీసుకున్నారు. అయినా అతను వెనక్కి తగ్గలేదు.ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ నమన్ దీర్‌ను ఔట్ చేసి మళ్లీ నోట్ బుక్ సంబరాలు చేసుకున్నాడు. మళ్లీ అతని మ్యాచ్ ఫీజులో కొత పడటంతో నోట్ బుక్ సంబరాలను కాస్త మార్చుకున్నాడు. పిచ్‌పై రాసుకుంటున్నట్లు సంబరాలు చేసుకుంటున్నాడు. ఈ సీజన్‌లో దిగ్వేష్ రతి.. అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్, అనికేత్ వర్మ, ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, నమన్ ధీర్, సునీల్ నరైన్, జోస్ బట్లర్‌లను ఔట్ చేశాడు.గతంలో వెస్టిండీస్ పేసర్ కెస్రిక్ విలియమ్స్ ఇలానే సంబరాలు చేసుకునేవాడు. అయితే హైదరాబాద్ వేదికగా జరిగిన ఓ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అతన్ని చితక్కొట్టి.. నోట్‌బుక్ సెలెబ్రేషన్స్‌తో అతనికి దిమ్మతిరిగే షాకిచ్చాడు. అప్పట్లో ఈ ఘటన తీవ్రచర్చనీయాంశమైంది. దాంతోనే నోట్‌బుక్ సెలెబ్రేషన్ ఐకానిక్‌గా నిలిచిపోయింది. తాజాగా దిగ్వేష్ రతి మరోసారి ఈ ఐకానిక్ సంబరాలను గుర్తు చేశాడు.





# గుజరాత్‌కు విజయాలకు బ్రేక్..

## లఖ్‌నవూ ఆల్‌రౌండ్ షో.. గుజరాత్‌పై గ్రాండ్ విక్టరీ

ఐపీఎల్‌లో సరికొత్త ఫలితాలు వస్తుండడంతో ప్రేక్షకులకు మస్త్ మజా వస్తోంది. ఏ జట్టు.. ఏ జట్టుపై గెలుస్తుందో అర్థం కాని పరిస్థితి ఉన్నాయి. ప్రేక్షకుల అంచనాలకు మించి ఫలితాలు అందుతున్నాయి. తాజాగా లక్నో సూపర్ జియంట్స్, గుజరాత్ టైటాన్స్ అదే జరిగింది. వరుస విజయాలతో జైత్రయాత్ర చేస్తున్న గుజరాత్ టైటాన్స్‌కు లక్నో బ్రేక్ వేసింది. అదే దూకుడుతో రెండు విజయాలతో జోరులో ఉన్న రిషబ్ పంత్ సేన టైటాన్స్‌కు తొలి ఓటమి రుచి చూపించింది. ఆరు వికెట్ల తేడాతో లక్నో సూపర్ జియాంట్స్ విజయం సాధించింది. టాస్ ఓడిపోయి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ 6 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. ఈసారి టాపార్డర్ బ్యాటింగ్‌తో సత్తా చాటగా.. మిడిలార్డర్ స్కోర్ బోర్డును ముందుకు కదిలించలేకపోయింది. సాయి సుదర్శన్ 37 బంతుల్లో 56 పరుగులు చేయగా.. కెప్టెన్ శుభమన్ గిల్ నుంచి మంచి ప్రదర్శన లభించింది. 38 బంతుల్లో 60 పరుగులు చేసి మంచి ఆరంభాన్నిచ్చాడు. అయితే తదుపరి వచ్చిన బ్యాటర్లు ఆ జోరును అందుకోలేకపోయారు. బట్లర్ 16, వాషింగ్టన్ సుందర్ 2 పరుగులు చేశారు. రూతర్‌ఫోర్డ్ 22 పరుగులతో పర్వాలేదనిపించగా.. షారూక్ ఖాన్ 11 స్కోర్ చేశాడు. విజయాలతో జోరు మీదున్న గుజరాత్ బ్యాటర్లకు లక్నో బౌలర్లు కళ్లెం వేసి స్కోర్‌ను నియంత్రించారు. పెద్ద స్కోర్ నమోదు కాకుండా చక్కగా బౌలింగ్ వేశారు. శార్దూల్ ఠాకూర్, రవి బిష్ణోయ్ చెరో రెండు వికెట్లు తీయగా.. దిగ్వేశ్ సింగ్, ఆవేశ్ ఖాన్ ఒక్కో వికెట్ పడగొట్టారు. హ్యాట్రిక్‌పై కన్నేసిన లక్నో సూపర్ కింగ్స్ అలవోకగా మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. 19.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 186 పరుగులు చేసి మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. కెప్టెన్ రిషబ్ పంత్ (21) తక్కువ పరుగులకే వెనుదిరగగా.. ఐడెన్ మార్‌క్రమ్ (58), నికోలస్ పూరన్ (61) కలిసి ఇద్దరు అర్ధ శతకాలు నమోదు చేశారు. చక్కగా భాగస్వామ్యం చేసుకుంటూ తర్వాతి బ్యాటర్లకు ఛేదనను సులువు చేశారు. ఆయుశ్ బదౌనీ చివర వరకు నిల్చొని 28లి పరుగులతో జట్టుకు విజయాన్ని అందించాడు. డేవిడ్ మిల్లర్ 7 పరుగులకే ఔటవగా.. సమద్ 2 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. బ్యాటర్లు నిలిపిన లక్ష్యాన్ని గుజరాత్ బౌలర్లు కాపాడలేకపోయారు. ప్రసిధ్ కృష్ణ రెండు వికెట్లతో సత్తా చాటగా.. రషీద్ ఖాన్, వాషింగ్టన్ సుందర్ తలా ఒక్కో వికెట్ తీశారు.

వరుసగా నాలుగు విజయాలతో ఐపీఎల్ 2025 సీజన్‌లో ఫేవరెట్ జట్టుగా గుజరాత్ టైటాన్స్ నిలుస్తోంది. అలాంటి జట్టుకు లక్నో సూపర్ జియాంట్స్ తొలి ఓటమిని రుచి చూపించింది. లక్నో, గుజరాత్ ఈ సీజన్‌లో సమష్టిగా రాణిస్తూ అద్భుత విజయాలు పొందుతున్నాయి. ఐదు మ్యాచ్‌లు ఆడి ఒకటి మినహా మిగతా నాలుగు మ్యాచ్‌లను గెలిచి గుజరాత్ టాప్‌లో కొనసాగుతుండగా.. ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో రెండు ఓడి లక్నో నాలుగు విజయాలు సాధించింది. వరుసగా మూడు మ్యాచ్‌లను సొంతం చేసుకోవడంతో హ్యాట్రిక్ సంబరాలు చేసుకుంటోంది. దీనికితోడు హ్యాట్రిక్ విజయమే గుజరాత్‌ను ఓడించడం మరింత ప్రత్యేకంగా నిలిచింది.

## ఐపీఎల్లో ధోనీ మరో 2 రికార్డులు నమోదు

కోల్ కతా నైట్ రైడర్స్ తో శుక్రవారం జరిగిన మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ రెండు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్ లో చెన్నై ఘోర పరాభవం పాలైంది. కొత్త కెప్టెన్ గా ధోనీ వచ్చినప్పటికీ, చెన్నైని గెలుపు బాటలోకి చేర్చలేక పోయాడు. ఇక ఈ మ్యాచ్ లో కెప్టెన్సీ చేయడం ద్వారా ఈ లీగ్ లో తొలిసారి సారథ్యం వహించిన అన్ క్యాప్డ్ ప్లేయర్ గా ధోనీ రికార్డులకెక్కాడు. నిజానికి ధోనీకి 500కిపైగా అంతర్జాతీయ మ్యాచ్ లు ఆడిన అనుభవం ఉంది. అయితే ఈ సీజన్ నుంచి బీసీసీఐ కొన్ని రూల్స్ మార్చడంతో అన్ క్యాప్డ్ ప్లేయర్ నిర్వచనం మారిపోయింది. ఒక ప్లేయర్ వరుసగా ఐదేళ్లపాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడకపోతే, అతడిని అన్ క్యాప్డ్ ప్లేయర్ కింద పరిగణించబడతారు. అందుకే ధోనీని అన్ క్యాప్డ్ ప్లేయర్ గా డిక్లేర్ చేసి, చెన్నై కేవలం 4 కోట్ల రూపాయలకే అతడిని కైవసం చేసుకుంది. నిజానికి ఈ మూవ్.. ధోనీ కోసమే సీఎస్కే ఫేవర్ లో తీసుకున్నదిగా కొంతమంది



ఆరోపించారు. ఇలా ధోనీ తప్ప మరే ఆటగాడు అన్ క్యాప్డ్ ప్లేయర్ హోదాలో బరిలోకి దిగలేదు. వేలంలో పర్స్ మనీని మిగిల్చుకునేందుకు చెన్నైకి ఈ మూవ్ దోహదపడిందని విశ్లేషకులు పేర్కొన్నారు. ఇక అతిపెద్ద వయసులో కెప్టెన్ గా వ్యవహరించిన ప్లేయర్ గా ధోనీ మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 43 ఏళ్ల 278 రోజుల వయసులో ధోనీ.. సీఎస్కేకు నాయకత్వం వహించాడు. దీంతో తన పేరిటే ఉన్న అత్యంత ఎక్కువ వయసులో కెప్టెన్సీ రికార్డు (41 ఏళ్ల)ను ధోనీ సవరించాడు. నిజానికి 2008-23 వరకు ధోనీ సీఎస్కే కెప్టెన్ గా వ్యవహరించాడు. ఆ జట్టుకు ఐదు టైటిల్స్ అందించాడు. ఆ తర్వాత 2024 సీజన్ లో రుతురాజ్ గైక్వాడ్ కు సారథ్య బాధ్యతలు అప్పగించాడు. అతనికి మోచేయిలో ఫ్రాక్చర్ రావడంతో ధోనీ తాజాగా పగ్గాలు చేపట్టాడు. సీఎస్కే చెత్త రికార్డును నమోదు చేసింది. ఈ మ్యాచ్ లో 103/9 చేసిన సీఎస్కే.. సొంతగడ్డపై అత్యల్ప స్కోరును నమోదు చేసింది. శుక్రవారం చేపాక్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో సీఎస్కే టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 103 పరుగుల స్వల్ప స్కోరు చేసింది. శివమ్ దూబే (29 బంతుల్లో 31, 3 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. సునీల్ నరైన్ కు మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను కేకేఆర్ ఆడుతూ పాడుతూ ఛేదించింది. 10.1 ఓవర్లలోనే 2 వికెట్లకు 107 పరుగులు చేసి, గెలుపొందింది. సునీల్ నరైన్ (18 బంతుల్లో 44, 2 ఫోర్లు, 5 సిక్సర్లు)తో మెరుపు బ్యాటింగ్ చేయడంతో ఈజీ విక్టరీని సొంతం చేసుకుంది. నూర్ అహ్మద్ ఒక వికెట్ ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ విజయంతో కేకేఆర్ పాయింట్ల పట్టికలో తన మూడో స్థానాన్ని పటిష్టం చేసుకుంది.



# 'విశ్వంభర' నుంచి హనుమంతుడి ప్రేమ & భక్తితో నిండిన ఫస్ట్ సింగిల్ - రామ రామ సాంగ్ రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ విశ్వంభర. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఈ సంవత్సరం మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రాలలో ఒకటి. ఇప్పటికే పోస్టర్లు, టీజర్ భారీ అంచనాలను నెలకొల్పాయి. ప్రతిష్టాత్మక యువి క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం మ్యూజిక్ ప్రమోషన్స్ ని మేకర్స్ ప్రారంభించారు. హనుమాన్ జయంతి శుభ సందర్భంగా, మేకర్స్ ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ రామ రామ ను రిలీజ్ చేశారు. ఇది హనుమంతునికి శ్రీరాముడి పట్ల ఉన్న అచంచలమైన ప్రేమ, భక్తిని అందంగా చూపించే ఘన నివాళి.ఈ పాట సోల్ ఫుల్ ఫీమేల్ వాయిస్ తో ప్రారంభమవుతుంది. మెగాస్టార్ చిరంజీవి పవర్ ఫుల్ వాయిస్ "జై శ్రీ రామ్" అనే నినాదాన్ని ప్రతిధ్వనిస్తుంది. శ్రీరాముడు, సీతా కళ్యాణం వేడుకల నేపథ్యంలో సాంగ్ విజువల్ ఫీస్ట్ లా వుంది. హృదయాన్ని హత్తుకునే క్షణంలో హీరో పవిత్ర ఉత్సవానికి శ్రీ హనుమంతునిని ఆహ్వానిస్తాడు. ఈ పాటలో భావోద్వేగం, భక్తిశ్రద్ధను మరింతగా పెంచుతుంది. మొత్తం పాట ఓ గ్రాండ్ సెటప్ లో చిత్రీకరించారు. ఇది ఆధ్యాత్మిక సంప్రదాయాల సారాన్ని అద్భుతంగా చూపించింది. మ్యూజికల్ జీనియస్ ఎం.ఎం. కీరవాణి, ఆధ్యాత్మిక, దైవిక శక్తితో నిండిన అద్భుతమైన సాంగ్ కంపోజ్ చేశారు. లెజెండరీ సింగర్ శంకర్ మహాదేవన్, సింగర్ లిప్సిక ఈ ట్రాక్‌కు తమ ఎనర్జిటిక్ వోకల్స్ అందించారు. లిరిక్ రైటర్ రామజోగయ్య శాస్త్రి భక్తి, సాంస్కృతిక గొప్పతనాన్ని కవితాత్మకంగా అందించారు.చిరంజీవి చరిస్మాటిక్ ప్రజెన్స్ తో అదరగొట్టారు. గ్రేస్ ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ తో అలరించారు. హనుమంతుడిగా అలంకరించబడిన పిల్లల ప్రజెన్స్ భక్తిని జోడిస్తుంది. హనుమాన్ జయంతికి ఇది పర్ఫెక్ట్ సాంగ్.

తన బ్లాక్‌బస్టర్ ఫస్ట్ మూవీ బింబిసారతో చెరగని ముద్ర వేసిన దర్శకుడు వశిష్ట, విశ్వంభర ని అత్యద్భుతంగా చిత్రీకరిస్తున్నారు, దీనిని ఆయన తన అత్యంత ప్రతిష్టాత్మకమైన డ్రీం ప్రాజెక్ట్‌గా తెరకెక్కిస్తున్నారు.

# నన్ను కాదని అనన్య పాండేను తీసుకుంటారా?

## అసహనం వ్యక్తం చేసిన హీరోయిన్ నుస్రత్




బాలీవుడ్ హీరోయిన్ నుస్రత్ తాజాగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. తనను కాదని తన సినిమా సీక్వెల్ లో అనన్య పాండేను తీసుకోవడం బాధనిపించిందంటూ తెలిపింది. ఆమె చేసిన తాజా కామెంట్స్ బాలీవుడ్ లో సెన్సేషన్ అవుతున్నాయి. అనన్య పాండే గతంలో లైగర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత తెలుగులో కనిపించకుండా పోయింది. ఇప్పుడు కేవలం బాలీవుడ్ లో మాత్రమే సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. అలాంటి



అనన్య పాండే తన అవకాశాన్ని కొట్టేసిందంటూ బాలీవుడ్ హీరోయిన్ నుస్రత్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'నేను నటించిన సినిమాకు సీక్వెల్ గా వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమాలో నన్నే తీసుకుంటారని ఎంతో నమ్మకం పెట్టు-కున్నాను. కానీ నన్ను వద్దని అనన్య పాండేను తీసుకోవడం చాలా బాధగా అనిపించింది. అవతలిర వారి నిర్ణయాలను మనం కంట్రోల్ చేయలేం కదా. అందుకే బాధపడటం తప్ప ఏమీ చేయలేకపోయాను' అంటూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023లో వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమా మంచి హిట్ టాక్ సంపాదించుకుంది. ఇందులో ఆయుష్మాన్ ఖురానా, అనన్య పాండే కలిసి నటించారు.

# పురుష:' టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చేసిన సెన్సిబుల్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి



కామెడీ ప్రధానంగా వచ్చే చిత్రాలకు ప్రస్తుతం ఆదరణ ఎక్కువగా ఉంటోంది. లాజిక్స్ లేకపోయినా కామెడీ వర్కౌట్ అయితే చాలు బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు నమోదు చేస్తున్నాయి. ఇక ఇలాంటి పూర్తి అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్‌గా 'పురుష:' అనే చిత్రం రాబోతోంది. బ్రహ్మచారి భర్త కావాలని నిర్ణయించుకున్న తరువాత జీవితం యుద్ధభూమిగా మారుతుంది అనే లైన్స్‌తో సినిమాపై ఆసక్తి పెంచేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.1గా బత్తుల కోటేశ్వరరావు నిర్మాతగా పవన్ కళ్యాణ్ తెరంగేట్రం చేస్తున్నారు. విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఈ మూవీని శనివారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ చిత్ర ప్రారంభ ముహూర్తానికి వడ్డవల్లి వెంకటేశ్వర రావు(బుల్లబ్బాయ్) క్లాప్ కొట్టగా, బేబీ ఏముల ధరణి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. మళ్లీ రావా , జెర్సీ, మసుధ చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేసిన వీరు ఉలవలను ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. తన శిష్యుడి కోసం సెన్సిబుల్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ లోగో, పోస్టర్‌ను రిలీజ్ చేశారు. అనంతరం చిత్రయూనిట్‌కు ఆయన ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్ సతీష్ ముత్యాల, సంగీత దర్శకుడు శ్రవణ్ భరద్వాజ్, ఎడిటర్ కోటి. ఈ సినిమాలో వైష్ణవి కొక్కుర, విశిక, హాసిని సుధీర్‌లు కథానాయికలుగా నటిస్తుండగా.. వెన్నెల కోషోర్, సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్, వి.టి.వి.గణేష్ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.



# ఈ నెల 25 న 'సారంగపాణి జాతకం'

హీరో ప్రియదర్శి, దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ చాలా ఇష్టపడి చేసిన సినిమా 'సారంగపాణి జాతకం'. ఇంటిల్లిపాదినీ కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది . యూత్ ను ఆకట్టుకునే క్రైమ్ కామెడీ అంశాలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ నెల 25 న సమ్మర్ కూల్ స్పెషల్ గా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ " మా శ్రీదేవి మూవీస్ పేరు ప్రఖ్యాతులు నిలబెట్టే సినిమా అవుతుంది. కంప్లీట్ ఎంటర్ టైనర్ తీయాలనే నా కోరిక ఈ సినిమా తో నెరవేరింది. ఫస్ట్ కాపీ తో సహా సినిమా రెడీ అయ్యింది. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. ఈ నెల 25 న మీకు రెట్టింపు ఆనందాన్ని కలిగించే విధంగా మా 'సారంగ పాణి జాతకం' థియేటర్ల లో విడుదల కానుంది. నిజానికి 18 న విడుదల చేద్దామనుకున్నాం. అయితే బయ్యర్ల సూచన మేరకు , మరిన్ని మంచి థియేటర్ల సౌలభ్యత కోసం 25న వస్తున్నాం. 'బలగం ', '35', 'కోర్టు' సినిమాలతో ప్రియదర్శి రేంజ్ పెరిగింది. మిమ్మల్ని ఈ సినిమాతో 100 శాతం ఎంటర్టైన్ చేస్తారాయన. నా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభమైంది ఇంద్రగంటి మోహనకృష్ణ మూవీ 'నాని జెంటిల్‌మన్' . ఆ తర్వాత చక్కని ప్రేమకథతో, సుధీర్‌బాబుతో 'సమ్మోహనం' . ఈ రెండూ కూడా మంచి పేరు, సక్సెస్ తెచ్చాయి. ఇప్పుడు ఆ విజయాలను 'సారంగపాణి జాతకం' కొనసాగిస్తుంది. ఇలాంటి సినిమా చేసినందుకు నేను చాలా గర్వపడుతున్నాను." అని తెలిపారు.

# "23" మూవీ కోసీ కోయ్యంగానే సాంగ్




మల్లేశం, 8 A.M. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికర మైన ప్రాజెక్ట్ "23" తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. ఇటీవల విడుదల టీజర్ సెన్సేషనల్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తాజాగా హీరోయిన్ అనన్య నాగళ్ల ఈ సినిమా నుంచి కోసీ కోయ్యంగానే సాంగ్ లాంచ్ చేశారు. మార్క్ కె రాబిన్ ఈ పాటని రా అండ్ రస్టిక్ ఎనర్జీ వున్న పవర్ ఫుల్ నెంబర్ కంపోజ్ చేశారు. ఈ సాంగ్ కి వరంగల్ శంకర్ రాసిన సాహిత్యం ఉర్రూతలూగించేలా వుంది. రేలా జాన్ సాంగ్ హై ఎనర్జీ తో పాడటం మరింత ఆలరించింది. ఈ సాంగ్ లో లీడ్ యాక్టర్స్ రస్టిక్ డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి.

# ఏప్రిల్ 18న రాబోతోన్న 'డియర్ ఉమ' చిత్రాన్ని అందరూ చూసి సక్సెస్ చేయండి.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్, నిర్మాత, రచయిత సుమయ రెడ్డి



తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా 'డియర్ ఉమ' అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ట్రైలర్‌ను శుక్రవారం నాడు రిలీజ్ చేశారు.

డియర్ ఉమ ట్రైలర్‌ను గమనిస్తే.. సింగర్ అవ్వాలని ప్రయత్నించే హీరో.. డాక్టర్ అవ్వాలని హీరోయిన్.. రెండు వేర్వేరు లక్ష్యాలతో ఉన్న ఆ ఇద్దరూ కలవడం, ఆ తరువాత ప్రమాదం జరగడం, వైద్య రంగంలోని లోపాల్ని చూపుతూ సాగిన సీన్లు ఆద్యంతం ఆసక్తికరంగా ఉన్నాయి. ఇక హీరో హీరోయిన్ల మధ్య సన్నివేశాలు, హీరో యాక్షన్ సీక్వెన్స్‌లు, చివర్లో కార్పొరేట్ కబంద హస్తాల్లోంచి వైద్యరంగాన్ని బయటకు తీసుకురండి అంటూ హీరో చెప్పిన డైలాగ్‌ను చూస్తే మంచి సందేశాన్ని ఇవ్వబోతోన్నట్టుగా అర్థమవుతోంది. ట్రైలర్ లాంచ్ అనంతరం..

సుమయ రెడ్డి మాట్లాడుతూ .. 'ఓ మంచి కంటెంట్‌ను ఆడియెన్స్‌కు అందించాలని అనుకున్నాను. కథ రాస్తూ ఉండగా ఎంతో కంటెంట్ వచ్చేది. రాజేష్ గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి పరిచయం ఉంది. ఆయన తన కథలన్నీ పక్కన పెట్టి నా కథ మీద దృష్టి పెట్టారు. అయితే నన్ను నమ్మి డబ్బులు పెట్టేందుకు ఏ నిర్మాత ముందుకు వస్తారా అని అనుకున్నాను. అప్పుడు మా అమ్మ నన్ను సపోర్ట్ చేశారు. నాకు సంగీతం చాలా ఇష్టం. రధన్ గారు చేసిన అందాల రాక్షసి పాటలు చాలా ఇష్టం. అసలు రధన్ గారు మా సినిమాని ఒప్పుకుంటారా? లేదా? అని అనుకున్నాను. కథ చెప్పిన వెంటనే ఆయన ఓకే అన్నారు. నన్ను నమ్మి హీరోగా చేసిన పృథ్వీ గారికి థాంక్స్. ఈ సినిమాకు సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నా విజయం వెనుక నా టీం ఉంది. ఏప్రిల్ 18న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

పృథ్వీ అంబర్ మాట్లాడుతూ .. 'తెలుగులో దియా తరువాత నా మీద ఇక్కడ ఫాలోయింగ్ పెరిగింది. నాగేశ్ వల్లే ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చాను. సుమయ గారు ఈ సినిమాను రాశారు.. నిర్మించారు.. హీరోయిన్‌గా నటించారు. ఎంత ఒత్తిడి ఉన్నా కూడా ఎంతో కూల్‌గా ఉండేవారు. ఇది నా మొదటి తెలుగు సినిమా అవ్వడం నాకు ఆనందంగా ఉంది. రధన్ గారు మంచి సంగీతాన్ని అందించారు. ఈ సినిమా ప్రయాణంలో నాకు సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఏప్రిల్ 18న రాబోతోన్న మా సినిమాను అందరూ చూడండి' అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ రధన్ మాట్లాడుతూ .. 'డియర్ ఉమ చిత్రానికి మీడియా నుంచి మంచి సపోర్ట్ వస్తోంది. ఈ మూవీని సుమయ గారు భుజానికి ఎత్తుకుని చేశారు. ఆమెకున్న ప్యాషన్ చూసే ఈ మూవీని నేను చేసేందుకు ముందుకు వచ్చాను. దర్శకుడు ఎన్ని కష్టాలు ఎదురైనా చిత్రాన్ని పూర్తి చేశారు. ఈ చిత్రానికి మంచి పాటలు వచ్చాయి. ఆర్ఆర్ బాగుంటుంది. ప్రతీ ఒక్కరూ సినిమా సక్సెస్ కోసమే పని చేస్తారు. మా చిత్రాన్ని ఏప్రిల్ 18న అందరూ చూసి ఆదరించండి' అని అన్నారు.

కమల్ కామరాజ్ మాట్లాడుతూ .. 'సుమయ వల్లే డియర్ ఉమ చిత్రం ఇక్కడి వరకు వచ్చింది. నాకు ఈ చిత్రంలో మంచి పాత్రను ఇచ్చారు. ఏప్రిల్ 18న అందరూ మా సినిమాను చూసి ఆదరిస్తారని కోరుకుంటు న్నాను' అని అన్నారు.

డైరెక్టర్ సాయి రాజేష్ మహదేవ్ మాట్లాడుతూ .. 'మీడియా వల్లే చిన్న చిత్రాలు ఆడుతున్నాయి. చిన్న సినిమాల్ని జనాల వరకు మీడియానే తీసుకెళ్తోంది. ఎన్నో కష్టాలను దాటి మేం చిత్రాల్ని తీస్తుంటాం. ఈ చిత్రానికి డియర్ ఉమ అయినా సుమయా అయినా.. అంతా ఆమె వల్లే ఇక్కడికి వచ్చాం. ఈ మూవీ కోసం ఎంతో కష్టపడ్డారు. అన్ని క్రాఫ్ట్‌ల మీద ఆమెకు నాలెడ్జ్ ఉంది. ఇది టెక్నికల్ కంటెంట్ మూవీ. ఈ చిత్రాన్ని మీడియానే మరింత ముందుకు తీసుకెళ్లాలి' అని అన్నారు.

సుమయ రెడ్డి తల్లి జ్యోతి రెడ్డి మాట్లాడుతూ .. 'డియర్ ఉమ చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. నా కూతరు హీరోయిన్‌గా, రైటర్‌గా, ప్రొడ్యూసర్‌గా ఈ సినిమాను చేసింది. కథ రాస్తున్నాను అని చెప్పినప్పుడు సరే అన్నాను. కానీ ఇంత వేగంగా స్క్రీన్ మీదకు వస్తుందని అనుకోలేదు. ఏప్రిల్ 18న మా చిత్రాన్ని చూసి ఆదరిస్తారని అనుకుంటు న్నాను' అని అన్నారు.

ఎగ్జిక్యూటివ్ నిర్మాత నితిన్ సాయి చంద్ర రెడ్డి మాట్లాడుతూ .. 'డియర్ ఉమ అనుకున్న దానికంటే చాలా బాగా వచ్చింది. సుమయ రెడ్డి చాలా చక్కగా నటించారు. మా సినిమాను అందరూ ఆదరిస్తారని కోరుకుం టున్నాను' అని అన్నారు.

లైన్ ప్రొడ్యూసర్ నాగేశ్ మాట్లాడుతూ .. 'డియర్ ఉమ చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. సుమయ రెడ్డి ఈ ప్రాజెక్ట్ కోసం చాలా కష్టపడ్డారు. పృథ్వీ అద్భుతంగా నటించారు. మా సినిమాను అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు. ఎడిటర్ సత్య మాట్లాడుతూ .. 'డియర్ ఉమ చిత్రం చాలా బాగా వచ్చింది. నాకు ఇంత మంచి ఛాన్స్ ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మంచి మెసెజ్‌తో పాటుగా కమర్షియల్ అంశాలు కూడా ఉంటాయి. ఆడియెన్స్ మా సినిమాను సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.లోబో మాట్లాడుతూ .. 'ప్రస్తుతం సినిమాలో కంటెంట్ ఉంటేనే జనాలు చూస్తున్నారు. డియర్ ఉమ కాన్సెప్ట్ చాలా కొత్తగా ఉంటుంది. నాకు ఇంత మంచి చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756